ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
7-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 128 పేజీలు: 16 వెల: 6.50

ప్రధాని మోడీని కలిసిన పవన్ కళ్యాణ్ కుటుంబం 2లో
గాజాలో స్కూలుపై దాడి.. 35 మంది మృతి 5లో


గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు గెలిచిన అభ్యర్థుల జాబితాను అందజేస్తున్న సిఇఒ ఎంకె మీనా

## గవర్నర్‌కు కొత్త ఎమ్మెల్యేల జాబితా

**అందజేసిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనా**

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం విజయవాడ రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ముఖేష్‌కుమార్ మీనా ఎపిలో ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ తదితర అంశాలపై సవివరంగా తెలియజేసారు. కొన్ని చెదురు మదురు ఘటనలు తప్పించి ఎన్నికలు,కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి అంశం లోను పారదర్శకతతో వ్యవహరించినట్లు తెలిపారు. 25 పార్లమెంటు స్థానాలకు, >>2

# నియంతలకు చోటు లేదు..

**గెలిచామని గాలిలో విహారించకండి..**

**ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోండి**

**కొత్తగా ఎన్నికైన టిడిపి ఎంపీలతో పార్టీ అధినేత చంద్రబాబు**


గురువారం చంద్రబాబు ఉండవల్లిలో ఎంపి సభ్యులతో సమావేశం నిర్వహించిన దృశ్యం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల మనోభావాలను దెబ్బ తీసే రీతిలో వ్యవహరించే నేత చరిత్రగతిలో అత్యంత దయనీయ స్థితికి చేరుకుంటారని రాష్ట్ర ఎన్నికల ఫలితాలు స్పష్టం చేసాయని తెలుగుదేశం పార్టీ జాతీయ చీఫ్ చంద్రబాబు వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతలకు అవకాశముండదని మన రాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారు. ప్రజలు మనపై ఉంచిన అత్యంత నమ్మకాన్ని కాపాడుకుందామన్నారు.జాతీయ రాజకీయాల్లో టిడిపికి కీలక భూమికను ఇచ్చారు.దీని ద్వారా పోలవరం ప్రాజెక్టుతో సహా రాష్ట్ర విభజన హామీలన్నింటిని దక్కించుకుందామన్నారు.ముఖ్యంగా ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరు ఆకాశంలో విహరించవద్దని గెలిచిన ఎంపీలకు చంద్రబాబు ఉద్బోధించారు.ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పక్షాన గెలిచిన 16 మంది ఎంపీలతో చంద్రబాబు ఉండ వల్లిలోని తన నివాసగృహంలో కీలక సమావేశాన్ని గురువారం నిర్వహించారు.వీరిలో కొందరితో జూమ్‌లో మాట్లాడారు.ఎన్నికల్లో గెలిచినందుకు వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రి వర్గ కూర్పు తెలుగుదేశంకు ఉన్న ప్రాధాన్యం తదితరంశాలపై చర్చించారు.అయిదేళ్ల మన ప్రత్యర్థుల పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు.తప్పుడు కేసులతో మనల్ని జైళ్లకు పంపించారు. నన్ను జ్యూడిషియల్ కస్టడీలో పెట్టి ఇబ్బంది పెట్టారు. ప్రశ్నిస్తే తప్పు అన్నట్లుగా వ్యవహరించారు.
ఇవన్ని మనం సహించాం, జనం మధ్యకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు అన్ని మౌనంగా గ్రహించారు.ఇవ్వాల్సిన తీరులో గట్టి బుద్ధి చెప్పారు.నాపై బాంబులు విసిరారు.సభల్లో అల్లర్లు సృష్టించారు. అసెంబ్లీలో ఎంతో అవమాన పరిచారు. ముఖ్యమంత్రిగానే సభలోకి వస్తానన్నాను. నా బాధను ప్రజలు గ్రహించారు.వారి సహకారంతోనే ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి వెళ్తున్నాను, ఇప్పుడు మనం రాష్ట్రంలోను, జాతీయ స్థాయిలోను కీలక పాత్ర వహిస్తున్నాం,ఈ బాధ్యతను మనం జయప్రదంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో జనసేన, బిజెపిలతో >>2

## ట్రాఫిక్ ఆపొద్దు

**భద్రతా సిబ్బందికి చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి, జూన్6, ప్రభాతవార్త ప్రతినిధి:** కరకట్ట ప్రాంతం, కాన్వాయ్ వెళ్తున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆపొద్దని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రుబాబు నాయుడు తన భద్రతా సిబ్బందికి సూచించారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం సాయంత్రం చంద్రబాబు ఢిల్లీటూర్ కోసం బయలుదేరారు. ఈ క్రమంలో కాన్వాయ్ వెళ్తుండగా, సాధారణ ప్రజల వాహనాలను పోలీసులు నిలిపివేశారు. దీంతో కరకట్ట ప్రాంతంతోపాటు, కాన్వాయ్ ప్రయాణం సమయంలో ట్రాఫిక్‌ను ఆపొద్దని సిబ్బందికి సూచించారు. విఐపి సెక్యూరిటీ పేరుతో కాన్వాయ్ వెళ్లే దారిలో గంటలతరబడి వాహనాలు నిలిపిన విధానాలకు స్వస్తి పలకాలని సూచించారు. తక్షణమే సంబంధిత అధికారులకు ఈ మేరకు సమాచారం ఇవ్వాలని చంద్రబాబు తన సిఎస్‌ఓను ఆదేశించారు. ఉండవల్లి నివాసం నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లేలోపులోనే గుంటూరు ఎస్పీ, విజయవాడ సిపిలకు చంద్రబాబు భద్రతా సిబ్బంది సమాచారం అందించారు. >>2

## 'పిన్నెల్లి' చుట్టూ పోలీసు వలయం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చుట్టూ పోలీసులు వలయంగా మారారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు పాల్వాయి గేటు వద్ద ఆయన పోలింగ్ బూత్‌లో ఇవిఎంను ధ్వంసం చేసారని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసారు. దీనిపై ఆయన హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకున్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజు పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరు కావటంతో పాటు సంతకం చేసి వస్తున్నారు. ఆయన బెయిల్ సమయం కౌంటింగ్ తర్వాత ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసు వ్యవహారం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా ఆయన గురువారం సాయంత్రం యధావిధిగా పట్టణంలోని ఆయన ఉన్న నివాసం నుండి ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. సంతకం చేసిన అనంతరం తిరిగి ఇంటికి వెళ్లారు. మీడియాలో ఆయనను ఆరెస్ట్ చేస్తా >>2

## ముగిసిన ఎన్నికల కోడ్

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికల కోడ్‌ను ఎత్తివేసారు.ఆ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గురువారం సాయంత్రం 6గంటలతో ఎన్నికల కోడ్ ముగిసినట్లు ప్రకటించింది. మార్చి 16వ తేది మధ్యాహ్నం 3గంటలకు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియామవళి(కోడ్) అమలులోకి వచ్చింది.ఈ క్రమంలో ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల జాబితాను సిఇఒ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు.175 విజయం సాధించిన ఎంఎల్ఏ అభ్యర్థుల జాబితాను ఇసి మీడియాకు విడుదల చేసింది.

# సునామీ సరే.. హామీలు ఎలా?



**ఇటుచూస్తే ఖజానా ఖాళీ.. అటు అప్పుల బెడద**

**మేనిఫెస్టో అమలుపై టిడిపి మల్లగుల్లాలు**

**అసలుకు కొసరుగా 'సూపర్ సిక్స్' మరొకటి!**

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఎన్నికల ప్రచారంలో ఓటర్లను ఆకర్శించేందుకు తెలుగుదేశం పార్టీ కూటమి ఆకర్షణీయమైన మ్యానిఫెస్టోను రూపకల్పన చేసింది. అసలు మ్యానిఫెస్టోకు కొసరుగా సూపర్ సిక్స్ అంటూ యువత, మహిళలను ఆకట్టుకునే అంశాలతో అనుబంధ మ్యానిఫెస్టోను ప్రజల ముందుంచింది. ఇప్పుడు ఈ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కూటమికి మింగుడుపడని జడపదార్థంగా మారింది. ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఇవ్వడానికే ఖజానా నిండుకుందని ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పైగా అప్పుల తీర్చాల్సిన బాధ్యత కూడా నెత్తిన పడింది. అభివృద్ధి కార్యక్రమాల అమలు సైతం ఇబ్బందికరంగా మారింది. అభివృద్ధి లేకపోవడంతో వచ్చే ఆదాయం కనుచూపు మేరలో కనిపించడంలేదు. ప్రమాణస్వీకారాలు, అధికారుల బదిలీలు. మంత్రివర్గం కూర్పు వంటి అంశాలతో ఈ నెల గడిచిపోతుంది. ఆ తరువాత నుంచి ప్రజల నుంచి మ్యానిఫెస్టో అమలు డిమాండ్ ప్రారంభం అవుతుంది. ఈ మ్యానిఫెస్టోను అమలుచేయాలంటే సుమారు లక్షన్నర కోట్లు అవసరం అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.
జూలై నెల ఒకటవ తేదీన సిబ్బంది జీతాలు ఇవ్వవలసి ఉంటుంది. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు కోట్లలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మ్యానిఫెస్టోను అమలుచేయడం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం తలకు మించిన భారంగా మారింది. ఇప్పటికే గత ప్రభుత్వం అన్ని వైపుల నుంచి అప్పులు తీసుకురావడంతో కొత్తవి వచ్చే మార్గాలు మూసుకుపోయాయి. కేంద్రంతో సఖ్యత ఉంది కాబట్టి కొత్తగా రుణాలు కొంతవరకు పుట్టించుకోవచ్చు. అయితే గత ప్రభుత్వం అప్పుల పాలైందని విమర్శించిన తెలుగుదేశం పార్టీ తాను కూడా అదే పంథాలో పయనించడం విమర్శలకు గురిచేస్తుంది. గెలిచిన ఆనందం కంటే పాలన ఎలా అన్న ఆందోళన అధిష్టానానికి చుట్టుకుందని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఆర్థిక వనరులను పెంచుకునేందుకు కనీసం ఏడాదైనా పడుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. యువతకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. రైతులందరికీ ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి రైతును రాజు చేస్తామని అన్నారు. ఇక ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు ఈ ఆర్థిక సహాయం నెలనెలా అందించాల్సి ఉంటుంది. ఇక 60 సంవత్సరాలు దాటితే వృద్ధాప్య పింఛన్ లభిస్తుంది. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితం మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ >>2



## సెలవుపై వెళ్లిన సిఎస్ జవహార్ రెడ్డి

**ఆర్థిక కార్యదర్శి రావత్ కూడా..**

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి గురువారం సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఆయన స్థానంలో యుద్ధప్రతిపాదికన కొత్త సిఎస్ నియామకం జరుగనున్నది.ఈ సాయంత్రానికి ఆ ఉత్తర్వులు వెల్లడి కావొచ్చు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ఉన్న విజయానంద్‌కు తాత్కాలిక సిఎస్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. జవవహరెడ్డిపై ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్బంలోను విపక్షాలు ఆయనపై పలు విమర్శలు గుప్పించాయి. ఆయనను బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.ఆయనపై తన కుమారునితో కలిసి భూదందాలకు >>2


గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్

## పెత్తందారులతో పోరాటం సాగిస్తాం

**వైఎస్సార్సీ కార్యకర్తల సమావేశంలో జగన్**

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు మనం చేసిన ప్రతి పని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవనే వాస్తవాన్ని అవగహన అయ్యే విధంగా వివరించలేక పోయామని అపధర్మ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండి మనం పేదల పక్షాన పెత్తందారులతో పోరాడామన్నారు.ప్రతి సంక్షేమ కార్యక్రమానికి వారు అడ్డంకి నిలిచారు.న్యాయస్థానాలనుంచి ఇబ్బందులు పెట్టారు.అయినప్పటికి వాటిని మనం అమలు చేసామన్నారు. విద్య,వైద్య రంగాల్లో మనం తెచ్చిన మార్పులు పేద >>2

## టీచర్ల బదలీలు నిలిపివేత

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది.ఎన్నికల కోడ్‌కు ముందు ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని జిల్లా విద్యాశాఖాధికారులను పాఠశాల విద్యా కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులుల్లో ఆదేశించారు. ఎన్నికల ముందుకు 1800 మంది టీచర్లును బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఇవి తీవ్ర విమర్శలకు దారి తీసాయి.బదిలీల నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఈ ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చిందని కొన్ని టీచర్స్ యూనియన్లు ఆందోళన చేసాయి.విపక్షాలు సైతం టీచర్లు బదిలీ వ్యవహారాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. సిఎం పేషీలోని కొందరు అధికారులు ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలునువచ్చాయి. ఉపా >>2

# కేంద్రంలోకి ఎవరెవరు?

**స్పీకర్ పదవి సహా ఐదు మంత్రి పదవులు ప్రతిపాదించిన టిడిపి**

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రివర్గంలో టిడిపికి భాగస్వామ్యం లభించే అవకాశాలు మెరుగుగా ఉన్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన తెలుగుదేశం పార్టీ ఎన్‌డిఎ కూటమితో కలిసి కొనసాగుతున్నట్లు స్పష్టం చేసింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ కూటమి సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సమావేశంలో చంద్రబాబు అనేక విషయాలను స్పష్టీకరించినట్లు సమాచారం.ఎన్‌డిఎతోనే తాము తుది వరకు కలిసి ఉంటామని తెలిపారంటున్నారు. ఎన్‌డిఎ బేషరత్తుగా తాము మద్దతు ఇస్తామని, కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీ భాగస్వామ్యం కల్పిస్తామంటే స్వీకరిస్తామని డిప్లమోటిక్‌గా మాట్లాడినట్లు సమాచారం. మంత్రి వర్గంలో తమకు భాగస్వామ్యం ఇచ్చేట్లయితే టిడిపికి ఐదు మంత్రి పదవులతో పాటు, లోక్‌సభలో కీలకమైన స్పీకరు పదవిని చంద్రబాబు అడిగినట్లు సమాచారం. ఈ అంశాలపై మరో పర్యాయం ఎన్‌డిఎ బేటీలో చర్చింద్దామని చంద్రబాబుతో నరేంద్రమోడీ అన్నట్లు సమాచారం.
వాస్తవానికి ఎన్‌డిఎ సమావేశంలో చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత లభించింది.ఆయన ప్రధాని మోడీ పక్క స్థానం లభించింది.ఇవన్ని గమనిస్తుంటే కేంద్రమంత్రి కూర్పులో చంద్రబాబు ప్రతిపాదనలకు ప్రాధాన్యత లభిస్తుందంటున్నారు.మరో పక్క ఎన్‌డీఎ కూటమి సమావేశంలో పాల్గొన్న పవన్ కల్యాణ్ బందరు ఎంపీ వల్లభనేని శౌరికి మంత్రి పదవి ఇవ్వాలని ప్రతిపాదించారంటున్నారు.ఇది కేవలం ప్రతిపాదనని నిర్ణయం ప్రధానిదేనని ఆయన మోడీతో స్పష్టం చేసారంటున్నారు. ఇంకో పక్క ఏపీ నుంచి బిజెపి ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేష్‌లో మోడీ కేబినేట్‌లో స్థానం దక్కుతుందంటున్నారు.ఈ క్రమంలో చంద్రబాబు ఢిల్లీ నుంచి ఏపీ చేరుకుని, ఉండవల్లిలో తన పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు.కేంద్రమంత్రి వర్గంలో చేరికపై వారి సూచన ప్రాయంగా చర్చించినట్లు సమాచారం.పోతే ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 9న తిరిగి ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.ఈ క్రమంలో చంద్రబాబు తన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని 12కి వాయిదా వేసారు.ఈ కార్యక్రమానికి ఆయన ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానించారు.

**మంత్రివర్గంపై కసరత్తు**

ఏపీ మంత్రివర్గం ఏర్పాటుపై కాబోయే సిఎం చంద్రబాబు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. మొత్తం 25మందికి మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సి వుంది. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఒకొక్కక్కరి తక్కువ కాకుండా ఆయన మంత్రి పదవులు ఇవ్వాలనే ఆలోచనతోఉన్నట్లు సమాచారం. జనసేన, >>2

## అదనపు ఎజి, పిపి రాజీనామా

**పలువురు ప్రభుత్వ సలహాదారులు వెనక్కి**

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి) వై.నాగిరెడ్డి, అదనపు పిపి శెట్టిపల్లి దుష్యంత్ రెడ్డి వారి పదవులకు రాజీనామా చేశారు. అదనపు ఎజి వారి రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు.పొన్నవోలు సుధాకరరెడ్డి టిడిపి నేత స్కిల్ స్కామ్ కేసులో కీలకంగా ప్రభుత్వం తరపున వాదించారు. ఆయన ఈ కేసుకు సంబంధించి బహిరంగ మీడియా సమావేశాల్లోను మాట్లాడారు.ఈ అంశం వివాదస్పదంగా మారింది.ఈ క్రమంలో పిపి, అదనపు పిపి రాజీనామా లేఖలను న్యాయశాఖ కార్యదర్శికి పంపించారు. మరోవైపు హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదులు కొందరు ఛాంబర్లను ఖాళీ చేశారు. ఇప్పటికే ఎజి రామ్ తన పదవికి రాజీనామా చేసారు. ఎపి హైకోర్టులో ఇతర బాధ్యతల్లో ఉన్న ప్రభుత్వ న్యాయవాదులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు.

**పలువురు ప్రభుత్వ సలవాదారుల రాజీనామా**

ఎపిలో వివిధ విభాగాలకు సంబంధించి జగన్ ప్రభుత్వం నియమించిన పలువురు ప్రభుత్వ సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేసారు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి, జివిడి కృష్ణమోహన్ వంటివారు తమ పదవులకు రాజీనామా చేసారు.వీరిలో దాదాపు అందరు క్యాబినేట్ హోదాల్లో ఉన్నారు. వీరు తమ రాజీనామాలు ప్రధానకార్యదర్శికి పంపించారు. >>2

07-6pg2exHMNWJQE.qxd:07-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుటుంబంతో ప్రధాని మోడీని కలిసిన దృశ్యం

# ప్రధానిమోడీని కలిసిన పవన్ కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్డీయే కూటమి నేతలతోజరిగిన సమావేశంలో పాల్గొన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎన్డీయే కూటమి సమావేశానికి వెళుతూ తన కుటుంబం మొత్తం అంటే సతీమణి అన్నాలెజినోవాతోపాటు తన కుమారుడు అకీరానందన్‌ను కూడా తీసుకెళ్లారు. కూటమి నేతలభేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోడీకి తన కుటుంబాన్ని పరిచయం చేసారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోడీకి నమస్కరిస్తుండగా ఆతడి భుజంపై చేయివేసి మోడీ మాట్లాడుతున్న ఫోటో సోషల్‌మీడియాలో వైరల్‌అయింది. అంతేకాకుండా అకీరా భవిష్యత్తు పైనా ప్రధానిమోడీ పవన్‌కు పలు సూచనలు చేసారని వాటిని పవన్ కూడా గౌరవపూర్వకంగా స్వీకరించినట్లు వినికిడి. అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇంటికి వచ్చిన పవన్‌కు ఆయన సతీమణి అన్నా లెజినోవా హారతి ఇస్తున్న సమయంలోకూడా అకీరానందన్ వెనకనే నిలుచుని ఉన్నాడు. అలాగే జనసేన కార్యాలయానికి చంద్రబాబు వచ్చినపుడు కూడా నటుడు సాయిధర్మతేజ్‌తోపాటు అకీరా కూడా ఎదురేగి చంద్రబాబును స్వాగతించి లోనికి తోడ్కొని వచ్చాడు. చంద్రబాబుకు అకీరాను పరిచయంచేసిన పవన్ బాబుకు పాదాభివందనం చేయాలని కూడాసూచించడంతో అకీరా చంద్రబాబుకు పాదాభివందనంచేసి ఆశీస్సులు పొందాడు. ఎన్నికల్లో విజయంపై అకీరా చేసిన విడియో కూడా ఇపుడు సామాజికమాద్యమాల్లో వైరల్ అయింది. కొన్ని లక్షల వ్యూలు లైక్‌లు వచ్చాయి. అకీరాచేసిన విడియోను ఆతడి తల్లిరేణుదేశాయ్‌కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అక్కడ కూడా పవన్ ఫ్యాన్స్ ఈ విడియోను లక్షల్లో చూసినట్లువ్యూస్ వచ్చాయి.

# నియంతలకు చోటు లేదు..

>> కలిసి కూటమిగా మహత్తర విజయాలు సాధించామన్నారు, భవిష్యత్తులోను కూటమి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోంద న్నారు. గత అయిదేళ్ల వ్యవధిలో సీఎం జగన్, ఆయన పార్టీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించారు. ఆ పార్టీ ఎంపీలు జగన్‌పై ఉన్న సిబిఐ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు చేసారని ఆరోపించారు.

రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్నారు. అందుకు తగ్గట్లుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని గౌరవించాలన్నారు. ఆ తరువాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుం దన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరు గుర్తించాల న్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరు అనుకో వద్దన్నారు. సిఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించాన న్నారు. వచ్చేందుకు ఆయన సానుకూలరీతిలో స్పందించారన్నారు. మన ప్రభుత్వ కాలంలో గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రంగాలన్నింటికి పునర్జీవనం కల్పిస్తా మన్నారు. మన భాగస్వామ్య పక్షాలతో చర్చించిన తరువాత ముందు దశలో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేద్దామన్నారు. మనం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను అమలు చేయడానికి ప్రాధాన్య తను ఇద్దామన్నారు. పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల అమలు విషయంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకుందామన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో ఎంపీలకు పలు సూచనలు చేసారు. మనం కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్య తను ఇవ్వమని స్పష్టం చేసారు. ఇక మొత్తం 16మంది ఎంపీలతోకలిసి రేపు(శుక్రవారం) ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి చంద్రబాబు హాజరు కానున్నారు.

**తెలుగుదేశం శాసనసభా పక్ష సమావేశం 11న**

అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సమావేశం ఈ నెల 11న జరుగుతుందని ఆ పార్టీ సీనియర్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే సమావేశంలో శాసన సభా పక్షనేతగా తమ పార్టీ అధినేత నారా చంద్రబాబును ఎన్నుకుంటా మన్నారు. ఈ నెల12న చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడిం చారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయంతో రాష్ట్రంలో రాక్షస పాలన అంతమైందన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో నిజమైన వీరులు, విజేతల న్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఒక సమర్ధవంతమైన నిజాయితీతో కూడిన పాలన ప్రజలకు అందుతుందన్నారు.



రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని మోడీప్రమాణ స్వీకార ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఐబి సెక్రటరీ సంజయ్ జాజు తదితరులు

# ఎమ్మెల్యేల జాబితా

>> 175 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ఎటువంటి వత్తిడి లేకుండా విజయవంతంగా నిర్వహించామన్నారు. అసెంబ్లీకి 175 స్థానాలకు ఫలితాలు వెల్లడయ్యా యన్నారు. దాదాపుగా వారందరికి గెలుపు ధృవీకరణ పత్రాలను అందించినట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్‌ను, కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినందుకు ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభినందించారు. రాష్ట్రంలో ఎన్నికైన 175 మంది శాసనసభ్యుల అభ్యర్థుల జాబితాతోకూడిన ప్రత్యేక పుస్తకాన్ని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి అవినాష్‌కుమార్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎంఎన్ హరేంద్రకుమార్, జాయింట్ సిఇఒ ఎ. వెంకటేశ్వరరావు, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెవరు?

>>బిజెపి ఎంఎల్‌ఏలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించినా ఇదే ప్రాతిపదిక ఇవ్వాలనే దిశలో ఆయన ఆలోచన చేస్తున్నారంటున్నారు. జనసేన నేత పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరేందుకు సముఖత చూపిస్తే ఆయనకు ఉప ముఖ్యమంత్రితో పాటు ఆర్థికశాఖ ఇస్తారంటున్నారు. జగన్ ప్రభుత్వంలో మాదిరిగా అయిదుగురు ఉపముఖ్య మంత్రులు అవకాశం ఇవ్వాలనే ఆలోచనకు చంద్ర బాబు సముఖంగా లేరంటున్నారు. అదే విధంగా ఉమ్మడి ఎపిలోను, ఇప్పటి ఎపిలోను ఉపముఖ్య మంత్రి వ్యవస్థ అమలు చేసి ప్రభుత్వాలు తిరిగి అధికారంలోకి వచ్చిన పరిస్థితులు పెద్దగా లేవనే వాదన కొందరు చంద్రబాబు వద్ద చేసినందువలన ఆ పదవి ఉండకపోవచ్చునంటున్నారు. పవన్‌కు ఏ పదవి ఇస్తారనే అంశం ప్రశ్నార్ధకంగా మారింది. బిజెపి నుంచి గెలిచిన ఏడుగురు ఎంఎల్‌ఎలో సుజనా చౌదరి లేని పక్షంలో కామినేని అవకాశం దక్కుతుందంటున్నారు. ఈ నెల 11న టిడిపి శాసనసభా పక్ష సమావేశంలో చంద్రబాబు మంత్రివర్గ కూర్పుపై ఒక స్పష్టత లభిస్తోందంటున్నారు.

# పోరాటం సాగిస్తాం

>> లకు ప్రయోజనకరంగా నిలిచాయి. అందుకే పెట్టుబడుదారులు మనపై అన్ని దిశల్లో విషప్రచారం చేసారన్నారు. మనం ఎప్పటికి అధికారం ఉన్నా లేక పోయినా పేదల పక్షాన నిలిచిపోరాడతామన్నారు. ఇప్పుడు అదే జరుగుతుం దన్నారు. మనం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకం అమలు అయ్యేందుకు జనం మధ్య నిలిచి పోరాడదమన్నారు. పేదల మంచి కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం గాఉన్నామ న్నారు. ప్రజలకు మంచి చేసినా ఓటమి పాలయ్యా మని మరో సారి ఆయన పునరుద్ఘాటించారు. 54 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం చేసాం, రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం అరకోట్టి రైతన్నల ప్రేమ ఏమైందో అర్థం కావడం లేదన్నారు. ఇన్ని కోట్లు మందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయామన్నార. మేనిపెస్టో హామీలను 99శాతం అమలు చేసామన్నారు. పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేసామన్నారు. గ్రామాల్లో ఎన్నడు చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అయినా ప్రజల తీర్పును తాము తీసుకుంటామన్నారు. మంచి చేయడానికి ఎప్పుడు ముందుంటామన్నారు. పేదవాడికి అండగా గళం విప్పుతామన్నారు. మన పార్టీ కార్యకర్తలపైన, నాయకులపైన అప్పుడే దాడులు ప్రారంభించారు. వాటిని న్యాయం, చట్ట పరంగాఎదుర్కొందామన్నారు. దేనికి భయపడకండి, అందరి పక్షాన నిలుస్తాను. ఇప్పుడు వ్యవస్థలను మేనేజ్ చేసి గెలిచారా? ఇతర పద్దతులను అవలంభించారా? అన్న ప్రశ్న వద్దు ప్రజల పక్షానే నిలిచిపోరు చేద్దాం. జగన్ అన్న వాడినే అడ్డులేకుండా చేయాలనుకున్నారు, జనం మనల్ని అండగా నిలిచి ఆదుకున్నారు. నాకు కొన్ని అనుమానాలున్నాయి. అవి ఇప్పుడు ప్రస్తావించను, రాష్ట్రంలో ఇప్పటికి బలీయమైన రాజకీయపక్షంగా ఉన్నాం, టిడిపి కన్నా మనను ఎక్కువ మంది వెన్నంటి ఉన్నారు. కూటమి పక్షాల్లో ఏపార్టీ మనతో ఒక్కటిగా నిలబడలేదు. ఆ విషయం మనం గుర్తించాలన్నారు.

# టీచర్ల బదలీలు నిలిపివేత

>> ధ్యాయుల బదిలీలలో వీరిజోక్యంపై ఉపా ధ్యాయసంఘాలు, విపక్షాలు విరుచుకుని పడ్డాయి. నిబంధనలకు పాతరేసి ఈ వ్యవహారం ఏమి టంటూ ప్రశ్నించాయి. ఇసి దృష్టిలోను కొందరు పెట్టారు. ఈ పరిణామాలన్నింటిని తీవ్రంగా పరిగ ణించిన విద్యాశాఖ టీచర్లు బదిలీల ఉత్తర్వులను నిలిపివేసింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ బదిలీలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర సాధా రణ పరిపాలన విభాగం వివిధ శాఖలో బదిలీను నిలిపివేసింది.

అంతేకాకుండా సెలవులను నిలిపి వేసింది. ఆయా విభాగాల్లో ఐటి డాక్యుమెంట్లును పరిశీలిస్తోంది. ఆయా మంత్రుల పేషీలను స్వాధీనం చేసు కుంది. ఆ పరిధిలోని అధికార యంత్రాంగం నుంచి వివిధ డాక్యుమెంట్లు, డేటాను పరిశీలిస్తోంది. ఈ క్రమంలో ఐటి పరిధిలోని అంశాలను పరిశీ లిస్తున్నారు.

# ట్రాఫిక్ ఆపొద్దు

>> కాన్వాయ్ సమీప ప్రాంతానికి వచ్చినపుడు అతి తక్కువ సమయం మాత్రమే పౌరుల వాహనాలు నియంత్రించి వాహనదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్న చంద్రబాబు సూచనను సిఎస్‌ఓ ఉన్నతాధికారులకు తెలి పారు. భవిష్యత్‌లో కూడా సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూసుకో వాలని చంద్రబాబు సూచించారు.

భద్రతా చర్యలు పాటిస్తూనే సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తన రాకపోకలు ఉండేలా చూడాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, బారికేడ్లు, పరదాలు, రోడ్లు మూసివేత, షాపుల బంద్ వంటి పోకడలకు ఇకస్వస్తి చెప్పాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్టు తెలిసింది.

# 8న హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్, జూన్ 06, ప్రభాతవార్త :** ఈనెల 8న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణి కార్యక్రమం జరుగనుంది. ఈ కార్య క్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బత్తిని సోదరులు చర్చించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యక్రమానికి ఆహ్వానించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# పిపి రాజీనామా

>> దేశంలోనే ఏ రాష్ట్రంలోను లేనట్లుగా ఎపి ప్రభుత్వం భారీగా సలహాదారులను నియమించిందనే విమర్శలను మూటగట్టుకుంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారంతా తమ పదవులకు రాజీనామా చేసారు. జ

**బిందుమాధవ్, అమిత్‌బర్దార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత**

ఐపీఎస్ అధికారులు బిందుమాధవ్, అమిత్ బర్దార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులిచ్చింది. పోలింగ్ రోజు, తర్వాత పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలను అడ్డుకోవడంలో అప్పట్లో ఆయా జిల్లాలకు ఎస్పీలుగా ఉన్న వీరు విఫలమయ్యారనే కారణంతో మే 16న సస్పెండ్ చేస్తూ ఈసీ ఆదేశాలనిచ్చింది. తాజాగా వాటిని ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది.

# పోలీసు వలయం

>> రనే కథనలు వినిపించినా, పోలీస్‌లు కోర్టు ఆదేశాల కోసం వేచి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పొడిగింపు కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి ఎటువంటి నిర్ణయం కోర్టు ఇస్తుందోనని రాజకీయ వర్గాలతోపాటు పోలీసువర్గాల్లో చర్చనీ యాంశమైంది.

**వారం - వర్జ్యం**

తేది : 07-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి సా. 4.45,
మృగశిర రా. 7.42,
వర్జ్యం తె. 4.06-5.42,
దు.ఉ. 8.18-9.10 2) మ. 12.41-1.33
శుభ సమయం : ఉ. 9.00-9.30,
సా. 6.00-6.40
రాహుకాలం - ఉ. 10.30-12.00

# సెలవుపై వెళ్లిన సిఎస్ జవహార్ రెడ్డి

>> పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం చిత్తుగా ఓడింది. విపక్షనేత చంద్రబాబు సిఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో జవహార్‌రెడ్డి చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపారు. అయితే ఆయన పట్ల చంద్రబాబు ముభావంగానే వ్యవహరించినట్లు సమాచారం.. అనంతర పరిణా మాల్లో జిఎడి ఆదేశాలమేరకు సిఎస్ జవహార్ రెడ్డి సెలవుపై నిర్ణయించుకున్నారు. అనారోగ్య కారణాలపై లీవ్ పెట్టినట్లు ఆయన ప్రకటించారు. వాస్తవానికి జవహార్‌రెడ్డి ఈ మాసాంతానికి పదవి విరమణ చేయనున్నారు. కొంత కాలం టిటిడి కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించిన జవహార్ రెడ్డిని సిఎం జగన్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం కూడా అప్పట్లో వివాదా స్పదమైంది. ఇక జవహార్ రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో ఈ రోజు సాయంత్రంలోపు కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించే అవకాశం ఉంది. మరో వైపు ఇప్పటికీ రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలగించా ల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి, అయితే సజ్జలతో సహా పలువురు ఇప్పటికే ప్రభుత్వానికి రాజీనామా లేఖలు పంపినట్లు సమాచారం. ఇక పరిణామాల నడుమ ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్ కుడా అనారోగ్య కారణాలతో సెలువులోకి వెళ్ళినట్లు సమాచారం.

# సునామీ సరే.. హామీలు ఎలా?

>> సిలిండర్ 850 రూపాయలుగా ఉంది. వచ్చే నెల నుంచే మహిళలు ఉచిత సిలెండర్ కోసం ఎదురుచూస్తారు. ఇక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. తెలంగాణలో ఈ హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజునుంచే అమలు చేసింది. ఈ లెక్కన తెలుగుదేశం పార్టీ కూడా 12 ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 13వ తేదీ తరువాత నుంచి అమలుచేయాల్సి ఉంది. ఇవి కాకుండా మెగా డిఎస్సీ, 20 లక్షల ఉద్యోగాలు, ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉద్యోగ కల్పన కోసం ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్స్ ఏర్పాటు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్, చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్ట్ వ్యయంలో గరిష్టంగా పది లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగు తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హాజరయ్యే యువతకు చేదోడుగా నిలుస్తామని చెప్పారు. ఇలా అనేక హామీలు అమలు జాబితాలో ఉన్నాయి. ఈ పథకాలు అన్నీ నిధులతో ముడిపడి ఉన్నాయి. రికార్డు స్థాయిలో సునామీ సృష్టించినట్లు కనీసం ప్రతిపక్షం కూడా లేకుండా విజయం సాధించేలా చేసి ప్రజలకు తెలుగుదేశం పార్టీ కూటమిపై ఆశలు ఉన్నాయి. దశలవారీగా అమలుచేసినా కనీసంరెండు నెలల్లోగా వీటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలి.

తెలంగాణలో ఆరు హామీల అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షాలు వెంటాడాయి. అయినా ఇప్పటి వరకు 5 హామీలను అమలుచేశారు. వీటిలో ఉచిత బస్సు మాత్రమే పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంది. మిగిలినవి అమలులో ఉన్నా కొన్ని కారణాల వల్ల అందరు లబ్దిదారులకు అందించలేకపోయారు. దశలవారీగా అందరికీ అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే పరిస్థితి ఆంధ్రలో కూడా తెలుగుదేశం పార్టీ కూటమికి ఎదురయ్యే అవకాశం ఉంది. 12వ తేదీని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం, ఆతరువాత పూర్తి స్థాయి మంత్రి వర్గ కూర్పు జరిగిన వెంటనే హామీల అమలుకు రంగం సిద్ధం చేయాల్సి ఉంటుంది. అయితే ఖాళీ ఖజానాయే కాకుండా అంతకు మించి అప్పులు రాష్ట్రంపైఉన్నాయి. ఈపరిస్థితుల్లో ఇచ్చిన హామీలు ఎలా అమలుచేస్తారన్న విషయంపై ఆసక్తి నెలకొంది.

**వార్తాఫలం**

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** అనుకోని అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదా లకు చాలా దూరంగా వుండండి.

**కన్య :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**తుల :** భూవివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**కుంభం:** అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. మౌనంగా వుండటం మంచిది.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:06/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 421833
2nd Prize Rs.7000/- 52613
3rd Prize Rs.3500/-
03397 03455 12405 23812 47157
53763 60332 98075 98608 99839
4th Prize Rs.200/-
1792 1816 3485 3614 3706 5076 5507
8520 8965 9189
5th Prize Rs.100/-
0992 1768 1823 3006 3813 4009 4736
4926 8188 9370
6th Prize Rs.50/-
0044 1409 2408 4656 6109 7709 9035
0063 1434 2781 4700 6170 7820 9174
0064 1544 2861 4781 6303 7923 9218
0278 1667 2873 4806 6488 8024 9240
0535 1765 2941 4961 6581 8161 9272
0583 1775 2951 5080 6587 8163 9285
0720 1848 2955 5326 6659 8166 9361
0786 1863 3141 5447 6800 8170 9755
0795 1978 3210 5502 6872 8629 9764
0803 2014 3661 5620 6873 8766 9825
0813 2154 3703 5645 7166 8774
0895 2162 4028 5824 7241 8784
1121 2169 4058 5836 7287 8916
1208 2234 4147 5933 7506 8940
1391 2286 4634 6028 7693 8959

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 893717
2nd Prize Rs.7000/- 50605
3rd Prize Rs.3500/-
13436 31237 31598 34930 47074
52136 52596 61292 95271 97173
4th Prize Rs.200/-
0099 1435 1800 3705 4519 5418 8145
8244 9393 9569
5th Prize Rs.100/-
0352 1970 3043 4576 5412 5760 6272
6556 7397 8036
6th Prize Rs.50/-
0138 1659 2868 3982 5053 6989 8780
0194 1680 2942 4043 5104 7016 9185
0263 1728 3000 4279 5235 7222 9197
0282 1748 3058 4326 5278 7363 9274
0399 1866 3093 4333 5502 7677 9564
0527 2113 3208 4359 5518 7754 9717
0541 2146 3216 4383 5663 8158 9757
0638 2436 3360 4561 5741 8191 9762
0779 2565 3414 4566 5902 8197 9840
0817 2714 3542 4591 6392 8211 9916
0831 2728 3577 4805 6433 8219
1222 2764 3583 4856 6505 8486
1316 2782 3644 4894 6607 8513
1384 2792 3877 4988 6628 8664
1485 2824 3972 5038 6669 8776

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:06/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 534699
2nd Prize Rs.7000/- 10712
3rd Prize Rs.3500/-
02643 04480 05814 14901 26354
27035 32099 32192 32647 70275
4th Prize Rs.200/-
1283 1299 1861 2220 3669 4037 4112
5355 7527 8689
5th Prize Rs.100/-
0219 1395 2143 2930 3230 3586 4072
4386 5331 7657
6th Prize Rs.50/-
0047 1061 2453 4598 6355 8078 9472
0058 1168 2525 4652 6378 8091 9491
0132 1180 2528 4973 6444 8225 9594
0148 1216 2596 5207 6475 8347 9602
0329 1284 2718 5489 6490 8498 9684
0433 1344 2947 5558 6769 8591 9728
0688 1465 3429 5572 7322 8638 9778
0696 1519 3598 5740 7580 8692 9838
0697 1716 3737 5766 7620 8909 9893
0780 1797 3857 5817 7637 8968 9955
0808 1822 3865 5948 7639 9090
0818 1981 4174 6064 7676 9098
0889 1997 4285 6098 7716 9106
0996 2106 4364 6099 7895 9167
1000 2209 4388 6135 7914 9417

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 365889
2nd Prize Rs.7000/- 15202
3rd Prize Rs.3500/-
20529 21808 24321 26349 61457
65409 68120 72727 82936 87646
4th Prize Rs.200/-
0543 1920 2249 2391 2675 3334 4669
7543 8235 9713
5th Prize Rs.100/-
0061 0355 0383 0456 0672 2723 6939
7531 7727 8969
6th Prize Rs.50/-
0141 1849 3557 4628 6050 7197 8662
0168 1986 3571 4675 6182 7276 8740
0218 2023 3588 4684 6205 7500 8863
0280 2047 3642 4764 6424 7535 8869
0328 2107 3769 4885 6477 7540 8926
0534 2212 3842 5109 6486 7597 9137
0584 2225 3896 5476 6540 7810 9296
0619 2257 4117 5571 6589 7896 9527
0775 2441 4158 5654 6753 8077 9693
0856 2449 4222 5659 6771 8169 9745
1107 2719 4226 5708 6844 8188
1198 2722 4328 5715 7030 8224
1400 2818 4369 5794 7079 8241
1503 3163 4384 5830 7094 8439
1769 3419 4548 6012 7130 8537

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:06/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 844595
2nd Prize Rs.7000/- 81389
3rd Prize Rs.3500/-
03822 25654 36161 42449 67696
75788 85107 91944 92070 92125
4th Prize Rs.200/-
1685 4431 4627 5181 5578 5757 7192
7448 8512 8648
5th Prize Rs.100/-
1178 1324 1576 2044 3581 4381 5236
5484 6216 8793
6th Prize Rs.50/-
0053 1614 3092 4452 6266 7779 9041
0064 1690 3096 4497 6296 7852 9081
0147 1722 3097 4591 6301 7915 9332
0157 1726 3101 4711 6331 7940 9503
0304 1799 3243 4797 6521 8166 9624
0321 1804 3281 4807 6530 8287 9669
0322 2371 3334 4856 6646 8422 9672
0520 2386 3419 4894 6814 8614 9808
0545 2521 3640 4909 6851 8746 9836
0561 2755 3727 5256 7000 8780 9929
0762 2756 4037 5259 7088 8791
0975 2758 4086 5296 7126 8827
1053 2780 4153 5337 7350 8831
1123 2903 4332 6081 7393 8903
1334 3015 4382 6103 7603 8970

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 598326
2nd Prize Rs.7000/- 11567
3rd Prize Rs.3500/-
03927 22553 27032 30333 48770
53714 58916 68480 69381 92084
4th Prize Rs.200/-
0359 0582 2120 3662 3988 4664 4773
5167 5997 9721
5th Prize Rs.100/-
0683 1227 2082 2602 3242 3427 5203
5727 8052 8484
6th Prize Rs.50/-
0183 1940 3513 4873 6542 7520 9200
0317 1961 3560 4992 6551 7529 9285
0462 1966 3570 5004 6611 7563 9360
0475 2118 4074 5118 6614 7611 9408
0555 2155 4106 5127 6647 7653 9448
0646 2408 4145 5179 6745 7809 9484
0693 2539 4147 5310 6814 8284 9615
0839 2562 4424 5504 6900 8307 9622
0856 2678 4459 5546 7031 8316 9663
0877 2683 4572 5796 7038 8360 9683
1232 2716 4612 5826 7095 8498
1288 2836 4741 5949 7098 8655
1422 2902 4761 6179 7226 8672
1496 3234 4836 6213 7256 8925
1578 3379 4867 6494 7367 9180

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:06/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 926884
2nd Prize Rs.7000/- 26568
3rd Prize Rs.3500/-
06178 10218 11629 13107 28355
41192 41356 60583 99549 99635
4th Prize Rs.200/-
0202 0494 4206 5147 5723 6166 7648
8154 8582 9497
5th Prize Rs.100/-
1649 3011 3981 4444 4494 4686 4896
4901 5008 9470
6th Prize Rs.50/-
0020 2078 3597 4978 6339 7883 9011
0037 2192 3780 5158 6405 7910 9376
0314 2523 3821 5237 6526 7911 9522
0558 2809 4035 5413 6551 7929 9529
0568 2839 4141 5421 6635 7951 9558
0628 2957 4165 5497 6881 8018 9730
0893 2990 4186 5601 6896 8274 9826
0928 3044 4296 5613 7070 8288 9864
1161 3079 4459 5775 7122 8308 9920
1164 3084 4521 5875 7254 8311 9995
1170 3138 4797 5938 7658 8324
1584 3222 4825 6124 7778 8409
1790 3305 4835 6158 7783 8661
1940 3390 4867 6265 7822 8875
1976 3593 4903 6312 7834 8990

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 379990
2nd Prize Rs.7000/- 50769
3rd Prize Rs.3500/-
19107 26949 39421 51051 56253
62491 71086 80972 94883 95697
4th Prize Rs.200/-
0318 0890 1664 2556 3520 3781 5048
5433 9170 9429
5th Prize Rs.100/-
0641 0666 1463 2326 2972 4274 4514
5071 8626 9660
6th Prize Rs.50/-
0155 1827 3121 4497 5829 7687 8614
0230 1877 3166 4505 5851 7832 8680
0255 1976 3211 4693 5868 7899 8851
0266 2023 3400 4739 5917 8027 9192
0538 2084 3482 4759 5958 8175 9261
0729 2177 3751 4765 5990 8188 9295
0855 2393 3916 4889 6053 8283 9379
0899 2439 3933 5005 6235 8344 9575
0925 2442 3934 5018 6407 8359 9791
1017 2523 3986 5061 6499 8395 9887
1166 2562 4046 5127 6748 8417
1340 2579 4068 5431 6788 8539
1485 2595 4108 5448 6891 8549
1768 2934 4308 5674 7266 8559
1771 3067 4495 5738 7536 8600

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:06/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 739365
2nd Prize Rs.7000/- 64386
3rd Prize Rs.3500/-
21435 22523 41428 53983 62314
73488 73596 86902 90032 99828
4th Prize Rs.200/-
0971 1730 2532 3086 4838 5984 7090
7896 8564 8599
5th Prize Rs.100/-
0152 0796 1938 2462 3396 5906 5918
6937 7847 9519
6th Prize Rs.50/-
0113 2147 3456 5213 6183 7305 9184
0284 2153 3506 5221 6253 7466 9218
0363 2383 3679 5223 6264 7816 9230
0446 2441 3710 5270 6512 7835 9282
0489 2485 3747 5336 6602 7895 9334
0665 2600 3937 5528 6609 8041 9361
0837 2650 3951 5630 6800 8345 9452
0909 3014 4331 5719 6869 8380 9472
0977 3076 4549 5735 6917 8495 9476
0989 3116 4613 5863 6983 8669 9992
1131 3191 4668 5877 6989 8678
1325 3201 4675 6030 7029 8684
1358 3332 4830 6031 7108 8906
1556 3439 4990 6044 7258 8924
1942 3449 5079 6070 7296 9042

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 936641
2nd Prize Rs.7000/- 57514
3rd Prize Rs.3500/-
02728 23996 37333 39657 51472
85410 86722 88783 89195 90383
4th Prize Rs.200/-
0736 1732 2003 4622 4624 7446 7803
9142 9916 9962
5th Prize Rs.100/-
0288 1403 1845 2056 3038 4770 5127
6630 6910 8675
6th Prize Rs.50/-
0061 1560 2878 4304 5447 6692 8343
0238 1564 2954 4359 5629 6724 8441
0243 1623 3147 4579 5739 6835 8496
0257 1935 3200 4660 5797 6877 8513
0513 1951 3236 4711 5818 7047 8824
0533 2010 3254 4713 5826 7048 9147
0697 2116 3284 4831 5908 7145 9155
0732 2200 3419 4939 5923 7463 9330
0821 2339 3571 5013 5968 7586 9443
0848 2426 3630 5038 6059 7698 9538
0870 2429 3759 5143 6224 7956
1033 2592 3851 5179 6399 7996
1109 2734 3935 5238 6459 8048
1270 2750 4168 5264 6467 8143
1383 2761 4250 5269 6691 8205

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:06/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 735750
2nd Prize Rs.7000/- 92441
3rd Prize Rs.3500/-
13487 24540 35430 35615 46617
57361 68190 68853 81334 81766
4th Prize Rs.200/-
0013 0748 0779 0788 1877 2252 2511
3785 6253 7670
5th Prize Rs.100/-
0337 0448 0876 0993 4676 5226 5434
7056 7195 9916
6th Prize Rs.50/-
0129 1739 3472 5091 6276 7535 9448
0346 2341 3693 5111 6347 7654 9543
0394 2598 3817 5165 6455 7752 9604
0429 2641 4065 5375 6500 7766 9635
0484 2671 4124 5439 6504 8245 9645
0718 2910 4212 5495 6550 8274 9786
0789 3012 4264 5513 6614 8409 9790
1007 3020 4353 5519 6681 8753 9900
1210 3109 4541 5605 6828 8767 9959
1243 3130 4607 5635 6930 8927 9999
1330 3161 4647 5740 6970 9008
1373 3279 4662 5772 7071 9068
1422 3328 4840 5929 7225 9125
1570 3350 5032 5954 7240 9135
1602 3443 5037 6009 7465 9373

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 967878
2nd Prize Rs.7000/- 23982
3rd Prize Rs.3500/-
12508 23395 34241 45174 56391
67357 78109 78759 89672 91532
4th Prize Rs.200/-
1668 2488 3439 4128 5585 5711 5852
7361 7839 8424
5th Prize Rs.100/-
2657 5280 5969 6358 6543 6953 8352
8503 8518 8813
6th Prize Rs.50/-
0085 1609 3473 5127 6509 7630 8973
0124 1690 3532 5132 6740 7724 9053
0189 1724 3803 5149 6927 7766 9121
0222 2005 3945 5379 6966 7989 9339
0268 2065 4096 5454 6982 8264 9399
0437 2151 4162 5485 7021 8303 9423
0634 2446 4249 5565 7044 8318 9472
0669 2512 4315 5735 7095 8335 9652
0701 2779 4529 6154 7181 8575 9790
0803 3019 4649 6237 7254 8638 9920
1001 3080 4782 6242 7311 8732
1106 3091 4851 6383 7492 8810
1382 3107 4867 6412 7512 8816
1462 3176 4897 6414 7579 8842
1497 3284 5045 6493 7604 8950

07-6Pg3exHMNWJQE.qxdo/p:07-6Pg3exHMNWJQE.qxd 1/1/02 6:08 AM Page 1



# విదేశాల్లో టిడిపి-జనసేన బిజెపి అభిమానుల కోలాహలం


అట్లాంటాలో టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల సంబరాల్లో మహిళలు

## - అట్లాంటా, యుకె, లండన్, మాంచెస్టర్‌లో హోరెత్తిన సంబరాలు

**అమరావతి, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి-జనసేన-బిజెపి 'కూటమి' ఘనవిజయం సాధించటం పట్ల విదేశాల్లో పార్టీల అభిమానులు, తెలుగుప్రజలు సంబరాలు జరిపారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలన అంతమై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోనడిపే నాయకులు విజనరీ లీడర్ చంద్రబాబు అని పేర్కొన్నారు. ఖండాంతరాల్లో ఉన్న టిడిపి అభిమానులు కేక్‌కట్ చేసి వారి అభిమానాన్ని అనందాన్ని పంచుకున్నారు జై చంద్రబాబు అనే నినాదాలతో లండన్, బర్నింగ్ హోమ్, రెడింగ్, కోవెంట్రీ, మాంచెస్టర్, హేమల్ హ్యాంప్ స్టెడ్, అబెర్డీన్, కార్డిఫ్ మొదలైన నగరాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

**దిక్కులు పిక్కటిల్లేలా విజయాన్ని అందించిన ఆంధ్రా ప్రజల తీర్పు:** రాష్ట్రంలో కూటమి విజయంతో అట్లాంటా తెలుగుదేశం ఆడపడుచులు, వీర మహిళలు అంబరాన్ని అంటేలా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా ఎపిలో జరిగే ఏ విషయాన్ని అయినా సునిశితంగా పరిశీలిస్తూ ఎపుడు ఏ అవసరం వచ్చిన వంతు సహాయం చేయటానికి ముందుండే ప్రవాసాంధ్రుల్లో ముఖ్యులు అట్లాంటా తెలుగు ప్రజలు, ఈ ఎన్నికల్లో కూడ ముఖ్యపాత్ర పోషించారు. దాని ఫలితంగా లభించిన విజయాన్ని ఆస్వాదించటానికి 'నారీ శక్తి' కదిలింది. అట్లాంటాలో సంక్రాంతి రెస్టారెంట్ యాజమాన్యం, కాట్రగడ్డ కవిత, నిమ్మగడ్డ శ్రీనివాస్ ఈ ఈవెంట్‌కు సహకరించారు. స్పాంటేనియస్ డెసిసన్‌తో మహిళలందరికీ ఒకతాటి పైకి తీసుకొచ్చి వారి ఆనందాన్ని అందరితో పంచుకోవటంలో భాగస్వాములైన కాకాని మాధవి, కాట్రగడ్డ కవిత, ఆలూరి ఉష, వీరిశెట్టి వేద, అలోకం సుజాత తదితరులను నాయకులు అభినందించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సుజాత దీపారాధనలు చేశారు. ఎట్టకేలకు మళ్లీ రాష్ట్రం భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ, ప్రజాహితమైన సంక్షేమాన్నిఅందిస్తూ నైపుణ్యపాలన దక్షత ఉన్న నాయకుడి చేతుల్లోకి మళ్లీ రావటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో అట్లాంటా వాసి వెనిగండ్ల రాము, ఈసందర్భంగా టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు కేకులు కట్‌చేశారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో పని చేస్తున్న వైద్యాధికారులను బదిలీ చేస్తూ సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో సీనియర్ డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ వికె. శంకర్‌ను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి బదిలీ చేశారు. నాందేడ్ డివిజనల్ ఆసుపత్రిలో సీనియర్ డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ బి. తాపస్ నవీన్‌కుమార్‌ను హైదరాబాద్ డివిజన్ కాచిగూడ హెల్త్ యూనిట్‌లో సీనియర్ డిఎంఒగాను, నిజామాబాద్ హెల్త్‌యూనిట్‌లో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ ఎం. కవితను కాచిగూడ హెల్త్ యూనిట్‌కు, గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ బెజ్జం ప్రియను నాందేడ్ రైల్వే ఆసుపత్రికి, డోన్ రైల్వే హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌ను రేణిగుంట హెల్త్ యూనిట్‌కు, గూడూరు హెల్త్ యూనిట్‌లో సీనియర్ డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస సుందర్‌కుమార్‌ను తిరుపతిలోని సబ్ డివిజన్ ఆసుపత్రికి, బిట్రగుంటలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ పి. సుధాకర్‌ను రాయనపాడు సబ్‌డివిజనల్ ఆసుపత్రికి, భద్రాచలం హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ కె. వినయ్‌బాబులను ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, కాచిగూడ హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ పి. ప్రణయ వాణిని లాలాగూడ కేంద్రీయ ఆసుపత్రికి, పూర్ణా సబ్ డివిజనల్ ఆసుపత్రిలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ యం. నరేష్‌కుమార్‌ను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి, రామగుండం హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ యస్. నవీన్‌కుమార్‌ను పర్లీలోని హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ఎడిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ జె. కావ్యను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి బదిలీలు చేసినట్లు అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి కార్యకర్తల అరాచకాలను అడ్డుకోండి

## - ఎక్స్‌వేదికగా గవర్నర్ అబ్దుల్ నజీర్ జగన్ విజ్ఞప్తి



**విజయవాడ.జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీ ఒత్తిళ్ళతో పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో నిస్తేజంగా మారిందని రాష్ట్ర అపధర్మ ముఖ్య మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ఎక్స్(ట్వీటరు) వేదికగా విజ్ఞప్తి చేసారు. టీడీపీ కార్యకర్తల అరాచకాలను అడ్డుకొండంటూ ఆయన గురువారం తన ఎక్స్ ఖాతాలో చేసిన ట్వీట్ విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం ఏర్పాటు కాక ముందే టీడీపీ స్వైర విహారం చేస్తుందన్నారు. తమ పార్టీ కార్యాలయాలపైన, నేతల ఇండ్లపైన టీడీపీ దాడులు చేస్తూ అత్యంత భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నా యన్నారు. ఎక్కడి కక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తు న్నారు. వైఎస్సార్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్ళతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయిందన్నారు. గత అయి దేళ్ళగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకు, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామని ట్వీట్‌లోనే సీఎం జగన్ స్పష్టం చేసారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ తరువాత వైకాంగ్రెస్ కార్యకర్తలు, ఆస్తులపై జరుగుతున్న దాడులపై ఆ పార్టీ నాయకులు ఈ సాయంత్రం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేయనున్నారు. తమ కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులు తదితరంశాలపై ఆయనకు వారు వివరించనున్నారు.

# ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు కాదు!

## - మాజీ మంత్రి బొత్స

**విజయనగరం, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు, కారణం కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. జగన్ వల్లనే ఓడిపోయాం, జగన్ వల్లనే గెలిచామనే భావన కూడా సరైంది కాదని ఆయనన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పుని గౌరవిస్తామన్నారు. వైసీపీ అమలు చేసిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను కొత్త ప్రభుత్వం కంటిన్యూ చెయ్యాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించామని చెబుతూ పార్టీ ఓటమికి కోటరీయే కారణమని జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి రహిత పాలన అందించిందని చెబుతూ కొత్త ప్రభుత్వం కూడా అదే తరహాలో పరిపాలన అందిస్తుందని ఆకాంక్షించారు. గడచిన ఐదేళ్ళూ పార్టీకి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



# రాష్ట్రంలో టిడిపికి, వైఎస్సార్సీకి మధ్య ఓట్ల తేడా తక్కువే!

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓ ప్రభంజనం . కూటమి ఏకంగా 8 జిల్లాలను క్లీన్ స్వీప్ చేసింది. అయితే టీడీపీకి. వైకాంగ్రెస్‌కు మధ్య ఓట్ల తేడా గమనించినప్పుడు వ్యత్యాసం తక్కువగానే ఉంది. కూటమిపరంగానే వైకాంగ్రెస్ దారుణంగా దెబ్బతిందంటున్నారు. కూటమిలో ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులు ఏకంగా 90 వేలకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. ఏపీ ఎన్నికల్లో కూటమికి కోటి 86 లక్షల 56 వేల 300 ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది. వీటిలో టీడీపీకి కోటి 53 లక్షల 84 వేల 576 ఓట్లు రాగా.. జనసేన పార్టీకి 23 లక్షల 17 వేల 747 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 9 లక్షల 53 వేల 957 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్‌సీపీకి కోటి 32 లక్షల 84 వేల 134 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 5 లక్షల 80 వేల 613 మంది ఓట్లు వేయగా నోటాకు 3 లక్షల 96వేల 320 మంది ఓట్లు వేశారు. ఇక ఓట్లశాతం విషయానికి వస్తే.. కూటమికి ఓవరాల్‌గా 55.29 శాతం వస్తే అందులో టీడీపీకి 45.6 శాతం, జనసేనకు 6.86 శాతం, బీజేపీకి 2.83 శాతం ఓట్లు దక్కాయి. వైఎస్సార్‌సీపీకి 39.37 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 1.72 శాతం, నోటాకు 1.09 శాతం ఓట్లు వెళ్లాయి. ఈ పర్యాయం రాయలసీమలోని అనంతపురం జిల్లా క్లీన్ స్వీప్ అయింది. కూటమి అన్ని స్థానాలు దక్కించు కుంది. చిత్తూరు జిల్లాల్లో కూటమి రెండు సీట్లలో ఓడింది. ఈ ఎన్నికల్లో కూటమి సరికొత్త రికార్డులు నమోదుచేసింది. ఎన్నికలు కౌంటింగ్ ముగియగా.. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పార్టీల వారీగా వచ్చిన ఓట్లు ఓట్లశాతం వివరాలు కూడ వచ్చేశాయి. కూటమికి రికార్డ్ స్థాయిలో ఓటింగ్ శాతం వచ్చింది.

# రౌడీషీటర్లు కత్తులతో హాల్‌చల్

## - పోలీసుల ప్రేక్షక పాత్రపై ఆక్షేపణ

**నూజివీడు, జూన్ 6, ప్రభాత'వార్త':** ఏలూరు జిల్లా నూజివీడులో ఎన్నికల ఫలితాల అనంతరం వైసిపి టిడిపి వర్గీయుల మధ్య పాతకక్షలు పురివిప్పడంతో ఇరుపార్టీలకు చెందిన రౌడీషీటర్లు గురువారం కత్తులతో హాల్‌చల్ చేస్తూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ప్రజలు భయాందోళనతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. నూజివీడు పట్టణంలో వైసిపి కౌన్సిలర్ గిరీష్ గతంలో పలుకేసుల్లో నిందితుడు నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అనుచరుడినని చెప్పుకుంటూ అనేక అక్రమ దందాలకు పాల్పడేవాడని, ఈ క్రమంలోనే టిడిపి వర్గానికి చెందిన నూకాల కిరణ్‌తో గతంలో విభేధాలున్నాయి. ఈ క్రమంలో పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లో కత్తులతో ఇద్దరు రౌడీషీటర్ల దాడులకు స్థానిక ప్రజలు పలు వాహన చోదకులు సినిమా షూటింగ్ తరహాలో రెచ్చిపోయి భయానక వాతావరణం ఏర్పడ డంతో ప్రజలు భీతితో షాపుల్లోకి పరుగులు తీశారు. పోలీసులు కళ్ళ ఎదుటే కత్తులతో దాడితో పోలీసుల ప్రేక్షక పాత్రను ప్రజలు ఆక్షేపించారు. ఈ కత్తిపోట్ల దాడిలో తీవ్రంగా గాయపడ్డ రౌడీషీటర్లు గిరీష్, కిరణ్‌లను పోలీసులు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గిరీష్ అనే రౌడీషీటర్ పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైఎస్సార్సీ నేతలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నడిరోడ్డుపై దాడులు చేస్తున్నా, కత్తులతో పొడుస్తున్నా స్పందించే స్థితిలో పోలీసు యంత్రాంగం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. అత్యంత దారుణంగా తమ పార్టీ కార్యకర్తను నడిరోడ్డుపై చంపుతుంటే అక్కడున్న పోలీసులు స్పందించలేదన్నారు. అరాచక విధానంపై ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. ఏపీలో దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై వైకాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. అనంతరం రాజ్‌భవన్ వెలుపల ఆ పార్టీ నేత పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ తమ కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యాయత్నం ఘటనలను వీడియో ఆధారాలతో గవర్నర్‌కు చూపిస్తే ఆయన చలించిపోయారన్నారు. వెంటనే చర్యలకు ఆదేశిస్తామని తెలిపారన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఇంతగా కక్షసాధింపు చర్యలు సరికాదన్నారు. మా పార్టీ ప్రజా స్వామ్యం, రాజ్యాంగ పట్ల గౌరవ భావంతో ఉందన్నారు. తాము తెగబడితే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటమిని సీఎం జగన్, తాము చాలా స్పోర్టివ్‌గా తీసుకున్నామన్నారు. మేము ప్రజల పక్షాన నిలబడి ఉన్నామన్నారు. మేము నమ్ముకున్న వాళ్ళు మాకే ఓటు వేసారు. అణగారిన వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తే పెత్తందారులు ఏ విధంగా వ్యవహరిస్తారో ఈ ఎన్నికలు జ్ఞాపకం చేసా యన్నారు. తమ పార్టీ మాత్రం ఎప్పటికి అట్ట డగు వర్గాల పక్షానే నిలుస్తోందన్నారు., వారి అభ్యున్నతి కోసం నిలుస్తోందన్నారు. ఈ దాడు లను నివారించడానికి 26 జిల్లాల్లో దాడుల నివారణ కమిటీలు, 26 లీగల్ టీములు వేసారన్నారు.

# జగన్‌రెడ్డి నాటకాలు ఆపండి

## - యువతకు ఉపాధికల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది : తెలుగుయువత రవినాయుడు



**తిరుపతి,జూన్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టించారని, యువతకు ఉద్యోగ ఉపాధిలేక నాశనం అయ్యారని, అన్ని వర్గాల ప్రజలు ఓటుతో వైసిపికి బుద్ధిచెప్పినా జగన్‌రెడ్డి నాటకాలు ఆపలేదని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రవినాయుడు విమర్శించారు. రాష్ట్రప్రజలు జగన్ అరాచక పాలన తట్టుకోలేక కూటమి పార్టీలను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. దీనిపై జగన్‌రెడ్డి నటన ఆపలేదని రవినాయుడు ఎద్దేవాచేశారు. ఎన్నో సంక్షేమపథకాలు అందించినా, ప్రజల వద్దకు ప్రభుత్వం తీసుకెళ్ళినా ఎందుకు ఓటు వేయలేదని ప్రజలను ప్రశ్నించడం నాటక మన్నారు. ఆయన ఏమి చేశారనేది ప్రజలకు చెప్పాలని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, అన్ని వర్గాలను అణగదొక్కి దోచు కున్నారని దాచుకున్నారని ఆరో పించారు. ఇప్పుడు పరి పాలన చేశానని చెప్పడం సిగ్గు చేటన్నారు. అన్ని వర్గాలను చివరకు మీడి యాను అణగదొక్కడం ఇప్పుడు తగిన గుణపాఠం జరిగిందన్నారు. జగన్‌పై రాష్ట్రప్రజలు ఓటుతో ఉమ్మి వేశారని విమరి ్శంచారు. నూతనంగా ఏర్పాటవుతున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరి పాలన అందిస్తారని, పలు హామీ లను పక్కాగా అమలు చేసి, ప్రజల సంతోషంగా చూస్తా రన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగఅవకాశాలు,

రాష్ట్రం అభివృద్ధివైపు నడిపించడం బాధ్యత తీసుకున్నారని రవినాయుడు తెలిపారు.

# దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు, భక్తుల పారవశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన దేవతల పూజలు, అభిషేకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం విశేషాభిషేకాలు, అలం కారాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు కావటంతో ఆలయానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు. ఈ నేపథ్యంలోనే హుండీల ఆదాయాలు గణనీయంగా పెరుగు తుంది. గతంలో నెలకు లక్షల్లో వస్తున్న హుండీ రాబడి నేడు కోట్లుకు పెరిగింది. వారంలో ప్రతి రోజూ ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఈ నేపథ్యంలో ఆలయంలోని కంచుగడప వద్దకు చేరగానే భక్తులకు దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి ఆ ఆలయం వద్ద గురువారం



విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధా నార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.

# తిరుమల సమాచారం

## చంద్రబాబు పాలన రాకపై తిరుమలలో టిడిపి నేతల మొక్కులు



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళ అరాచకపాలనకు చరమగీతం పాడి ప్రజలు కూటమికి ఓట్లేయడం, ముఖ్య మంత్రిగా మళ్ళీ చంద్రబాబూనాయుడు బాధ్యతలు చేపట్టనుండటం సంతోషకరమని టిడిపి నేతలు అన్నారు. చంద్రబాబుకు పాలన సాగించే శక్తిని ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకుంటూ గురువారం మధ్యాహ్నం తిరుమల ఆలయ అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే జనార్ధన్



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామిని గురువారం ఉదయం టిడిపి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దర్శించుకున్నారు. రాష్ట్రంలో సుపరిపాలన, ప్రజా ప్రభుత్వం ఏర్పాటవుతోందన్నారు.

## తిరుమలలో జోరువాన - జలమయమైన కాటేజీ ప్రాంతాలు



**తిరుమల,జూన్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు తోడవడంతో గత మూడు రోజులుగా తిరుమలలో జోరువాన కురు స్తోంది. గురువారం మధ్యాహ్నం కూడా కొండపై జోరువర్షం కురిసింది. గత రెండు రోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. గురువారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. మధ్యా హ్నం జోరు వానకురవడంతో భక్తులు ఎక్కడి కక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుం డటంతో వాతా వరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమలకొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహా నాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించే పరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. ఆల యం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# టిటిడిలో ధర్మారెడ్డి అవినీతి లెక్కలు తేల్చండి

## - పారిపోకుండా పాస్‌పోర్టు స్వాధీనం చేసుకోవాలి

## - సిఐడి పోలీసులకు జనసేన నేతల ఫిర్యాదు



**తిరుపతి,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్హత, అనుభవం లేని వ్యక్తి ఏవి ధర్మారెడ్డిని ఇఒగా నియమించడం, ఆయన ఐదు సంవత్సరాలులో అవినీతి అక్రమాలకు పాల్ప డ్డారని జనసేనపార్టీ నేతలు ఆరోపించారు. ధర్మారెడ్డి సెలవుపై వెళ్ళకుండా చూడాలని, ఆయనపై కేసు నమోదు చేసి విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ జనసేనపార్టీ నేతలు కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సుభాషిణి, సుమన్‌బాబు, మునస్వామి, కిశోర్ తదితరులు గురువారం తిరుపతిలోని సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. టిటిడి ఇఒగా ధర్మారెడ్డి ఐదేళ్ళలో శ్రీవాణి ట్రస్ట్ నిధులను పక్కదారి పట్టించి, జగన్‌కు పంపారని, ఈ నిధులు ఇప్పుడు లెక్కలు చూపాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ళు టిటిడిలో ఇఒ హోదాలో వైసిపి నేతల పనులు, జగన్ కార్యకలాపాలు అన్నీ ఢిల్లీలో చక్కబెట్టే బాధ్యత ఈయనదేనని అన్నారు. మూడురోజులు క్రిందట ఎన్నికల ఫలితాలు వెలువడటంతో వైసిపి, జగన్ ఘోరంగా ఓటమిచెందారని ఈ భయంతో వెంటనే ధర్మారెడ్డి సెలవుపై వెళ్ళేందుకు సిఎస్‌కు విజ్ఞప్తి చేయడం వెనుక మర్మమేమిటని ప్రశ్నించారు. ఈ నెలాఖరు వరకు పదవీవిరమణ చేయాల్సి ఉండటంతో, పదవిని కేంద్రహోమ్ శాఖ నుండి పొడిగించుకున్న విషయం మరచిపోయాడేమోనని ఎద్దేవాచేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ధర్మారెడ్డి అక్రమాలు, అవినీతితో భయపడి సెలవుపై వెళ్ళారని ఆరోపించారు. ఆయన దేవుని హుండీ లెక్కలు, శ్రీవాణి ట్రస్ట్ అవినీతి కుంభకోణాలు వెలికితీయాలని సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. దేశం విడిచివెళ్ళడానికి ఆయన ప్రణాళికలతో సిద్ధమయ్యారని, ఆయన విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టు స్వాధీనం చేసుకోవాలని ,ఆయన కదలికలపై అలిపిరి టోల్‌గేట్ వద్ద నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మరీ దీనిపై సిఐడి పోలీసులు స్పందన ఎలా ఉండనుందో చూడాల్సిందే.

# టీ నర్సాపురంలో చిరుతపులి ఆనవాళ్లు

**ప్రభాతవార్త: టీ నర్సాపురం:** టీ నర్సాపురం మండలంలోని బంధంచర్ల అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా చిరుతపులి తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మొట్ట మొదటిసారిగా బంధంచర్ల సమీపంలోని ఓ మడుగు దగ్గర పులిపాదాల అనుమానాలు ఉండ టంలో అది చూసి నటువంటి ప్రజలు అధికా రులకు తెలియచేశారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి వెంటనే ఆ ముద్రలను తీసుకొని ఏ జంతువు అని తెలుసుకోవడం కోసం ఉన్నతా ధికారులు పంపించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవాని తెలిపారు అయితే ప్రస్తుతం కంచన గూడెం సమీపంలో పొలంలో దూడను చంప డంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

స్వల్పకాలిక టెండర్/వేలం నోటీసు

సంఖ్య: 215/2021/ఎ6 తేది: 31.05.2024

అటవీశాఖ, శ్రీకాకుళం జిల్లా-2018వ సం॥లో తిత్లి తుఫాన్ కారణముగా పడిపోయిన టేకు చెట్లు ఫలసాయము, స్వల్ప టెండర్‌తో పాటు బహిరంగంగా వేలం నిర్వహించబడును. అటవీ పరిధి: పాతపట్నం. వేలం వేయు స్థలం : అంతరాబ. సుమారు కలప పరిమాణం: 160 సిఎంటి. వేలం వేయు తేదీలు (ఉ.11.00గం. నుండి) : జూన్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు: ప్రతినెలా 12వ తేదీన, అక్టోబర్, 2024-14వ తేదీన, నవంబర్, 2024-13వ తేదీన, డిసెంబర్, 2024-12వ తేదీన, జనవరి 2025-10వ తేదీన, ఫిబ్రవరి & మార్చి, 2025-12వ తేదీన. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్: 9440810037, 8919524202.

సం/-. జిల్లా అటవీశాఖాధికారి, శ్రీకాకుళం.

DIPR.No. 13510/CL/Advt/1/1/2022-23 తేది: 06.06.2024

వార్త


బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి, ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.

-ఆండర్సన్

# పౌష్టికాహారలేమిలో భారతావని

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నది. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్ల లోపలే మరణిస్తున్నారని అనేకనివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశ వ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో అధ్యయనాలే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదని చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2021 లో పౌష్టికాహారంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే ముప్పైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్యకాలంలో భారత్‌లో పదహారు శాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అనేక సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని ఐసిడిపి ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు కొన్ని రాష్ట్రాల్లో పిల్లలకు కోడిగుడ్లు అందిస్తున్నారు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా పోషకాహార లోపం భారత్‌లో ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికి పైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం మంది ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు.ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు ఉన్న మహిళల్లో యాభైయేడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభై శాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నారు. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. 2030 నాటికి పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల మూడువందల యాభై నాలుగు కోట్ల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలన్నీ సక్రమంగా ఉన్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరుగుతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికి కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. నిల్వ చేయడమే సమస్యగా తయారవుతున్నది. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికి రెండుపూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరోకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో ఆరోగ్యసమస్యలు తోసుకువస్తున్నాయి. ఇక సమగ్ర అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంక్షేమం కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరమవుతున్నాయని ఏనాటి నుంచో కాగ్ హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇది పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుత ఉన్న పథకాల్లో లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

మనలో ఉన్న లోపాల వంటి లోపాలు గల వ్యక్తులతోనే నిజంగా మనం మైత్రిగా ఉంటాం.



జార్జి జొనాథన్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా.అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## ప్రత్యేక హోదా కోసం పోరాడాలి!

గత వైకాపా పాలకులు ప్రత్యేక హోదాసాధిస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ ఉంది కనుక మేము ఏమీచేయలేమంటూ నీళ్ల నమిలారు. వారికున్న సమస్యలతో లాలూచిపడినట్లు అప్పట్లో విమర్శలు కూడావచ్చాయి.ఇదేసందర్భంలో గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజికి అంగీకరిస్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అందుకు అభ్యంతరం వ్యక్తంచేస్తూ పాచిపోయిన లడ్డూగా అభివర్ణించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామంటున్నారు. ఈనేపథ్యంలో ఇప్పుడుకేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మన ఎంపిల మద్దతు కీలకం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సంకీర్ణ ప్రభుత్వాల స్వర్ణయుగం

సంకీర్ణ ప్రభుత్వాల స్వర్ణయుగం మళ్లీ మొదలు అయింది. సమాజ్ వాది పార్టీలు తెలుగుదేశం లాంటి పార్టీలు మళ్లీ ఫోర్ ఫ్రంట్‌లో ఉండడం గమనించవచ్చు. కొన్ని పార్టీలు జాతీయపార్టీగా మారడం సిపిఎం,సిపిఐ,తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీలు జాతీయ హోదాను కోల్పోవడం ఇక్కడ గమనించవచ్చు. అయితే జాతీయహోదాను నిలబెట్టుకోవడంలో ఆప్‌పార్టీ పంజాబ్ గుజరాత్, ఒడిశా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎంఎల్ఎను కలిగిఉండడం నాలుగు రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లను పొందడం నలుగురు ఎంపిలను కలిగి ఉండడం వల్ల వచ్చిన జాతీయ హోదాను పొందడం గమనించవచ్చు. ఆప్ లాంటి కొత్త పార్టీలు జాతీయ హోదాను సంతరించుకోవడం ఆహ్వానించదగ్గ విషయం.

-భారత అవినాష్, జనగామ

## దక్షిణాది రాష్ట్రాలకుప్రాధాన్యత ఇవ్వాలి

దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూస్తే ఏ పార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేదు. అయితే దేశంలో ఎన్డీయే లేదా ఇండియా ఏ కూటమి ప్రభుత్వాన్నిఏర్పాటు చేసినా దక్షిణాది రాష్ట్రాలకు ఉపప్రధాని, మంత్రిపదవులతోపాటు ఇతర కీలక పదవులు అందించాలి. దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు వివక్షకు గురవుతున్నాయి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

## ఓటరు చూపిన రాజకీయ పరిణతి

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలుచూస్తే, తెలుగు ఓటర్లకు ఎంత రాజకీయ పరిణతి కలదో విశదమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థను భంగపరిచే ఏ పార్టీనిగానీ, వ్యక్తినిగానీ ప్రజలు సహించరని ఈ ఫలితాలు వెల్లడిచేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకొన్న దానికంటే ఎక్కువ మెజారిటీతో అఖండ విజయాన్ని చేకూర్చి, చరిత్ర తిరగరాశారు ఓటర్లు. రాష్ట్రాభివృద్ధిని, అసలైన ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి నిరంకుశ ధోరణులతో పాలన సాగించే పాలకులకు తెలుగు ఓటర్లు ఇచ్చిన తీర్పు ఓ చెంపపెట్టు. ఈతీర్పు వెనుక ప్రజల ఆవేదన, ఆక్రోశం, ఆగ్రహాలు కనిపిస్తాయి. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఈ తీర్పు అద్దంపడుతుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో ఓటరు శక్తి అమోఘం. ఆశక్తితోనే నేడు ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైకాపాను తిరస్కరించి, తెలుగుదేశం పార్టీ కూటమికి పట్టం కట్టారు.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

## అవయవదానం ప్రాముఖ్యత

ప్రపంచంలోనే అత్యంత తక్కువ అవయవదానం చేసే దేశాల్లో భారత్ ఒకటిగా కొనసాగుతోంది.భారతదేశంలో అవయవదానం రేటు చాలా తక్కువగాఉంది. అవయవాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనదేశానికి ప్రతి యేడాదికి సుమారు మూడు లక్షల మంది నేత్రదాతల అవసరమున్నది. కానీ అతికష్టం మీద యాభైవేల మంది మాత్రమే లభిస్తున్నారు. మరణాల సంఖ్య అధికంగా నమోదవుతున్నా, అవయవదానం చేసేవారిసంఖ్య ఆ స్థాయిలో ఉండటం లేదు. వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు గల సాంప్రదాయపు ఆలోచనలు, ఆచారాలు, కట్టుబాట్లు, అవగాహనా లోపం తదితర కారణాల వల్ల నేత్రదానం చేయడానికి అందరూ అంగీకరించకపోవడం వల్ల పవిత్రమైన అవయవదాన ప్రక్రియకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## డ్రైనేజీలను క్లీన్ చేయాలి

వర్షాకాలం మొదలవుతున్నది. దీంతోగ్రామీణ,నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీ సైడ్ కాలువలు,పైప్‌లైన్‌లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తూ మ్యాన్‌ఓల్స్ ను మూసివేయాలి. అదే విధంగా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆంధ్రుల ఆశలు నెరవేరేనా?

ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు.

**కైలాసాని శివప్రసాద్**

ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎకు 400లకు పైగా పార్లమెంటు స్థానాలు దక్కుతాయని భారతీయ జనతాపార్టీ అగ్ర నేతలు ఆశించారు. ఈ విషయాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పలు ఎన్నికల బహిరంగ సభల్లో వెల్లడించారు. అందుకు అనుగుణంగానే ఎన్నికల అనంతరం దేశంలోని అన్ని జాతీయ మీడియా సంస్థలు వెలువరించిన పోస్ట్‌పోల్ సర్వేలలో కూడా నరేంద్రమోడీ చెప్పినట్లుగా ఎన్‌డిఏకు దాదాపుగా 350 నుంచి 400 పార్లమెంటు స్థానాలు లభిస్తాయని వెల్లడించడం గమనార్హం. బిజెపి జాతీయ పార్టీ అగ్రనేతలు, జాతీయ మీడియా సంస్థల అంచనాలు తలకిందులు చేస్తూ ప్రజలు ఎన్డీయేకు కేవలం 293 పార్లమెంటు స్థానాలు మాత్రమే ఇచ్చారు. ఇందులో బిజెపికి సొంతంగా 240 పార్లమెంటు స్థానాలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఐ.ఎన్.డి.ఐ.ఏ కూటమి అనూహ్యంగా పుంజుకొని ఈ ఎన్నికల్లో 234 పార్లమెంటు స్థానాలు సాధించింది. ఈ పరిణామంతో భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అదే సమయంలో నరేంద్రమోడీ సారథ్యంలో మూడవ పర్యాయం కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బిజెపికి ఎన్డీయే సహచర మిత్రుల అవసరం ఏర్పడింది. ఎన్డీయే సహచర మిత్రులలో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, 12 పార్లమెంటు స్థానాలు సాధించిన బీహార్ రాష్ట్రానికి చెందిన జె.డి.యు అధినేత నితీశ్ కుమార్‌ల మద్దతు బిజెపికి కీలకంగా మారింది. ఇంతటి క్లిష్ట సమయంలో గత పది సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వ నిరాధారణకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు అత్యధికంగా 21 స్థానాలు ఇవ్వడం విశేషం. ఎన్డీయే మిత్ర పక్షమైన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 16 పార్లమెంటు స్థానాలు పొంది ఎన్డీయేలో బిజెపి తర్వాత అత్యధిక స్థానాలు పొందిన రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించడం గమనార్హం. అదే విధంగా ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ భాగస్వాములైన భారతీయ జనతాపార్టీకి మూడు, జనసేన పార్టీకి రెండు పార్లమెంటు స్థానాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజయాన్ని అందించారు. అదే సమయంలో పార్లమెంటుతో పాటు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164స్థానాలలో గెలిపించి ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్టా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించి నట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న



ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు. అందుకు అనుగుణంగా విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నెరవేర్చవలసిన అంశాలను యుద్ధ ప్రాతిపదికన నెరవేరునట్లు ప్రధాని చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. 2014 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలుఎన్నికల బహిరంగసభల్లో పాల్గొన్న నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఢిల్లీ తలదన్నే రాజధాని నిర్మించి రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాని మాట ఇస్తే గ్యారంటీ అని ఇటీవల దేశమంతా మారుమోగుతోంది. అయినా స్వయంగా మోడీ హామీ ఇచ్చిన ప్రత్యేకహోదా రాష్ట్రానికి కల్పించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. కనుక ప్రస్తుతం రాష్ట్రం ఉన్న దయనీయమైన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి కనీసం పదిసంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడీగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే తమ సొంత నిధులతో నిర్మించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు గత పదిసంవత్సరాల నుంచి ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన పూర్తిస్థాయి నిధులు కేంద్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా విభజన చట్టంలో పొందుపరిచినవిధంగా రాష్ట్రానికి రైల్వేజోన్ కేటాయించాలి. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలు దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలుగా అధికారికంగా గుర్తించబడ్డాయి. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విభజన చట్టంలో స్పష్టంగాఉంది. కేంద్రం ఇప్పటివరకు కేవలం రూ.1050కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి విభజన చట్టం ప్రకారం సమృద్ధిగా నిధులు కేటాయించాలి. అకస్మాత్తుగా రాష్ట్రం విడిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా కోల్పోయింది. పర్యవసానంగా రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు ఇబ్బంది పడకూడదని విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. కానీ దీనికి ఇంతవరకు నామమాత్రంగానైనా పునాది పడలేదు. కనుక రాష్ట్రంలోని యువత,నిరుద్యోగులు పడుతున్న బాధలు అర్థంచేసుకుని వెంటనే రాష్ట్రంలో కొంతవరకైనా నిరుద్యోగం నిర్మూలించేందుకు విభజన చట్టంలో పొందుపరిచిన విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకొరకు కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. వెంటనే కడపలో ఉక్కుకర్మాగారం నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ దీర్ఘకాలం తెలుగు ప్రజలు ఉద్యమంచేసి 32మంది ప్రాణాలు కోల్పోగా విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఈ ఉక్కు కర్మాగారం ప్రపంచంలోని తెలుగు ప్రజలందరి సెంటిమెంటుతో ముడిపడి ఉంది. ప్రస్తుతం ఈ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరంచేయాలని కేంద్రప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఈ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి క్యాపిటీస్ మైన్స్ కేటాయించాలి. ఈ అంశాలన్నీ నెర వేర్చడంతోపాటూ ప్రత్యేకంగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని భావించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోడీకి ఈఎన్నికల్లో బ్రహ్మారథం పట్టారు.రాష్ట్ర ప్రజలు మరోమారు తనపై పెట్టుకున్న ఆశలు నరేంద్రమోడీ ఎంతవరకు నెరవేరుస్తారో చూద్దాం. ●

# నాలాల వ్యవస్థ అభివృద్ధిపై దృష్టిసారించాలి

**డా.యం.సురేష్‌బాబు**

స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్డిపి) అనేది గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఒక క్లిష్టమైన చొరవ. నవంబరు 2020, అక్టోబరు 2022లో సంభవించిన వినాశకరమైన వరదలను తిప్పి కొట్టడానికి రూపొందించబడింది. ఈ పథకం హైదరాబాద్‌ను పీడిస్తున్న తీవ్రమైన వరద సమస్యలను పరిష్కరించడానికి, భారీ వర్షాలు, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి రూపొందించబడిన సమగ్ర నీటి పారుదల వ్యవస్థ, 'నాలా' వ్యవస్థను అభివృద్ధి చేయాలి. గత యేడాది ఎస్ఎన్డిపి పురోగతి మందకొడిగా ఉంది. హైదరాబాద్ ప్రాంతాన్ని ప్రభావితం చేసే తరచుగా తీవ్రమైన వాతావరణ సంఘటనల దృష్ట్యా నివాసితుల భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి ప్రస్తుత ప్రభుత్వం ఎస్ఎన్డిపికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. పట్టణ వరదలను నివారించడానికి సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ అవసరం. నాలా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నగరం భారీ వర్షపాతాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు. వరదల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. తద్వారా ప్రాణాలను ఆస్తులను రక్షించవచ్చు. ఈ చురుకైన విధానం విపత్తు ప్రతిస్పందన పునరుద్ధరణలో గణనీయమైన ఖర్చులను ఆదా చేస్తుంది. వరదలు ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తాయి. మౌలిక సదుపాయాలను దెబ్బతీస్తాయి. గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తాయి. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఈ అంతరాయాలను తగ్గించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది. వరదలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీసి గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ఈ ఎస్ఎన్డిపి సరైన డ్రైనేజీ పరిశుభ్రతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది. అలాగే వ్యాధుల వ్యాప్తిని నివారిస్తుంది. ప్రజల ఆరోగ్యం భద్రతకు భరోసా ఇస్తుంది. సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ నీటి ఎద్దడి, నేల కోతను నిరోధించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాంతం మొత్తం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుంది. ఎస్ఎన్డిపి విజయాన్ని నిర్ధారించడానికి, ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల ప్రణాళిక అమలును వేగవంతం చేయడానికి తగినంత నిధులను కేటాయించాలి. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి కఠినమైన పర్యవేక్షణ విధానాలను అమలు చేయాలి. సమర్థవంతమైన స్థిరమైన డ్రైనేజీ వ్యవస్థలను రూపొందించడానికి ఆధునిక సాంకేతికతలు ఇంజినీరింగ్ పరిష్కారాలను ఉపయోగించుకునేలా ప్రణాళిక అమలు దశల్లో ప్రభుత్వం స్థానిక సంఘాలను భాగస్వామ్యం చేయాలి. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను గణనీయంగా తగ్గించగలదు. ఎస్ఎన్డిపి ఇప్పటికే ఇరుకైన నాలాలు మురికినీటి కాలువలు, వాటి సామర్థ్యాన్ని పెంచడానికి, భారీ వర్షాల సమయంలో పొంగిపొర్లకుండా నిరోధించడానికి వెడల్పు చేయడం, విపరీతమైన వాతావరణ సంఘటనలకు వ్యతిరేకంగా సామర్థ్యాన్ని స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి కాలం చెల్లిన డ్రైనేజీ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం. సహజ నీటి ప్రవాహమార్గాలను పునరుద్ధరించడానికి వరదలకు దారితీసే అడ్డంకులను నివారించడానికి నాలాలపై ఆక్రమణలను క్రమబద్ధంగా గుర్తించి తొలగించడం. భవిష్యత్తులో ఆక్రమణలను నివారించడానికి కఠినమైన నిబంధనలను అమలు చేయడం, కట్టుబడి ఉండేలా నిరంతర పర్యవేక్షణ, పట్టణ ప్రాంతాల నుండి తుఫాను నీటిని సమర్థవంతంగా పంపగల ట్రంక్ మెయిన్‌లు ఫీడర్ నాలాల చక్కటి సమన్వయ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. వరద ప్రమాదాలు, సంసిద్ధత చర్యలు స్పష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను నిర్వహించడం, ప్రాముఖ్యత గురించి నివాసితులకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాలను నిర్వహించడం,వరద పీడితప్రాంతాల్లో భూవినియోగ పద్ధతులను ప్రోత్సహించే జోనింగ్ నిబంధనలను అమలు చేయాలి. పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో నీటి నిర్వహణను ఏకీకృతం చేయడానికి డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ●

# కొత్త చరిత్ర సృష్టిస్తున్న ఎన్డీయే



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమలం వికసించింది. బిజెపి అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఆసేతు హిమాచలం కమలం పువ్వు పరిమళం పరచుకుంది.ఎన్డీయే కూటమికి ప్రజలు నీరాజనం పలికారు. బిజెపి దాని మిత్రపక్షాలకు పట్టాభిషేకం చేశారు. దాంతో నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రి కాబోతున్నారు. సరికొత్త చరిత్రను సృష్టించనున్నారు. మోడీ 3.0 పాలన అద్భుతం, అమోఘంగా ఉండగలదన్న విశ్వాసం, ధీమా దేశ ప్రజల్లో ముందుగానే నెలకొనడం గొప్పపరిణామం. కాకపోతే సొంతంగా ఊహించినన్ని సీట్లు కైవసం చేసుకోలేకపోయింది. కాంగ్రెసు పార్టీ అర్బన్ మావోయిస్టు పరిభాషను నిలువెల్లా నింపుకున్నా ఓటర్ల ఆదరణను అంతగా అందుకోలేకపోయింది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి కొంగు బంగారమవుతుందని, ఎంతగా ఆరాటపడినా, ఎన్ని ఎత్తుగడలు వేసి, వ్యూహాలు పన్నినా ప్రజల హృదయాలను పూర్తిగా గెలుచుకోలేకపోయింది. దాంతో నడుస్తున్న చరిత్ర అంతా జాతీయ వాదానిదని తేలిపోయింది. సెక్యులరిజం పేర కుహనా లౌకిక వాదానికి పెద్దపీట వేసే పార్టీలకు, శక్తులకు 2024 ప్రజల తీర్పు నిరాశను కలిగించింది.అర్బన్ మావోయిస్టులకు అటవీ మావోయిస్టులకు, వామపక్షాలకు, సెక్యూలర్ ముసుగులోని వారికి జాతీయ వాదమంటే సంకుచితం. ఇరుకుగా, ఆహ్వానించడానికి అర్హతలేనిదిగా భావిస్తూ చిన్నచూపు చూడ్డం తెలిసిందే. కాని దేశ ప్రజలు మాత్రం జాతీయ భావనలను, ఆలోచనలను మరోసారి ఆలింగనం చేసుకున్నారన్న విషయం ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. బిజెపి నేతృత్వంలో కూటమి దశాబ్దంగా అధికారంలో ఉన్నా తిరిగి దానివైపే మొగ్గుచూపారు. ఎవరికి ఇష్టమున్నా లేకున్నా ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే స్పష్టమైంది. ఎపిలో ఎన్డీయే, తెలంగాణలో బిజెపి సత్తాచాటాయి. సమకాలీన సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తూనే, దాన్ని అన్వయించుకుంటూ అంతటా దాని ఆనవాలు కనిపించేలా చూస్తూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను, విశ్వాసాలను కాపాడుకుంటూ ప్రజల గుండె చప్పుళ్లకు ప్రతిధ్వనిగా పాలన సాగించే జాతీయ వాదానికిప్పుడు మన్నన లభించింది. అంతిమంగా ప్రజల సంక్షేమం, సుభిక్షం వారి సుందర స్వప్నాల సాకారం కోసమే పాలన అన్న మౌలిక సత్యాన్ని బిజెపి దాని మిత్రపక్షాలు నేర్పుగా, చాకచక్యంగా తనలో ఇముడ్చుకోగలగడం విశేషం. గత దశాబ్దకాలంగా భారత యవనికపై తమదైన ముద్రను వేస్తున్నాయి. వర్తమానంలో అదికాస్త మరింత గాఢత సాంద్రతను సంతరించుకోనున్నది.



కొత్తతరం ఆశలు, ఆకాంక్షలు గుర్తెరిగి నాయకులు తమ ఆహాభావాలను వ్యక్తపరచడంలోనే వారివిజయం దాగిఉంటుంది. కొన్నిపక్షాలు మాత్రం దశాబ్దాల క్రితపు సంతుష్టీకరణ సూత్రీకరణలపై ఆధారపడి, కాలం చెల్లిన, భావజాలపు ప్రతిబింబమయ్యేం దుకు ప్రయత్నిస్తూ అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఈ వైఖరి కారణంగా అపజయాలు ఎదురవుతే అక్కసు వెళ్లగక్కుతూ ప్రజాస్వామ్యం మంటగలిసిందని, కుట్రపూరితంగా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అవసరమైతే ఇవిఎంలపై అహేతుక అంశాలను చూపుతూ శివాలు ఊగడం విడ్డూరం. నాల్గవ పారిశ్రామిక విప్లవం మేలిమి ఆవిష్కరణగా గుర్తింపు పొందిన కృత్రిమ మేధ (ఎఐ) పరిఢ విల్లుతున్నవేళ ఆ ఏఐతో, డీప్ డీప్‌ఫేక్ సాంకేతిక నైపు ణ్యంతో తమకు ఇంకా ఆదరణ ఉందని, ప్రజల్లో పట్టు ఉందని పేర్కొనేందుకు ప్రయత్నించడం విషాదం.ప్రజాస్వామ్య పద్ధతిలో కొందరిపోరాటం ఇలాపేలవంగా ఉంటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తమకు విశ్వాసం లేదని బాహాటంగా ప్రకటించుకున్న మావోయిస్టులు, నక్సలైట్ల పోరాటం మరింత కాలం చెల్లిందని తాజాగా మరోసారి రుజువైంది. ఎన్నికల బహిష్కరణ అన్న నినాదాన్ని ఆక్సిజన్‌గా భావించి దండకారణ్యం అబూజ్‌మాడ్‌లో మావోయిస్టులు ఆధునిక ఆయుధాలతో ఎన్నికల ప్రక్రియను ఎలాగైనా అడ్డుకోవాలని ఆటంకపరచాలని తీర్మానించుకునిగెరిల్లా దళాలు చురుగ్గా ఆదివాసీ ప్రాంతాల్లో తిరుగుతూ ఇటీవల అలజడి సృష్టించే ప్రయత్నంలో భాగంగా భద్రతా దళాల చేతిలో దాదాపు 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కొందరు కరడుగట్టిన మావోయిస్టు దళనాయకులు ఉన్నట్టు సమాచారం. కేవలం నెల,రెండు నెలల సమయంలో ఇంత పెద్దఎత్తున సహచరులను, ఆయుధాలు, మందుగుండుసామాగ్రిని కోల్పోవడమంటే వారి యుద్ధం 'ప్రజాస్వామ్య యుగంలో' ఎంత నిరర్థకమో చెప్పకనే చెప్పినట్లయింది. మరోవైపు ఎందరో మావోలు అరెస్టుఅయ్యారు. మరెందరో లొంగిపోయారు. ఓవైపు ప్రధానిమోడీ. ఇది యుద్ధాల యుగం కాదని అంతర్జాతీయ వేదికలపై చాటుతున్నారు. ఆ పరిశీలనాత్మక మాటలకు ప్రపంచస్థాయి నాయకులు నిజమేనని ఆత్మపరిశీలన వైపు మొగ్గుచూపుతూ ఉద్రిక్తపరిస్థితులను సాధ్యమైనంత త్వరగా తరిమికొట్టి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని ఆశపడుతుండగా, ఇటు దండకారణ్యంలో మరికొన్ని చోట్ల సుదీర్ఘకాలం సాయుధ పోరాటానికి 'సై' అంటూ మావోలు ప్రకటనలు గుప్పించడం విషాదాల్లో కెల్ల విషాదంగాక ఏమవుతుంది?ఇంకెన్ని దశాబ్దాలుమావోలుఇలా గుడ్డిగాచీకట్లో ఆయుధాలు పేలుస్తారోకదా! ఆయుధాలుకాదు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కవచంలా మార్చుకుని సాధికారతను ప్రజలు సాధించేందుకు ఎవరు ప్రోత్సహిస్తారో ఈ ప్రజాస్వామ్యయుగంలో వారేధన్యులు.బిజెపి జాతీయ భావనతో సాంకేతికతతో నేషన్‌ఫస్ట్ అన్ననినాదంతో దేశ ప్రజలందరిని అక్కునచేర్చుకుంటున్న తీరుకుప్రపంచ ప్రజలు ఫిదా అవుతున్నారు.ఈవిషయంఇప్పటికే అనేకపర్యాయాలుఇంటా, బయటా రుజువైంది. ప్రశంసల వర్షంకురిసింది. ఆ పరంపరను కొనసాగించేందుకు, మరింత సాంద్రతతో ప్రజలకు సేవచేసేందుకు నూతనఎన్డీయేప్రభుత్వం సిద్ధమవుతోంది. ●

# లోక్‌సభలో 'సీనియర్ మోస్ట్' ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్6:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో అడుగుపెట్టి లక్షల మంది తరఫున తమ గళాన్ని వినిపించే అవకాశం కొందరికే దక్కుతుంది. ఈ క్రమంలోనే తమ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొంటూ దశాబ్దాల పాటు లోక్‌సభకు ఎన్నికవుతోన్న నాయకులు ఎందరో ఉన్నారు. ఇంద్రజిత్ గుప్తా, వాజ్‌పేయి, కమల్‌నాథ్ వంటి దిగ్గజ నేతల నుంచి మేనకాగాంధీ, సంతోష్‌కుమార్ గంగ్వార్ వంటి నేతలు దశాబ్దాల పాటు చట్టసభకు ప్రాతినిధ్యం వహించారు. ఈ నేపథ్యంలో 18వ లోక్‌సభలోనూ అడుగుపెడుతోన్న అత్యంత సీనియర్ల జాబితాను పరిశీలిస్తే బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్ లోక్‌సభలో అత్యంత సీనియర్ల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. 1996లో తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆయన వరుసగా ఎనిమిదిసార్లు ఎంపిగా విజయం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని టకమ్‌గఢ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన 2019 ప్రొటెం స్పీకర్‌గా చేశారు. దళిత నేతల్లో ఒకరిగా ఉన్నారు. మోడీ కేబినెట్‌లో కేంద్ర సామాజిక న్యాయమంత్రిగా వ్యవహరించారు. సురేష్ కొడికున్నిల్ కేరళలో కాంగ్రెస్ దిగ్గజ నేతల్లో ఒకరు. మావెలిక్కర పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్‌ఎల్‌బిలో పట్టా పొందిన ఆయన విద్యార్థి దశలోనే రాజకీయ ప్రవేశం చేశారు.

27 యేళ్ల వయసు లోనే 1989లో అదూర్ నుంచి పోటీ చేసి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత మవెలిక్కర నుంచి వరుసగా విజయం సాధిస్తున్నారు. తాజాగా ఎనిమిదోసారి గెలు పొందిన ఆయన 18వ లోక్‌సభలో అత్యంత సీనియర్లలో ఒకరిగా నిలిచారు. బిజెపి నేతలు పంకజ్ చౌధరి, జిగజినాగి రమేష్ చందప్పా, ఫాగన్ సింగ్, రాధామోహన్‌సింగ్, మనసుఖ్ భాయ్ దాంజీభాయ్‌తో పాటు డిఎంకె నేత టిఆర్‌బాలు లోక్‌సభకు ఏడుసార్లు ఎన్నికైన నేతల్లో ఉన్నారు. బిజెపి నేతలు ఇంద్రజిత్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్, తృణమూల్ కాంగ్రెస్ నేతసుదీప్ బందోపాధ్యాయులు ఆరోసారి విజయం సాధించారు. హైదరాబాద్ ఎంపి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా అయిదోసారి గెలుపొందారు. ఇంద్రజిత్ గుప్తా లోక్‌సభకు 11 సార్లు గెలుపొందిన రికార్డు ఇప్పటికీ చెరిగిపోలేదు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మొత్తం 10 సార్లు ఎంపిగా గెలుపొందారు. లోక్‌సభ స్పీకర్‌గా పని చేసిన సోమనాథ్ ఛటర్జీ పదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ దిగ్గజ నాయకుల్లో ఒకరిగా ఉన్న కమల్‌నాథ్ తన కంచుకోటగా ఉన్న ఛింద్వాడా నుంచి తొమ్మిదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. సమతాపార్టీ వ్యవస్థాపకుడు జార్జిఫెర్నాండెజ్ ఎనిమిదిసార్లు గెలుపొందిన వారిలో ఉన్నారు.



## ఉత్తరాఖండ్ పర్వతారోహకుల్లో తొమ్మిది మంది మృతి

**డెహ్రాడూన్, జూన్ 6:** ఉత్తరాఖండ్‌లో పర్వతారోహణకు వెళ్లిన కర్ణాటక వాసులు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. గతనెల 27వ తేదీ మొత్తం 22 మందితో ఉన్న బృందం 35 కిలోమీటర్ల మేర ఉత్తరకాశీలో ట్రెకింగ్‌కువెళ్లింది. హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ వారిని తీసుకెళ్లింది. ట్రెక్కింగ్ అనంతరం వారు తిరిగి బేస్‌క్యాంప్‌కు వస్తున్న తరుణంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులుచెందాయి. విపరీతంగా మంచుకురియడంతో వీరు పర్వతాల్లో చిక్కుకుపోయారు. కర్ణాటకనుంచి 18 మంది, ఒకరు మహారాష్ట్రనుంచి వచ్చినవారు ఈ పర్వత మార్గంలోనే ఉండిపోయారు. ముగ్గురు స్థానిక గైడ్‌ల సాయంతో వీరంతా పర్వతారోహణకు వెళ్లినట్లు తేలింది. స్థానికంగా అందుబాటులో ఉన్న హెలికాప్టర్ల సాయంతో గాలింపు జరిపారు. ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ ఉత్తరకాశీకి చేరి ట్రెక్కర్లను ఎయిర్‌లిఫ్ట్‌కోసం కృషిచేసింది. ఉత్తరకాశిలోని సహస్ర తాల్‌కు వీరు పర్వతారోహణకు వెళ్లారు. మొత్తం 22 మందిలో ఐదుగురుచనిపోగా మరో నలుగురుకూడా మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. మృతుల్లో ఆశా సుధాకర్, అనితా రంగప్ప, వెంకటేశ్ ప్రసాద్, వినాయక్ ముంగూర్‌వాడి, సుజాతా ముంగూర్‌వాడి, పద్మనాభ, కెపి, చిత్రా ప్రణీత్; సింధు వాకేలమ్, పద్మిని హెగ్గేలు ఉన్నారు. మొత్తం 18 మందితోపాటు నలుగురు స్థానిక గైడ్‌ల సాయంతో ఉత్తరకాశీలోని సహస్రతాల్ మాయాలి ట్రెక్కింగ్‌కోసం వీరంతా వెళ్లారు. 34 ఏళ్లనుంచి 71 ఏళ్లవయసువారు ఈ టీమ్‌లో ఉన్నారు. వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీనితో ట్రెక్కర్లు మార్గంలో చిక్కుకుపోయారని ఉత్తరకాశీ జిల్లాయంత్రాంగానికి తెలిపారు. మూడు ఐఎఎఫ్ హెలికాప్టర్లు గాలింపుకోసం వచ్చాయి.

కర్ణాటకప్రభుత్వం ఐఎఎస్ అధికారి విపుల్ బన్సాల్‌ను నోడల్ అధికారిగా నియమించి తక్షణ చర్యలకు ఆదేశించింది. రెవెన్యూ మంత్రి కృష్ణ బైరెగౌడ డెహ్రాడూన్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగు మృతదేహాలు ఉత్తరకాశీలో ఉన్నాయని, మరో నాలుగు ట్రెక్కింగ్‌రూటులో ఉన్నాయనిబైరెగౌడ తెలిపారు. బెంగళూరుకు వీరందరినీ తీసుకెళ్లే ఏర్పాట్లుచేసామన్నారు.

ప్రాణాపాయంనుంచి బయటపడి బిజాపూర్ గెస్ట్‌హౌస్‌లో ఉన్న ట్రెకర్లతో కూడా మాట్లాడామని వెనక్కి వచ్చే సమయంలోనే వాతావరణం మొత్తం అధ్వాన్నంగా మారిపోయిందని, అందువల్లనే ట్రెక్కింగ్‌రూటులో చిక్కుకుపోయామని వీరంతా మంత్రికి వివరించారు.



## రైలుతో సెల్ఫీకి యత్నం.. చూస్తుండగానే గాల్లో కలిసిన యువతి ప్రాణం!

**మెక్సికోసిటీ, జూన్ 6:** ఫొటోలు దిగడం సరదాకే అయినా.. ఒక్కోసారి ఆ సరదానే ఏమరుపాటులో ప్రాణాలు పోయేందుకు కారణం అవుతోంది. స్మార్ట్‌ఫోన్లు వచ్చాక సెల్ఫీల మోజుతో ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్లెందరినో చూస్తున్నాం. అలాంటి ఘటనలు చూశాక కూడా.. అత్యుత్సాహం ప్రదర్శించడం ఆపడం లేదు చాలమంది. తాజాగా.. మెక్సికోలో ఓ యువతి అంతా చూస్తుండగానే.. సెకన్ల వ్యవధిలో ప్రాణం పోగొట్టుకుంది. కెనడా నుంచి బయల్దేరి ఎంప్రెస్‌అనేరైలు.. సుదీర్ఘ ప్రయాణం తర్వాత మెక్సికో సిటీకి చేరుకుంటుంది. ఒక స్పెషల్ ఈవెంట్ నిర్వహణ కోసం ఈ రైలును నడిపిస్తున్నారు. దీనికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. అందుకే అది వెళ్లే దారిలో చాలామంది ఫొటోలు, సెల్ఫీలు, విడియోల కోసం ప్రయత్నిస్తుంటారు. సోమవారం రైలు వెళ్తున్న టైమ్‌లో హిడాల్గో వద్ద ఓయువతి పట్టాలకు అతి దగ్గరగా వెళ్లి మోకాళ్ల మీద కూర్చుని సెల్ఫీ కోసం యత్నించింది. అంతే..రైలు ఢీకొట్టడంతో స్పాట్‌లోనే ఆమె మృతి చెందింది. ఘటనపై రైలు యాత్రను నిర్వహిం చిన కెనడియన్ ఫసిపిక్ కానాస్‌సిటీ కంపెనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.

## కొత్త ప్రభుత్వంతో చర్చలకు త్వరలో అమెరికా ప్రతినిధి

**వాషింగ్టన్, జూన్ 6:** కొత్త ప్రభుత్వం సత్సంబంధాల కోసం అమెరికా ప్రయత్నాలను మొదలు పెట్టింది. తమ దేశ జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌ను భారత్ పంపాలని నిర్ణయిచింది. ఈ విషయాన్ని శ్వేతసౌధం ప్రకటించింది. ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఫోన్ చేసిన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చింది. 'బైడెన్ నేడు ప్రధాని మోడీకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా త్వరలో జాతీయ భద్రతా సలహాదారు న్యూఢిల్లీ పర్యటన ప్రస్తావనకు వచ్చింది. కొత్త ప్రభుత్వంతో భారత్–అమెరికా ప్రాధాన్యాలపై చర్చించనున్నారు. వీటిల్లో సాంకేతిక భాగస్వామ్యం, వ్యూహాత్మక బంధం, పరస్పర విశ్వాసం వంటి అంశాలు ఉండనున్నాయి' అని శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది.



అమెరికా ఎన్‌ఎస్‌ఎ పర్యటన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం జరిగిన కొన్ని రోజుల్లోనే ఈ పర్యటన చోటుచేసుకోనుంది. ఇక అమెరికాలోని కీలక నాయకులు కూడా ప్రధానికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు. సెనెట్ ఫారెన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ బెన్‌కార్డిన్ భారత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. 'ఎండలను లెక్కచేయకుండా భారత ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్య విధానాలపై ఉన్న గౌరవాన్ని చాటుకొన్నారు. రానున్న సంవత్సరాల్లో ప్రపంచాన్ని సుసంపన్నం చేసేందుకు భారత్–అమెరికా భాగస్వామ్యం మరింత బలపడుతుంది' అని పేర్కొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ప్రధాని మోడీకి అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా సహా పలు ప్రపంచ దేశాలు అభినందనలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలంతా భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వెల్లడించారు. 'విజయం సాధించిన ప్రధాని మోడీకి, ఎన్డీయే కూటమికి శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక ఎన్నికల్లో 65 కోట్ల మంది పాల్గొన్నారు.' అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. దీనికి ధన్యవాదాలు తెలియజేస్తే ప్రధాని కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. మోడీని అభినందించిన వారిలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఉక్రెయన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమాల్ దహాల్, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు, భూటాన్, మారిషస్, జమైకా ప్రధానలు ఉన్నారు.

## 'అగ్నిపథ్'ను సమీక్షించాలన్న నితీశ్ పార్టీ

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్నికల వేళ ఉత్తరాదిన బాగా చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోడీ సర్కార్ తీసుకొచ్చిన ఈ స్కీమ్‌పై అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల వేళ విపక్షాలు సైతం దీన్ని ప్రచార అస్త్రంగా వాడుకున్నాయి. ఇప్పుడు మూడోసారి టిడిపి, జెడియు మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న బిజెపి సర్కార్‌కు నితీశ్‌పార్టీ నుంచి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని ఆ పార్టీ సీనియర్ నేత కెసి త్యాగి పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని కెసి త్యాగి అన్నారు. ఈ స్కీమ్‌ను చాలామంది వ్యతిరేకించారని, ఎన్నికల్లోనూ దాని ప్రభావం పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో తాము ఘర్షణ పడాలనుకోవడం లేదని పేర్కొంటూనే ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించి విషయాన్ని ప్రస్తావించారు.

ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందని త్యాగి అన్నారు. దీంతోపాటు బీహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలను తెరపైకి తెస్తోంది. డిఫెన్స్ బిల్లును తగ్గించుకునేందుకు కేంద్రం 2022లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ అగ్నివీర్‌లుగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైన వారు నాలుగేళ్ల పాటు పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో 25 శాతం మంది మాత్రమే మరో 15 ఏళ్ల పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కీమ్ తీసుకొచ్చినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు



వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పాటు తెలుగురాష్ట్రాల్లోనూ తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఓ సందర్భంలో రాజ్‌నాథ్‌సింగ్ కూడా అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పథకంలో లోటుపాట్లుంటే సరిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

## ఇకపై అంతా కష్టకాలమే

### ఓటమిపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి

**కోల్‌కతా, జూన్6:** పశ్చిమబెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన బహరంపుర్ నియోజకవర్గానికి ఆయన పాతికేళ్లుగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కానీ, ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ నేత యూసఫ్ పఠాన్ చేతిలో 85 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఓటమిపై స్పందించిన అధిర్ తన రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై రాబోయే కాలమంతా నాకు కష్టకాలమే. తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటానని అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే రాజకీయాల్లో తప్ప మరే ఇతర విషయాల్లో నాకు నైపుణ్యాలు లేవు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతో పోరాటం చేశా. కానీ, నా కుటుంబ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆదాయ వనరులను ఏర్పాటుచేసుకోలేదు. రాబోయే రోజుల్లో వచ్చే కష్టాలను ఎలా అధిగమించాలో తెలియడం లేదు అని అధిర్ మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో కీలక నేతగా వ్యవహ



రించిన అధిర్ ఓటమి అనంతరం అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి వస్తోంది. దీనిపై ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రాంతంలో నాకు సొంత స్థలం కూడా లేదు. ప్రస్తుతం నా కూతురు చదువు కొనసాగిస్తోంది. ఈ ప్రాంతంలోనే మరో ప్రత్యామ్నాయాన్ని వెతుక్కోవాల్సి ఉంది అని అన్నారు. ఎంపిగా వ్యవహరిస్తున్న సమయంలో తాను ఆ పదవిని వదులుకోవాలని నిర్ణయించుకున్నట్లు అధిర్ తెలిపారు. నాడు పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కోరిక మేరకే కొనసాగించానని అన్నారు. ఓటమి తర్వాత కాంగ్రెస్ నాయకుల నుంచి ఇప్పటివరకు తనకు కనీసం ఫోన్ కూడా రాలేదని పేర్కొన్నారు.



## గాజా స్కూల్‌పై దాడి: 35 మంది మృతి

**గాజా, జూన్ 6:** గాజాలో దారుణం జరిగింది ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. సెంట్రల్ గాజాలో ఉన్నయూఎన్ సంబంధిత స్కూల్‌పై జరిగిన అటాక్‌లో 35 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నుసేరత్ శరణార్థి క్యాంపులో ఉన్న స్కూల్ టాప్ పై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు రెండు మిస్సైళ్లతో అటాక్ చేశాయి. స్కూల్ కాంపౌండ్‌లో ఉన్న హమాస్ కేంద్రపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొంది. ఇజ్రాయెల్ హీనమైన నేరాలకు పాల్పడుతున్నట్లు హమాస్ మీడియా పేర్కొంది. దాడిలో గాయపడ్డవారిని అంబులెన్స్‌లో రెస్క్యూ బృందాలు తరలిస్తున్నాయి. క్లాస్‌రూమ్‌లు ధ్వంసం అయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి.

## కర్ణాటకలో మంత్రి నాగేంద్ర రాజీనామా

**బెంగళూరు, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల కేసులో మంత్రి బి.నాగేంద్ర గురువారం మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు విధాన సౌధలో జరిగిన విలేకరుల సమావేశంలో తన రాజీనామాగురించి నాగేంద్రప్రకటించారు. సర్కార్‌కు చెడ్డ పేరు రాకుండా తాను స్వయం ప్రేరణతో మంత్రి పదవికి రాజీనామా ఇస్తూ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తనకు అక్రమాలకు సంబంధం లేదన్నారు. వీటిపై సిట్ విచారణ జరుగుతుంది. నాపై వచ్చిన ఆరోపణలు రుజువు కాకపోతే మళ్ళీ మంత్రిగా వస్తానని చెప్పారు. రాజీనామా లేఖను సిఎంకు సమర్పిస్తానని చెప్పారు. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలోనే మంత్రి రాజీనామాతో తొలి వికెట్ పతనమైంది.

## చెక్‌రిపబ్లిక్‌లో రైలుప్రమాదం



### నలుగురు మృతి, 27 మందికి తీవ్ర గాయాలు

**ప్రాగ్వే,జూన్ 6:** ప్యాసింజర్‌రైలు గూడ్స్‌రైలును ఢీకొనడంతో కనీసం నలుగురు మృతిచెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. చెక్ రిపబ్లిక్‌లో జరిగిన ఈ సంఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అంతర్గత వ్యవహారాల మంత్రి విట్ రకుసాన్ మాట్లాడుతూ పార్డుబైస్ నగరంలో ఈ ప్రమాదంజరిగిందని, హైస్పీడ్ ప్యాసింజర్‌రైలు ప్రైవేటుసంస్థ రెగియో జెట్ కంపెనీకి చెందినదని తెలిపారు. అయితే ప్రమాదంలో బాధితులు ఎవ్వరికీ ప్రాణాపాయం లేదని, అందరూ కోలుకుంటున్నట్లుతెలిపారు. మొత్తం 380 మంది ప్యాసింజర్లు రైలులో ప్రయాణిస్తున్నారని, రైలు ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా తూర్పు స్లోవేకియాలోని కోసైస్ నగరానికి వెళుతున్నట్లు మంత్రి వివరించారు. ఈప్రమాదంలో ఇద్దరు ఉక్రెయిన్‌మహిళలు మృతిచెందారని ఆదేశ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. రెండురైళ్ల డ్రైవర్లు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. రవాణా మంత్రి మార్టిన్ కుప్కా మాట్లాడుతూ ప్రధాన ట్రాక్ ప్రాగ్వేనుంచి దేశంలోని తూర్పుప్రాంతానికి వెళ్లేట్రాక్‌ను మూసివేసామని, విచారణ పూర్తి అయ్యేంతవరకూ మూసివేస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది గంటల తర్వాత పాక్షికంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈరూటులో ప్రయాణీకులు వెళ్లకపోవడమే మంచిదని తెలిపారు.

రైలు ప్రమాదం జరిగిన పార్డుబైస్ కారిడార్ చెక్ రిపబ్లిక్‌కు ఎంతో కీలకమైనది. ప్రైవేటు రైలు కంపెనీ అధినేత రదిమ్ జాంకురా మాట్లాడుతూ రెగియోజెట్‌కంపెనీ మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రధాని పీటర్ ఫియాలా ఈ ప్రమాదం ఒక పెద్ద విషాదమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## కంగనాను చాచికొట్టిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్

**న్యూఢిల్లీ, జూన్ 6:** హిమాచల్‌లోని మండినుంచి కొత్తగా ఎన్నికైన బాలివుడ్‌నటి ఎంపి కంగనారనౌత్‌కు చేదు అనుభవం ఎదురయింది. చండీఘర్ ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కేందుకు వెళుతున్న సమయంలోనే ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ కానిస్టేబుల్ ఆమెను చాచి చెంపదెబ్బకొట్టింది. రైతులను అగౌరవ పరిచిందన్న అక్కసుతో ఆమె ఈ చర్యకు పాల్పడినట్లు తేలింది.

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఛండీఘర్ ఎయిర్‌పోర్టుకు భద్రతా వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. కాగా కంగనపై దాడిచేసింది కుల్వీందర్‌కౌర్ అని గుర్తించారు. రైతులను కంగనా రనౌత్ అగౌరవ పరిచారని, 15 నెలల పాటు సుదీర్ఘ నిరసన తెలిపితమకు వ్యతిరేకంగా వచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టభద్దత కల్పించాలనిచేసిన సుదీర్ఘనిరసనను విమర్శించిందని రైతులను అగౌరవ పరిచినందుకే తానీ చర్యకు పాల్పడినట్లు కానిస్టేబుల్ కుల్వీందర్‌కౌర్ వెల్లడించింది.

సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ఈ సంఘటనను నమోదు చేసుకున్నామని, కానిస్టేబుల్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. కాగా కంగనా అనుయాయులు కూడా అక్కడి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై కంగనా ఢిల్లీకి చేరుకున్న తర్వాత మీడియా చుట్టుముట్టి ప్రశ్నించినా ఆమె స్పందించలేదు. అయితే ఆమె ఇన్‌స్టాలో మాత్రం ఒక పోస్టుపెట్టారు. పార్లమెంటుకు వెళుతున్న క్రమంలో..మండికీ పార్లమెంటు సభ్యురాలు అని శీర్షికతో పోస్టుచేసారు. అంతేకాకుండా ఒక విడియో విడుదలచేస్తూ తాను సేఫ్‌గానే ఉన్నానని, అయితే పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతుండటం తనకు ఆందోళన కలిగించిందన్నారు. సెక్యూరిటీ చెక్‌ఇన్‌లో ఈసంఘటన జరిగిందని, మహిళాగార్డు తాను అటుగా వెళుతున్న సమయం చూసి హటాత్తుగా వచ్చి తనను కొట్టిందని తెలిపారు. నన్ను ఎందుకు కొట్టావనిప్రశ్నించానని, అందుకు బదులుగా తాను రైతులను గౌరవిస్తానని, మీరు కించపరిచారని చెప్పిందని కంగనా తన విడియోలో వెల్లడించారు.

తానురైతులకు సంపూర్ణ మద్దతిస్తానని, అయితే పంజాబ్‌లో పెరుగుతున్న ఉగ్రవాదమే ఆందోళనకరంగా మారుతున్నదని ఆమె అన్నారు. చండీఘర్‌మీదుగా మండికి వెళుతున్న సమయంలో రైతులు ఆమె కాన్వాయ్‌ను అడ్డుకున్నారు.

ఈ తరుణంలోనే ఆమె మీడియాకు స్పందిస్తూ వారు రైతులు కాదని, వారంతా ఉగ్ర వాదులని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపైనే ఇపుడు కానిస్టేబుల్ కుల్వీందర్ సింగ్‌కౌర్ ఆమెను చాచికొట్టిందని ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.

## లంచాలకూ ఇఎంఐలు!

**గాంధీనగర్, జూన్6:** గుజరాత్‌లో లంచావతారులైన కొందరు అధికారులు తమ జాలి గుండెను చూపిస్తున్నారు. బాధితులకు లంచం భారంగా మారుతుందని దయ చూపించి ఆ మొత్తాలను ఇఎంఐల రూపంలో స్వీకరిస్తున్నారట. ఈ విషయాన్ని సాక్షాత్తూ గుజరాత్ యాంటీ కరెప్షన్ బ్యూరో డిజిపి షంషేర్‌సింగ్ వెల్లడించారు. చాలా మంది బాధితులు తొలి ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించిన తర్వాత తమ వద్దకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు కేసులను ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక సిఐడి క్రైమ్ ఇన్‌స్పెక్టర్ దొంగ సొత్తు స్వాధీనం కేసులో బాధితుడి వద్ద నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీనిని ఇన్‌స్టాల్ మెంట్లుగా విభజించి నెలకు రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఈ నెల మొదట్లో గుజరాత్ నీటి సరఫరా విభాగంలో బోర్డులో ద్వితీయ శ్రేణి అధికారి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1.2 లక్షల లంచం డిమాండ్ చేశారు. దానిని నెలకు రూ.30 వేలు చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్లుగా చెల్లించాల్సిందిగా సూచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ యేడాది మార్చిలో ఎస్‌జిఎస్‌టి బోగస్ బిల్లింగ్ స్కామ్‌లో అధికారులు నిందితుడి నుంచి రూ.21 లక్షల లంచాన్ని డిమాండ్ చేశారు. దీనిని నెలకు



రూ.2 లక్షల చొప్పున 10 వాయిదాలు రూ.లక్ష ఒక వాయిదాలో ఇవ్వాలని కోరారు. ఈ యేడాది ఏప్రిల్ 4వ తేదీన సూరత్‌లోని ఒక ఉపసర్పంచ్, తాలూకా మెంబర్ గ్రామంలోని రైతుల నుంచి రూ.85 వేలు డిమాండ్ చేశారు. గ్రామీణుల ఆర్థిక పరిస్థితి చూసి ఆ మొత్తాన్ని మూడు ఇఎంఐలుగా చెల్లించాలని కోరారు. మరో కేసులో నలుగురు సైబర్ పోలీసులు రూ.10 లక్షల లంచాన్ని నాలుగు ఇఎంఐల్లో అడిగినట్లు ఎసిబి డిజిపి వెల్లడించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఇటువంటి విధానాల్లో లంచాలు స్వీకరించడం పెరిగిపోయిందని డిజిపి తెలిపారు. ఈ బాధితుల్లో వివిధ కేసుల్లో నిందితులు ఉండటంతో వారు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయలేకపోతున్నారని చెప్పారు.

## అంతరిక్షంలో వెయ్యిరోజులు..

### రష్యా వ్యోమి ఓలెగ్ రికార్డు!



**మాస్కో, జూన్ 6:** అంతరిక్షంలో వెయ్యిరోజుల పాటు గడిపిన ఓ రష్యా వ్యోమగాని కొత్త రికార్డు సృష్టించారు. ఒలెగ్ కానోనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. ఒలెగ్ కొనొనెన్కో (59) 2008 నుంచి ఐదు సార్లు అంతర్జాతీయ కేంద్రానికి ప్రయాణించారు. జూన్ 4వ నాటికి ఆయన వెయ్యిరోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్నవ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కొస్మోస్ ప్రకటించింది. గత ఏడాది సెప్టెంబర్ 15 నుంచి ఆయన అక్కడే ఉంటున్నాడు. సెప్టెంబర్ 23 వరకు ఐఎస్ఎస్‌లోనే ఉంటారు. అప్పటికిఆయన 1,110 రోజులు రోదసి గడిపినట్లవుతుంది.

07-6p6exHMNWJQE.qxdo/p:07-6p6exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





జగ్గయ్యపేట నుండి ఆత్మీయ మిత్రబృందంతో కలిసి తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రానికి పాదయాత్రచేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట అసెంబ్లీ విజేత శ్రీరాం రాజగోపాల్ సతీమణి శ్రీరాం శ్రీదేవి

# కూటమి దిగ్విజయంతో తిరుమలగిరికి పాదయాత్ర చేసిన మహిళలు

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి దిగ్విజయ యాత్ర చేసిన సందర్భంగా తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రానికి జగ్గయ్యపేట నుండి మహిళలు గురువారం ఉదయం పాదయాత్రచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ విజేత టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ), శ్రీరాం ధనుంజయ సతీమణి శ్రీవల్లి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు, పార్టీ కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులు పది కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రబాబు నాయుడు, రాజగోపాల్ పేరుతో స్వామివారికి అర్చన నిర్వహించారు. విజయవాడ ఎంపిగా కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట అసెంబ్లీ నుండి రాజగోపాల్‌ను విజేతలుగా నిలిపిన నియోజకవర్గ ప్రజలకు వీరు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆనందంతో రఘురామ్‌ను ఆలింగనం చేసుకున్న లోకేష్

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలుసుకున్న సందర్భంలో జిల్లా అంతా స్వీప్ చేయటంపట్ల లోకేష్ ఆనందం వ్యక్తంచేస్తూ ఆత్మీయ ఆలింగనంతో తన సంతోషాన్ని వ్యక్తపర్చారు. గురువారం ఉండవల్లి నివాసంలో లోకేష్‌ను రఘురామ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్న సందర్భంలో పుష్పగుచ్ఛాన్ని రఘురామ్ అందజేస్తుండగా ముందుగా తానే నమస్కరిస్తూ అద్భుతమైన విజయాన్ని జిల్లా నుండి అందించారు అంటూ హగ్ ఇచ్చారు. లోకేష్ మంగళగిరి నుండి అత్యధిక మెజార్టీతో గెలవటంపట్ల అభినందిస్తూ రఘురామ్ ఆశీస్సులందించారు. భవిష్యత్‌లో తండ్రికి మించిన తనయుడిగా ఎదగాలని రఘురామ్ ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న చంద్రబాబు నాయుడును రఘురామ్ కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# డిప్యుటేషన్‌పై వచ్చిన ఐఎఎస్ అధికారుల పట్ల ప్రభుత్వ కీలక నిర్ణయం

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి డిప్యుటేషన్ పై వచ్చిన ఐఏఎస్ అధికారుల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానున్న నేపథ్యంలో డెప్యుటేషన్ పై వచ్చిన అధికారులపై కీలక ఆదేశాలు ఇచ్చింది. కాగా తమను రిలీవ్ చేయాలంటూ డెప్యుటేషన్ పై వచ్చిన పలువురు అధికారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఏపీ నుంచి రిలీవ్ చేయాల్సిందిగా గనుల శాఖ ఎండీ వీజీ వెంకటరెడ్డి సీఎస్‌కు దరఖాస్తు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి కూడా తనను తక్షణం బాధ్యతల నుంచి రిలీవ్ చేయాల్సిందుగా విన్నవించారు. మరోవైపు తన మాతృ శాఖకు రిలీవ్ చేయాల్సిందిగా ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసురెడ్డి సీఎస్ ను కోరారు. వీరితో పాటు ఏపీ నుంచి రిలీవ్ చేయాల్సిందిగా దరఖాస్తులు చేసుకున్న వారిలో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎండీ మధుసూధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ చిలకల రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. గతంలో డెప్యూటేషన్‌పై వచ్చిన అధికారులపై టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. ఈ క్రమంలో వారు రిలీవ్ చేయాల్సిందిగా సీఎస్ ను కోరుతున్నారు. తెలంగాణకు వెళ్లేందుకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. రావత్ తో పాటు తెలంగాణకు వెళ్లేందుకు మరికొందరు కీలక శాఖల అధికారులు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం ఉన్నతాధికారులకెవరికీ సెలవులివ్వొద్దని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఇప్పటికే తన సెలవు ప్రతిపాదనను సీఐడీ చీఫ్ సంజయ్ తన నిర్ణయం మార్చుకున్నారు.



శుక్రవారం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేత అచ్చెన్నాయుడు

# చంద్రబాబుకు అభినందనల వెల్లువ

**- అధినేతను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిలు, ఎమ్మెల్యేలు**

**అమరావతి, జూన్6, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు సీనియర్ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎంపి, ఎమ్మెల్యేలను ఈసందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఫలితాలు వెలువడిన అనంతరం రెండో రోజు కూడ నేతలు, కార్యకర్తల రాకతో చంద్రబాబు నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసుల భద్రత

**విజయవాడ.జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఏపీ ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కీలక దస్త్రాలను కొందరు ధ్వంసం చేస్తారని నిఘా వర్గాల సమాచారం రావడంతో భద్రతను పెంచారు. ముఖ్యమైన దస్త్రాలు, డేటా ఎవరూ బయటకు తీసుకెళ్లకుండా పహరా కాస్తున్నారు.. మూడు, నాలుగు ఫ్లోర్లలో 24 గంటల పాటు నిఘా పెట్టారు. కార్యాలయంలోకి వచ్చి , వెళ్లే సిబ్బందిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. కార్యాలయంలోకి బయటి వారు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయాన్ని సౌత్ జోన్ ఏసీపీ రతన్ రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ తేజేశ్వరరావు సందర్శించారు. ఏపీ ఎస్ఎఫ్ఎల్ ఎండీ ఎం.మధుసూదనరెడ్డి, ఫైనాన్స్, పరిపాలనశాఖలోని ఉన్నతాధికారుతలో వారు సమావేశమయ్యారు.

ఎట్టి పరిస్థితుల్లో ఫైళ్లు బయటకు వెళ్లేందుకు వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఫైల్స్ డేటాను తొలగించొద్దని చెప్పారు. దస్త్రాలను జాగ్రత్తగా భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయంలో ఫైబర్‌నెట్ ప్రభుత్వ ప్రచారంలో కీలకంగా వ్యవహరించింది.



# రెండోసారి ఒకే ఇంట్లో మూడు పదవులు

**సదుం,జూన్6ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రబంజనం వీస్తుంటే చిత్తూరు జిల్లాలో మాత్రం ఒక ఇంట్లోరెండోసారి మూడుపదవులు వరించాయి. అది కూడా రెండోసారి. 2019 ఎన్నికలలో పుంగనూరు శాసనసభ్యుడిగా యర్రాతివారిపల్లెకు చెందిన పెద్దిరెడ్డి లక్ష్మిరెడ్డి, పద్మావతమ్మల పెద్ద కుమారుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తంబళ్లపల్లె శాసనసభ్యులుగా ఎన్నికైనారు. అదేవిదంగా రాజంపేట పార్లమెంటు సభ్యుడుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి వెంకట మిదున్‌రెడ్డి మూడోసారి ఎంపీగా గెలిచారు. వీరు ముగ్గురు గత 2019 ఎన్నికలలో పోటీ చేసి గెలవగా ఈసారి మళ్లీ ముగ్గురు అదే నియోజకవర్గాల నుంచి నిలబడి గెలుపొందారు. మిధున్‌రెడ్డి ఏకంగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఈఎన్నికలలో ఓడించగా, గతంలో అప్పటి కేంద్ర మంత్రి రాష్ట్ర బీజేపీ చీఫ్ పురందరేశ్వరిని ఓడించారు.ఏది ఏమైనా వైకాపా వచ్చి ఉంటే మాత్రం వీరికి మళ్లీ మంత్రి పదవులు వచ్చి ఉండేవి. ప్రస్తుతం ప్రతిపక్షంలో కూర్చోవలసి వస్తుంది.

# వెంటనే బిసి కుల జనగణన జరపాలి

**బిసి చైతన్య సమితి జాతీయాధ్యక్షుడు బిసి రమణ**



**విజయవాడ, జూన్ 6, ప్రభాత'వార్త' :** తెలుగు రాష్ట్రాల్లో బిసిల సమగ్రాభివృద్ధి కోసం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వాలు వెంటనే బిసి కుల జనగణన జరిపి బిసిలు అభివృద్ధికి పాటు పడాలని బిసి చైతన్య సమితి జాతీయాధ్యక్షులు బిసి రమణ అన్నారు. గురువారం విజయవాడలో జరిగిన సమితి సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జనాభాలో సగబాగమున్న బిసిలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ శాతాన్ని, పెంచి ఎబిసిడి వర్గీకరణ చేసి ఎన్నికలు జరపాలన్నారు. ఏపిలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. బిసిలకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ సమావేశంలో జాతీయ బిసి చైతన్య సమితి జాతీయ కార్యదర్శిగా కోలా ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శిగా గుంటూరు ఈశ్వరయ్య, విజయవాడ నగర ప్రదాన కార్యదర్శిగా శివాజి లకు నియామక పత్రాలనందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు బయ్య వెంకట నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు ఎలివేటి కృష్ణవేణి, గుంటూరు జిల్లాధ్యక్షులు దుర్గారావు, బిసి నేతలు రమేష్, ఏపి రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరి, యువత పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో భారీ వర్షం

**ప్రభాతవార్త: నరసాపురం:** ఏలూరు,పశ్చిమ జిల్లాల్లో గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. ఏలూరు జిల్లాలో అధికంగా పలుచోట్ల వర్షపాతం నమోదు అయ్యింది. నరసాపురంలో 80మి.మీ వర్షపాతం నమోదు కాగా నూజివీడు డివిజన్లో పలు మండలాల్లో 10 సెంటీ మీటర్లు దాటి వర్షం నమోదు అయ్యింది. ముదినేపల్లిలో 13 సెంటిమీటర్లు మండవల్లిలో 11 సెంటిమీటర్లు,ముసునూరు మండలాల్లో 10సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిం ది. వర్షం కారణంగా డెల్టాలో వరి నారుమడులు పోసుకోవడానికి ఈ వర్షాలు ఎంతో ఉపయో గపడతాయి. గురువారం కూడా సాధారణ స్థాయి నుండి భారీ వర్షాలు నమోదు అయ్యాం.

# దుర్గమ్మ ఆలయంలో దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకులు శ్రీ స్వామివారికి పూజలనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- వృద్ధులు, దివ్యాంగులకు లిఫ్ట్ సౌకర్యం:** దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే వృద్దులు, దివ్యాంగుల సౌకర్యార్థం ఆలయంలోని చిన్నరాజగోపురం వద్ద లిఫ్ట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు గురువారం ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఆయన ఆలయ ప్రాంగణంలో పర్యటించి తగిన ఏర్పాట్లు ఎలా చేయాలనే అంశంపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి ఈ సౌకర్యాన్ని వెంటనే అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**- దుర్గమ్మ సేవలో శ్రీ భువనేశ్వరి పీఠం ఉత్తరాధిపతి:** దుర్గమ్మను గురువారం గన్నవరంలోని శ్రీ భువనేశ్వరి పీఠం ఉత్తరాధిపతి శ్రీ కమలానంద భారతీ స్వామిజి దర్శించుకున్నారు. దుర్గమ్మనుదర్శించుకోటానికి ఆలయానికి వచ్చిన ఆయనకు ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతోస్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ స్వామీజికి ప్రసాదం, చిత్రపటం అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు. అనంతరం స్వామిజి అనుగ్రహభాషణం **చేశారు.**

**- భక్తిరసం వెదజల్లిన నృత్యనీరాజనం :** దుర్గమ్మను ఆరాధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా గురువారం దుర్గమ్మ ఆలయంలో శ్రీ శారదా కళాక్షేత్ర కు చెందిన ఆర్‌వీఎస్‌ఎస్‌వి సోమయాజులు నేతృత్వంలో శిష్యబృందం భజమానస, శివోహం, ఒకపరి ఒక పరి, కృష్ణశబ్దం, అయిగిరినందిని, అఖిలాండేశ్వరి, మహిషాసుర మర్దని, పలుకేబంగారుమాయెనా, రామయణశబ్దం వంటి కీర్తనలకనుగుణంగా నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# చంద్రబాబును కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జగ్గంపేట గండేపల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందుకున్న టిడిపి అధినేత చంద్రబాబుకు ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించిన కూటమి విజయం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కష్టం ఎంతో ఉందని ఒక నియంతపై పోరాడి గెలిచిన వ్యక్తులని ఈ రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు ఎదురుచూస్తున్నారని నవీన్ తెలిపారు. అనంతరం తన తండ్రి జ్యోతుల నెహ్రూ విజయం కోసం కష్టపడి పనిచేసిన నవీన్‌ను చంద్రబాబు అభినందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, ఎంపిలు



**అమరావతి, జూన్6, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు ఇద్దరూ పరస్పరం అభినందించుకున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, పార్టీ ముఖ్యనాయకులు లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీతో చరిత్రను తిరగరాసినందుకు ఎమ్మెల్యేలను, ఎంపిలను, పార్టీ నాయకులు, కార్యకర్తలను లోకేష్ అభినందించారు.

# కోటాలో మరో నీట్ విద్యార్థి ఆత్మహత్య




**కోటా(రాజస్థాన్), జూన్ 6:** కోటాలో మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రానురాను రాజస్థాన్‌లోని కోట ఆత్మహత్యల హబ్‌గా మారిపోతోంది. ఇప్పటి వరకూ 25 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు అక్కడి ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. ఒక భవనం నుంచి దూకి నీట్ యుజి పరీక్ష కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థి మరణించినట్లు తేలింది. నీట్ యుపి ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 18 యేళ్ల మధ్యప్రదేశ్‌లోని రేవాకు చెందిన విద్యార్థి కోటాలో కోచింగ్ తీసుకునేందుకు వచ్చి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ యే డాదిలో ఇది 11వ ఆత్మహత్యగా పోలీసులు చెపుతున్నారు. గత ఏడాది సుమారు 26 మందికిపైగా ఇలాగే విద్యార్థులు ఆత్మహత్యలుచేసుకున్నట్లు తేలింది. మృతుడు బగీషా తివారిగా గుర్తించారు. తన తల్లిసోదరుడితో కలిసి నివసిస్తున్నాడు. కోటాలోని జవ హార్‌నగర్‌లో తాను నివసిస్తున్న భవనం పై అంతస్తునుంచే దూకి చనిపోయినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. మృతదేహాన్ని పోలీసులు మహారావ్ భీమ్‌సింగ్ ఆసుపత్రికి తరలించారు. తండ్రి కోటాకు రాగానే పోస్టు మార్టం నిర్వహిస్తారని పోలీసులు తెలిపారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడు జాతీయ స్థాయిలో జరిగే అండం గ్రాడ్యుయేట్ ప్రవేశపరీక్షకు హాజరయ్యేం దుకు కోటలోని ఒక కోచింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్నట్లు నిర్ధారించారు.

# కోడ్‌తో నిలిచిన 'ప్రజావాణి' నేటి నుంచి ప్రారంభం

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 6, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం నేటి నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేసిన విషయం విదితమే. కోడ్ ముగిసిన నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణిలో అందించి వారి సమస్యలు పరిష్కరించుకునే వీలుంది. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి వాటిని ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలియజేసారు.

# ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం చైర్మన్ అరెస్ట్

**కర్ణాటక నిధుల మళ్లింపు కేసులో పురోగతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** కర్ణాటక నిధుల మళ్లింపు కేసులో కీలక పురోగతి లభించింది. హైదరాబాద్‌కు చెందిన ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం చైర్మన్ సత్య నారాయణను సిట్ అరెస్ట్ చేసింది. బెంగళూరులోని మహర్షి వాల్మీకి అభివృద్ధి మండలి నిధుల మళ్లింపులో సిట్ విచారణ నిర్వహిస్తోంది. 127 కోట్ల రూపాయల నిధుల మళ్లింపు కేసులో సిట్ విచారణ నిర్వహిస్తోంది. మహర్షి వాల్మీకి నిధులని ఫస్ట్ క్రెడిట్ సహకార సంస్థకు కర్ణాటక అధికారులు బదిలీ చేశారు.

# డ్రగ్స్ కేసులో నటి హేమకు 14 వరకు రిమాండ్ పొడిగింపు

**బెంగళూరు, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న ఆరోపణలపై నటి హేమకు మరోవారం రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ అనేకల్ జెఎఫ్ఎంసి కోర్టు గురువారం ఆదేశించింది. ఈ కేసులో హేమను బెంగళూరు సిసిబి పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరింత విచారణ కోసం పోలీసు కస్టడీ పొడిగింపు ఇవ్వాలని కోరటంతో ఆమెను ఈ నెల 14 వరకూ రిమాండ్ పొడిగించారు.

# రాష్ట్రమంతా వానలు

## పిడుగుపాటుకు ఐదుగురి మృతి.. నేడు, రేపు కూడా వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో ఒక్కసారిగా మారిన వాతావరణంతో వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు గురై ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో ముగ్గురు యుక్త వయస్కులు కాగా, ఒకరు 13 సంవత్సరాల బాలుడు,మరొకరు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి. నిర్మల్ జిల్లాలో ఇద్దరి పట్ల వాతావరణం మృత్యుపాశంగా మారింది. జిల్లాలోని దిలవార్‌పూర్ మండలంలో కాల్వ గ్రామానికి చెందిన ప్రవీణ్(26) అనే రైతు గురువారం మధ్యాహ్నం వ్యవసాయానికి వెళ్లారు. అదే సమయంలో అక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. ఈ క్రమంలో ప్రవీణ్ ప్యాంట్ జేబులో మొబైల్ ఫోన్ పెట్టుకుని విత్తనాలు చల్లుతుండగా ఒక్కసారిగా పిడుగుపాటుకు గురై పంటపొలంలోనే కుప్పకూలిపోయాడు.

వెంటనే అక్కడున్న స్థానిక రైతులు ఇది గమనించి అతన్ని నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్యాంట్ జేబులో సెల్‌ఫోన్ ఉండటం వల్లే పిడుగుపాటుకు గురయ్యారని స్థానికులు అనుమానిస్తున్నారు. అదే సమయంలో ఆ జిల్లాలోని పిడుగుపాటుకు ఓ బాలుడు దుర్మరణం చెందాడు. తానుర్ మండలం ఎల్వత్ గ్రామంలో 13 సంవత్సరాల ఓ బాలుడు మేకలను తీసుకొస్తుండగా పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. దీంతో నిర్మల్ జిల్లాలోని విషాద చాయలు అలుముకున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో విషాదం చోటుచేసుకుంది. సీతానగరంలో పిడుగుపాటుకు బాలుడు మృత్యువాత పడ్డారు. మేకల విజయ్ సావిత్రి దంపతులకు ఇద్దరు కుమారులు,చిన్న కుమారుడు సంతోష్ భద్రాచలం వికలాంగుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు.వేసవి సెలవులకు ఇంటి వద్ద ఉంటున్న సంతోష్ సాయంత్రం వేళ గ్రామ శివారులోని మామిడి చెట్టు వద్దకు ముగ్గురు మిత్రులతో కలిసి వెళ్లాడు. ఈ క్రమంలో ఉరుములు,మెరుపులతో కూడిన తేలికపాటి వర్షంతో పాటు చెట్టుపై పిడుగు పడింది. చెట్టు కింద ఉన్న సంతోష్ అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరు పిల్లలు స్పృహ తప్పి పడిపోయారు. గత సంవత్సరంలో అనారోగ్యంతో తండ్రి,ఇప్పుడు పిడుగుపాటుకు కుమారుడు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అటు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలో అడవిలో కట్టెలు కొడుతుండగా పిడుగుపాటుకు గురై ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉరిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతారణ కేంద్రం వెల్లడించింది. గురువారం కొన్ని జిల్లాలో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు భారీగానే పడ్డాయి. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం,శనివారం కూడా అదే పరిస్థితి ఉంటుందుని వాతావరణ కేంద్రం డైరెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# బటర్‌ఫ్లై వెంచర్‌లో ఇద్దరు యువకుల దారుణహత్య

**కడ్తాల్, జూన్ 6, ప్రభాతవార్త :** కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బటర్‌ఫ్లై సిటీలోని ఓ విల్లాస లో బుధవారం రాత్రి ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. దీనికి సంబంధించి కడ్తాల సిఐ శివప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గోవిందాయపల్లి గ్రామానికి చెందిన శేషగిరి శివ (27), గుండెమోని శివ (25)లను కత్తితో పొడిచి అతి దారుణంగా హత్య చేశారు. సంఘటనకు సంబంధించి మృతుడు శివ అన్న కరుణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని సందర్శించి నట్లు ఆయన పేర్కొన్నారు. బటర్‌ఫ్లై సిటీ వెంచర్ విల్లా నంబర్ 3/4,5లో అదే గ్రామానికి చెందిన జలకం రవి, ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె రాజుగౌడ్ మరి కొంతమంది కలిసి అద్దెకు తీసుకున్న విల్లాలో ఇద్దరిని చంపి రక్తపు మడుగులో పడవేసి వెళ్లి నట్లు వచ్చిన సమా చారం మేరకు గుండమోని శివ అన్న కరుణాకర్, కుటుంబ సభ్యులు వెళ్లి చూసి రక్తం మడుగులో విల్లాలో ఉన్న వారిని గుర్తించి పిఎస్‌కు వచ్చి కరుణాకర్ దరఖాస్తు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన సంక్షేమం ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ కేంద్రం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ట్రైకార్ పథకం కింద మహిళా సంఘాలకు దీన్ని అప్పగించనున్నారు. ఇందుకు గాను 30 లక్షల రూపాయల వ్యయంతో నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూరులో అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయనున్నారు. మన్ననూరులోని చెంచు సమాఖ్య భవనంలో ఈ శానిటరీ నాప్‌కిన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 7 జూన్, 2024




## నియోజకవర్గ ప్రజానీకానికి నమస్కరిస్తున్నా..



**- దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా సోదరులకు అతి తక్కువ కాలంలో కుటుంబ సభ్యులుగా ఆదరించిన దక్షిణ నియోజక వర్గం ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నా మీద అత్యంత నమ్మకంతో రాష్ట్ర చరిత్రలో ఇంతటి ఘన విజయం చేకూర్చినందుకు నియోజకవర్గ ప్రజలకు - మిగతా 8లో

## 101 చీరలతో నూకాంబికకు అలంకరణ



10లో

## కూటమి గెలుపునకు పీవీఎన్ మాధవ్ కృషి

- అభినందనలు తెలిపిన బీజేపీ శ్రేణులు



8లో



మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండారు సత్యనారాయణ మూర్తి గురువారం అమరావతిలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం

## అమాత్యులు ఎవరయ్యేనో?

జిల్లాకు మూడు మంత్రి పదవులకు ఛాన్స్.. రేసులో అయ్యన్న, కొణతాల, అనిత



అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న ఉత్కంఠకు తెరపడింది. కూటమి అనూహ్య విజయాన్ని అందుకుంది. ఇప్పుడు జిల్లాలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందన్న చర్చ జోరుగా సాగుతోంది. అనకాపల్లి జిల్లాకు మూడు మంత్రి పదవులు రావడం ఖాయంగా కనిపిస్తోంది. నర్సీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, పాయకరావుపేట ఎమ్మెల్యే, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. జిల్లాకు మూడు మంత్రి పదవులు ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలుసుకుందాం... మిగతా 10లో

## సుందరపు ఇంటి వద్ద కోలాహలం

- శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్దసంఖ్యలో అభిమానులు రాక
- అచ్చుతాపురంలో సందడి వాతావరణం



10లో



## పల్లాకు అభినందనల వెల్లువ

- జనసంద్రంగా మారిన గాజువాక టిడిపి కార్యాలయం
- నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేకు కటింగ్



11లో





## విశేషంగా అప్పన్న స్వర్ణపుష్పార్చన

- పూజలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రసాదం, శేష వస్త్రాలు అందజేత

సింహాచలం, జూన్ 6, ప్రభాతవార్త :

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి గురువారం విశేషంగా స్వర్ణపుష్పార్చనను నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ కల్యాణమండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిను వేంజింపజేశారు. అనంతరం 108 స్వర్ణసంపెంగపుష్పాలతో అర్చకులు స్వామి వారికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు తదితరులు ఈ పూజ నిర్వహించారు.

## పాడేరు మోదకొండమ్మ జాతరకు భారీ ఏర్పాట్లు

- 9,10,11 తేదీల్లో నిర్వహణ - ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



8లో



## వరదలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి

- అధికారులకు అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత ఆదేశం



10లో

## పల్లాకు ఉక్కు గుర్తింపు యూనియన్ అభినందనలు



8లో



పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను గురువారం నక్కపల్లి మండల వేంపాడుకు చెందిన కళ్లేపల్లి సుబ్బరాజు, వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు, శ్రీనురాజు, చిన్న శ్రీను రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

-ప్రభాతవార్త, నక్కపల్లి

## కంబోడియా కేసులో లోతైన దర్యాప్తు

- ఏడు స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు - నగరానికి చేరుకున్న మరో ఇద్దరు బాధితులు- ఆరుగురు ఏజెంట్లపై లుక్ అవుట్ నోటీసులు - ముగ్గురు సిమ్ సప్లయర్స్ గుర్తింపు - మీడియా సమావేశంలో సిపి రవిశంకర్ వెల్లడి




11లో

## పాడేరులో భారీ వర్షం

- సంగోడిలో పిడుగుపాటుకు గురై టీచర్ మృతి



8లో

## పచ్చదనానికి పాతరేస్తున్నా.. చర్యలేవి?

- ఆరిలోవ హెల్త్‌సిటీలో గ్రీన్‌బెల్ట్ కబ్జా కనపడలేదా - నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మిస్తున్నా ఉలకరేం - విశాలాక్షినగర్‌లోనూ అదే తంతు
- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ యాక్షన్‌లోకి దిగాల్సిందే



11లో

## నియోజకవర్గ సమస్త ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా

7వ పేజీ తరువాయి..

రుణపడి ఉంటానని తప్పకుండా మీ రుణం తీర్చుకుంటానని నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని తెలియజేస్తున్నాను. నాపై ఎంతో అభిమానంతో నమ్మకంతో ఆదరా భిమానాలతో రాత్రీ పగలు కష్టపడి నా గెలుపునకు సహకరించిన జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ శ్రేణులకు.. అదేవిధంగా ఆదరించిన మిత్రులకు శ్రేయోభిలాసులకు అభిమా నులకు , ధన్యవాదాలు తెలియజేస్తూ మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

## ఎన్‌డీఏ కూటమి గెలుపునకు మాజీ ఎమ్మెల్సీ మాధవ్ విశేష కృషి

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఏపీ సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడానికి విశేష కృషి చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ కు బీజేపీ శ్రేణులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన పార్లమెంట్ సభ్యులకు శాసన సభ సభ్యులకు మిత్రపక్షాల నుంచి గెలుపొందిన సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ రాష్ట్రంలో అరకు నుంచి అనంతపురం వరకు పార్టీ కోసం ప్రచారం చేసానన్నారు. అలాగే ప్రధాని మోదీ పోటీ చేసిన వారణాసిలో కూడా ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. కేంద్రంలోను రాష్ట్రంలోను ఎన్‌డీఏ ప్రభుత్వాలు ఏర్పాటవుతుం డడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కారు దోహదపడుతుందన్నారు. కేంద్రంలో ఎన్‌డీ ఏ నాయకునిగా మూడోసారి ఎన్నికైన నరేంద్రమోదీకి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి గెలుపుకు బీజేపీ, టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు కష్టించి పనిచేసారని వారందరికి రాష్ట్ర బీజేపీ పార్టీ నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి ప్రభంజనం సృష్టించడంతో సర్వత్రా చర్చ జరుగుతుందన్నారు. రాజధాని నిర్మాణం పోలవరం, ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరా ంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి ప్రజలకు త్రాగు నీరు అందించడంతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోవలసిన బాధ్యత కూటమి నాయకులపై ఉందని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అధికారులు సిబ్బంది అనిర్వచనీయ పాత్ర పోషించారని అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించారని మాధవ్ కొనియాడారు. ఏపీలో చిన్న చిన్న సంఘటనలు మినహా శాంతి భద్రతలు కాపాడుటంలో పోలీసు అధికారులు పోలీసు సిబ్బంది ఎంతగానో కృషి చేసారని వారికి రాష్ట్ర బీజేపీ శాఖ నుంచి అభినందనలు తెలియజేస్తుందని తెలిపారు. కూటమి అఖండ విజయం సాధించ డంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం కనిపిస్తుందని మాధవ్ అన్నారు. రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినే టర్ మీడియా పేనలిస్టు వెన్నా శ్రీరామమూర్తి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిమేరు శ్రీనివాసరావు వార్డు అధ్యక్షులు టండాన వెంకట్రావు కృష్ణంరాజు గీతాసింగ్, సాయిసుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మోదకొండమ్మ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

పాడేరు,జూన్6, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి మహోత్సవాలు ఈనెల 9,10,11 తేదీల్లో ఘనంగా నిర్వహించడానికి పాడేరు అమ్మవారి ఉత్సవ కమిటీ–ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఉత్సవాలు మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న సందర్భంగా పాడేరు పట్టణంలో విద్యుత్ దీపాలతో అకంకరించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద కాంప్లెక్సు రోడ్డులో భారీ విద్యుత్ కటౌట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మెయిన్ రోడ్డులో విద్యుత్ దీపాలను ఏర్పాటుతో పాటు సతకం పట్టును ఏర్పాట్లు యుద్ధప్రాతి పదికన నిర్మిస్తున్నారు. అలాగే అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో ఆకర్షణీయంగా రూపొందించారు. అమ్మవారి విగ్రహానికి ఆకర్షణీయంగా రంగులతో తయారు చేసారు.అలాగే ఆలయం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉత్సవాలు సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జెయింట్ వీలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు.అమ్మవారి ఉత్సవాలకు దాదాపుగా ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.అమ్మవారి ఉత్సవాలకు పాడేరు పట్టణం ముస్తాబు అవుతుంది.సార్వత్రిక ఎన్నికల నేపధ్యంతో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఉత్సవాలు వాయిదా వేసి ఈనెల 9,10.11 తేదీల్లో నిర్వహిస్తున్నా .. విషయం పాఠకులకు విధితమే.

## పాడేరులో పిడుగులతో కూడిన భారీ వర్షం

పాడేరు,జూన్6, ప్రభాతవార్త:

పాడేరు ప్రాంతంలో గురువారం మధ్యాహ్నాం ఉరుములు పిడుగులతో భారీ వర్షం కురిసింది.భారీ వర్షంతో రహదాలు,పొలాలన్నీ వర్షపు నీరు ప్రవహించింది.దీంతో పాడేరు పట్టణం చల్లటి వాతావరణం నెలకొంది.సుమారు గంటకు పైగా కురిసిన భారీ వర్షంతో జనజీవనం స్థంభించుకుపోయింది. పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో సోషల్ సబ్జెట్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సీదరి మల్లేశ్వరరావు (40) పాఠశాలలకు శెలవులు ఉండటంతో పాడేరు మండలం తన స్వగ్రామమైన సంగోడి గ్రామంలో ఉన్నారు.శెలవులు కావడంతో ఉపాధ్యాయుడు సీదరి మల్లేశ్వరరావు పశువులతో పొలాల్లో కాపలా కాస్తున్న సమయంలో గురువారం మధ్యాహ్నాం ఉరుములు,పిడుగులతో కూడిన భారీ వర్షంతో పిడుగులు పడ్డాయి.పిడుగులు పడే సమయంలో పొలంలో ఉన్న సీదరి మల్లేశ్వరరావు వద్ద పిడుగు పడటంతో పిడుగు పాటుకు టీచర్ మల్లేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందారు. మృతి చెందిన మల్లేశ్వరరావుకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.పిడుగుపాటుకు మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు పోస్టు మార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించామని పాడేరు పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు తెలిపారు. పిడుగుపాటుకు శ్రీఅక్షర పాఠశాల టీచర్ మల్లేశ్వరరావు మృతిపై యాజమాన్యం తీవ్ర ధిగ్బాంతి గురయ్యారు.మృతిడు కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని యాజమాన్యం తెలియజేసింది.

## టిడిపి విజయోత్సవ వేడుకలు

### ప్రజలకు అభివృద్ధి చేసి చూపుతాం : మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, జూన్ 6, ప్రభాతవార్త



రంపచోడవరం నియోజక వర్గంలో టిడిపి విజయ సాదించిన విషయం తెలిసిందే. గురువారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు అధ్యక్షతన విజయోత్సవ వేడుకలను పార్టీ శ్రేణు లు జరుపుకున్నారు. రాజవొమ్మంగి పంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణి కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు. పెద్ధి రాజు మాట్లాడు తూ గ్రామాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే మిరి యాల శిరీషాదేవి ఆద్వర్యంలో ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాసంక్షేమమే టిడిపి పార్టీ లక్ష్యమన్నారు. మన మండలానికి చెందిన శిరీషాదేవి ఎమ్మెల్యే కావడం చాలా ఆనందదాయకమని సర్పంచ్ రమణి అన్నారు. సర్పంచ్ గొల్లపూడి రమణి, గొల్లపూడి పెద్ధిరాజు, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, జెట్టి మధు, దంతులూరి ప్రశాంత్‌వర్మ, ముప్పన సావిత్రి, మరిచర్ల శ్రీను, చిటికెల రమణ, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 6, ప్రభాతవార్త




తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామం లో గురువారం ప్యామిలీ డాక్టరు కార్యక్ర ుమం జరిగింది. రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.సుష్మ70 మంది రోగుల కు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, యం. యల్.హెచ్.పి సంపత్, ఎఎన్‌ఎమ్ సన్యా సమ్మ, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్‌యంయంఎస్ స్కాలర్‌షిప్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

రాజవొమ్మంగి, జూన్ 6, ప్రభాతవార్త

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు జెడ్డంగి, లాగరాయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యా రని ఇరువురు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జెడ్డంగి జెడ్‌పి పాఠశాల నుండి నాని దుర్గాగీతావా ణి ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రాజు తెలిపారు. రంపచోడవర ంలో గత సంవత్సరం డిసెంబరు నెలలో పరీక్షలను వ్రాయడం జరిగిందన్నారు. లెక్కలు, మెంటల్ ఎబిలిటీ వివిధ అంశాలపై పరీక్షలను వ్రాసి విద్యార్థిని ప్రతిభ చాటి ందన్నారు. ఇప్పటి నుండి ఇంటర్ వరకూ అయ్యే ఖర్చు నిమిత్తం ఏడాదికి రూ.12 వేలును ప్రభుత్వం స్కాలర్ షిప్ ఇస్తుందని హెచ్.ఎం రాజు తెలిపారు. ఇదే మండ లానికి చెంది లాగరాయి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువు తున్న అంకంరెడ్డి అశోక్ అనే విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాద్యా యులు పుట్టపల్లి దేవుడు తెలిపారు.

## 104, 108 వాహన సామర్థ్యాలను జిల్లా అధికారి పరిశీలన




రాజవొమ్మంగి, జూన్ 6, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల 108, 104 వాహనాల సామర్థ్యాలను జిల్లా ఆరోగ్యశ్రీ డిసి డా.దేవిడ్ తల్లూరి గురువారం ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షించారు. వాహన సిబ్బంది పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ మునగ సతీష్‌కుమార్, 104 పైలెట్ శివకనకరాజు, డిఇఒ శ్రీనివాస్, 108 వాహన సిబ్బంది పైలెట్ జోన్స్, ఎల్‌టి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కృతజ్ఞతలు



నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి తెలుగుదేశం పార్టీకి అపూర్వ ఆదరణ పలికి భారీ మెజార్టీ చేకూర్చిన నక్కపల్లి ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపేందుకు గురువారం టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి కృతజ్ఞతలు తెలిపారు. అనితమ్మ సిఎం రమేష్‌లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తూ ఇంటింటికి తిరగడం తిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ సిహెచ్ ఆర్ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు), మాజీ సర్పంచ్ మీసాల బాబులు, నక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అద్దూరు లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్,, మీగడ సత్తిబాబు, అద్దూరు భూషణ్, అల్లాడ తాతారావు, అల్లాడ సన్యాసి రావు, జనసేన నాయకులు కోసూరి నాని బాబు, అద్దూరి పెద్ద, అద్దూరి చిన్న, తదితరులు ఉన్నారు.

## పట్టణంలో టీడీపీ, జనసేన, బీజేపీ విజయోత్సవ ర్యాలీ..

నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



ఎన్నికల నిబంధనలు ఎత్తివేయడం తో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వంగలపూడి అనిత అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా ఊహించని మెజార్టీ సాధించిన సీఎం రమేష్‌ల విజయాలను కాంక్షిస్తూ గురువారం సాయంత్రం టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పట్ట ణంలోని ర్యాలీ నిర్వహించారు. అనిత సీఎం రమేష్‌ల నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పోలినాటి నానాజీ, పెంకుల్ రాజు, ఆకేటి గోవిందరావు, కురం దాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, వైబోయిన వెంకటరమణ, అద్దూరి లోవ రాజు, కోసూరి నాని, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, చిన్న, కర్రీ వెంకట సత్యనారాయణ, టైలర్ అప్పన్న, అల్లాడ రాము, భూషణంలతోపాటు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టి వెంకటేశం సత్కరించిన టీడీపీ శ్రేణులు..



నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో ఊహించని మెజారిటీ సాధించిన సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్‌ను మండలంలోని పలువురు పార్టీ కార్యకర్తలు గురువారం ఘనంగా సత్కరించారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

## ఎం.ఎల్.ఎ పల్లాకి అభినందనల వెల్లువ

గాజువాక, జూన్ 6,ప్రభాతవార్త



రాష్ట్రంలో 95,235 అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలుపొందిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావును బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జనసేన నాయకులు కోన తాతారావు సోంబాబు గూటూరు శంకరరావు పిల్లై సీనియర్ నాయకులు బాటా శ్రీను, కిలాని ముసలయ్య, పట్నాయక్, నాగే శ్వరరావు అభినందించారు. గురువారం తెదేపా పార్టీ కార్యాలయంలో అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి విజయంపై హర్షం వ్యక్తం చేసారు. ప్రధాని మోది డిల్లీలో 9వ తేదీ సాయంత్రం 6గం.కు మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని కేఎన్ఆర్ చెప్పారు.

## చిన్నారులకు చిత్రలేఖనంలో శిక్షణ

గాజువాక, జూన్ 6,ప్రభాతవార్త




చిత్రలేఖనంలో మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం వర్క్ షాప్‌ను నిర్వహించారు. ప్రముఖ చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాస్ మనోహర్ చిన్నారులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తూ – ప్రతి ఒక్కరు రంగులను ఎంపిక చేయడంలో, చిత్రాలను వేయడంలో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆయన గురువారం స్వయంగా అనేక చిత్రాలను బోర్డుపై వేసి విద్యార్థులకు చూపించారు. అనంతరం నృత్యంలో గానంలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో కథలు రాయడంపై, చిత్రలేఖనంపై వర్క్ షాపులను నిర్వహించడం ఎంతో ఘనమైన విషయం అని అన్నారు. శిక్షణ శిబిరానికి స్వచ్ఛందంగా హాజరైన రిసోర్స్ పర్సన్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం రేపటితో ముగియనున్నది నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఉక్కు గుర్తింపు యూనియన్ అభినందనలు

### ఉక్కును ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ పరం కానివ్వం : ఎమ్మెల్యే పల్లా

గాజువాక, జూన్ 6,ప్రభాతవార్త



రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు విశాఖఉక్కు గుర్తింపు యూనియన్ ప్రతినిధులు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. గురువారం సాయంత్రం గాజువాక ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నూటికి 99% విశాఖఉక్కు పరిరక్షణ పైనేదృష్టి పెడతానని అన్నారు. పూర్వీకుల త్యాగాలు బలిదానాలు పోరాటాలను వృధా కానివ్వమని భవిష్యత్ తరాలకు తెలిసేవిధంగా ప్రభుత్వాలను ఒప్పించి అవసరమైతే ఒత్తిడి తీసుకువచ్చి ఉక్కును పరిరక్షించుకుందామని చెప్పారు. బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. నగర ప్రజలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని దీనికినిదర్శనమే ఎంపీ భర్త, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేలకు ఈ భారీ మెజారిటీని కల్పించారన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తామని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల ద్వారా త్వరితగతిన విశాఖఉక్కు పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్నాయకులు డి.ఆదినారాయణ, కేఎస్ఎన్ రావు, వరసల శ్రీనివాసరావు, విల్లా రామ్మోహన్ కుమార్, కామేశ్వరరావు, గణపతి రెడ్డి, పరంధామయ్య, డేవిడ్, శ్రీనివాస్ నాయుడు, నమ్మి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా గురువారం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుమార్తె ప్రస్తుత తుని నియోజక వర్గం శాసన సభ్యురాలుగా ఎన్నికైన యనమల దివ్య విజయవాడలో కలిసిన దృశ్యం (నక్కపల్లి పభాతవార)

## మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

### అవినీతి రహిత పాలన అందిస్తూ మంచి పాలనతో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి - ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు సూచించిన వైఎస్ జగన్



పాడేరు,జూన్6,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి వైఎస్‌జగన్ క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాధపూర్వకంగా ఎమ్మెల్యే కలిసారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆశీస్సులు,అభినందనలు అందుకున్నారు. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందించాలని అలాగే నియోజక ప్రజలకు అన్ని వేళలా అందు బాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గం అబివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తూ మంచి పాలన అందిస్తూ ప్రజల విశ్వసాన్ని చూరగొనెలా పాలన అందించాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు వైఎస్ జగన్ సూచించారు.ఎమ్మెల్యేవెంట వైసిపి నాయకులు కిల్లు కోటిబాబునాయుడు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకున్న పాడేరు నూతన ఎమ్మెల్యేమత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు,జూన్6,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మఅమ్మవారిని పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు ఆలయప్రధాన అర్చకులు ఆహ్వానం పలుకుతూ గర్భగుడిలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కూడా సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాలు అందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలి

### ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు



పాడేరు,జూన్6,ప్రభాతవార్త

ఈనెల 9,10,11 తేదీల్లో నిర్వహించనున్నా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు అందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా చేయాలని ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు సూచించారు.గురువారం సాయంత్రం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆల యంలో ఉత్సవకమిటీ–ఆలయ కమిటీతో అత్యవసర సమీక్షా సమావేశం ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడుఅధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఉత్సవాల ఏర్పాట్లుపై అలాగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఆలయం వద్ద సౌకర్యాలపై అలాగే ఉత్సవాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు పై అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే విఐపిల కు,భక్తులకు అమ్మవారి దర్శనం నిమిత్తం చేయవలసిన ఏర్పాట్లుపై కమిటీలతో సింహాచలంనాయుడు చర్చించారు.అలాగే ఉత్సవాలు ఏర్పాట్లుకు ఏవిధంగా చందాలు వసూళ్లు చేయాలి ఏవిధంగా అమ్మవారి ఉత్సవాలు ఏర్పాట్లు చేస్తున్న ఏర్పాట్లపై సుధీర్ఘంగా ఉత్స,ఆల య కమిటీతో చర్చించారు.అందరినీ భాగస్వామ్యం చేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ప్రధానకార్యదర్శులు యాదగిరి శ్రీనివాస్, కొమ్మోజి వెంకటరమణ,తమర్భ ప్రసాదనాయుడు, రాజబాబు ఉత్సవ కమిటీ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కెయిర్న్ ఆయిల్ గ్యాస్ నికర జీరో ప్రయత్నాలు

అల్లిపురం, జూన్ 6, ప్రభాతవార్త

వేదాంత గ్రూప్‌లో భాగం భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ చమురు గ్యాస్ అన్వేషణ ఉత్పత్తి సంస్థ అయినకెయిర్న్ ఆయిల్ గ్యాస్పర్యావరణ సామాజిక కార్పొరేటర్ గవర్నెన్స్ నాయకత్వానికి మార్గదర్శకత్వం వహించడం ద్వారా ఈపి వాల్యూ చెయిన్ అంతటా 2030 నాటికి నెట్ జీరో కార్బన్‌గా మారనుంది బహుముఖ వ్యూహంలో భాగంగా కెయిర్న్ ఈఎస్ జోరోడ్‌మ్యాప్ కార్బన్ ఉద్గారాల తగ్గింపు పునరుత్పాదన ఇంధన వనరులు ప్రకృతి ఆధారిత కార్బన్ పరిష్కారాలు లాంటి వాటిన కలిగిఉంటుంది వ్యర్థాల నుంచి శక్తి కార్బన్ క్యాప్చర్ వినియోగం నిల్వ వంటి ఆవిష్కరణలను అవలంబిస్తుంది దీనితో కెయిర్న్ 2030 నాటికి నికర జీరో కార్బన్ ను పొందాలనే లక్ష్యాన్ని వేగంగా సాధించే దిశలో ఉంది కార్ బన్ ఆధారిత ప్రకృతి పరిష్కారాల ద్వారా భూమి పునరుద్ధరణ ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ భూమి పునరుద్ధరణ ఏడారీకరణను నిలిపివేయడం కరువును తట్టుకునే శక్తిని నిర్మించడంపై కేంద్రీకృతమై ఉంది. కెయిర్న్‌జీవవైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు ప్రకృతి పునరుద్ధరణ కార్యకలాపాలు రాజస్థాన్ ఏపీ గుజరాత్‌లలో సంస్థ కార్యకలాపాలు కొనసాగే ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. 2030నాటికి 2మిలియన్ మొక్కలను నాటాలని కెయిర్న్ యోచిస్తోంది.

## అయోధ్య వెలుగును ప్రపంచమంతటా వ్యాపింపజేసిన హౌస్ ఆఫ్ అభినందన్ లోథా

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

అయోధ్య వెలుగును ప్రపంచమంతటా వ్యాపింపజేసిన హౌస్ ఆఫ్ అభినందన్ లోథా అనిన్యూయార్క్ ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోని ఐకానిక్ ప్రాంతాలలో భారీ ఈవెంట్‌ల శ్రేణితో హౌస్ ఆఫ్ అభినందన్ లోథా జాతీయ గర్వానికి చిహ్నం అయోధ్యకు సంబంధించిన అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అయోధ్య కు సంబందించి ఆశాజనక భవిష్యత్తులో ప్రపంచ భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తోంది భారతీయ ప్రవాసులను వారి వారసత్వంతో అనుసంధానించడం ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా అయోధ్య ఎదుగుదలను సుస్థిరం చేసే ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చాటి చెప్పాయి. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మికసాంస్కృతిక కేంద్రంగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికకు అనుగుణంగా ఉంది. ఐకానిక్ ప్రదేశాలలో సంబంధించిన ఘన వారసత్వాన్ని ప్రదర్శించడం ద్వారా నడిబొడ్డుకు తీసుకువచ్చి ఇది ప్రపంచ ప్రేక్షకులను ఆయోధ్య వైభవానికి అనుసంధానం చేసింది. అదనంగా అద్భుతమైన డ్రోన్ షో ఢిల్లీ ఎన్‌సీఆర్ విభాగంలో ఆకాశాన్ని ప్రకాశవంతం చేసింది. లోథా హౌస్ చైర్మన్ అభినందన్ లోథా మాట్లాడుతూ ఆయోధ్యాజీ వైభవాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడం మాకుదక్కిన గౌవరం ప్రపంచ ల్యాండ్ మార్క్‌లలో ప్రాముఖ్యతను ప్రదర్శించడం ద్వారా మేము భారతీయ ప్రవాసులను అనుసంధానం చేస్తున్నాము అయోధ్యలోని సరయు కోసం అభినందన్ లోథా హౌస్‌తో కలిసి ఈ ప్రయాణాన్ని ప్రారంబించేందుకు నేను వేచి చూస్తున్నాను, అయోధ్య ఆధ్యాత్మికత, సంస్కృతిక సంపద భౌగోళిక సరిహద్దులను అధిగమిచంఏ ఒక భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచాయి అని పేర్కొన్నారు.

## ఆధికశక్తి ఫస్ట్ ఎవర్ ఆల్ ఎలక్ట్రిక్ బిఎండబ్ల్యు ఐ5, ఎం60 డ్రైవ్ విడుదుల

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఆల్ ఎలక్ట్రిక్ స్పోర్టీ ఎగ్జిక్యూటివ్ సెడాన్ సొగసైన ఉనికి ఆవిష్కారాత్మక టెక్నాలజీ డైనమిక్ పనితీరును కలిగి ఉంటుంది. ఇది బిఎండబ్ల్యు ఎం జిఎంబిహెచ్ నుంచి పెర్ఫార్మెన్స్ మోడల్‌గా నిర్ధిష్ట బాహ్య లక్షణాలతో ప్రామాణికంగా వస్తుంది. సౌకర్యవంతమైన ఆర్థిక పరిష్కారాలు రూపొందించిన ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ధన్యవాదాలు వినియోగదారులు గొప్ప విలువను పూర్తి మనశ్శాంతి నిపొందుపోతారు. బిఎండబ్ల్యు ఐ 5 ఎం60 డ్రైవ్ వెలుపలి భాగం మీలాగే వినూత్నంగా ఉండేలా రూపొందించబడింది. శైలీకృతంగా షార్క్‌నోస్ గా వ్యవహరించే, చలా ముందుకు ప్రాజెక్ట్ చేయబడి, బిఎండబ్ల్యు కిడ్నీ గ్రిల్ వాహనం ముందు భాగంలో విజువల్ సెంటర్‌గా పనిచుస్తుంది. అలాగే ఎల్ఈడీ హెడ్‌లైట్ ఆధునిక రెడ్యూస్డ్ ఫార్మ్‌లో హాల్‌మార్క్ ఫోర్ఐ ఫేస్ ను చూపుతాయి పగటిపూట డ్రైవింగ్ లైట్లు టర్న్ ఇండికేటర్‌లు ప్రతి ఒకటి బయట అమర్చబడిన దాదాపు రెండు నిలువు ఎల్ఈడి మూలకాల ద్వారా ఉత్పత్తి చేయబడతాయి హెడ్‌లైట్లు కిడ్నీగ్రిల్ తరహాలో ఫ్రంట్ ఆప్రాన్‌లోని ఇతర ప్రాంతాలు కూడా ఖచ్చితంగా నిర్వహించబడిన ఆకృతులను కఠినంగా రూపొందించబడిన ఉపరితలాలను కలిగి ఉంటాయి. బిఎండబ్ల్యు ఐ5 సైట్ వ్యూలో స్పష్టమైన రెడ్యూస్డ్ డిజైన్ భాష వ్యక్తీకరించబడింది. దీని డైనమిక్‌గా పొడుగుచేసిన విష్వత్తులు పొడవైన బోనెట్ దాదాపు నిటారుగా ఉన్న గ్రిల్ కోణం నుంచి స్పష్టంగా కనిపిస్తాయి.

## దాలింపేట స్కూల్ విద్యార్థి ప్రదీప్‌కు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

మాకవరపాలెం, జూన్ 6 ప్రభాతవార్త :



మాకవరపాలెం మండలం దాలింపేటకు గ్రామం ఎం.పి.యుపి.స్కూల్‌లో చదువుతున్న చొప్పా నాగప్రతీఫ్ ఎన్, ఎం,ఎం.ఎస్ స్కాలర్ షిఫ్ ఎంపిక య్యాడు. 2023–24 సంవత్సరానికి గాను జరిగిన పరీక్షల్లో నాగప్రతీఫ్ విజయం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతా నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ ప్రకారం నాలుగు సంవత్సరాలుపాటు విధ్యార్థి రూ,48 వేలు స్కాలర్‌షిప్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఎంఎం స్కాలర్‌షిప్‌కు ఎంపికయిన నాగప్రదీప్‌ను మండల విద్యాశాఖ అధికారులు జాన్‌ప్రసాద్ పిఎస్ఎన్ మూర్తి దాలింపేట స్కూల్ కమిటి చైర్మన్ లోవరాజు అభినందించారు.

# ఘనంగా కాలభైరవ పూజలు

### శనీశ్వరునికి తైలాభిషేకములు - బారులు తీరిన భక్తులు

### - అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ వర్గాలు





విశాఖపట్నం,జూన్6 ప్రభాతవార్త

అమావాస్య సందర్భంగా గురువారం ఈస్ట్ షిర్డిసాయిబాబా ఆలయంలో కాలభైరవ పూజలు ఘనంగా నిర్వహించారు. వేకుజామున నాలుగు గంటల నుండే భైరవ స్వామి రికి అభిషేకములు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. స్వామి వారిని దర్శించు కొనేందుకు భక్తులు క్యూ కట్టారు. స్వామివారికి విభూతితోపాటు పూలతో అభిషేకించి పూలమాలలు వేసి గారెలు, నిమ్మకాయల దండలు వేసి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదములు అందజే శారు. మరో వైపు శనీశ్వరుని జన్మదినం సందర్భంగా నవగ్రహాల వద్ద భక్తులు స్వామివారికి తైలాభిషేకములు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వర్గాలు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసారు.

# కృష్ణా కాలేజీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా 2024 సంవత్సరానికి భూ పునరుద్ధరణ ఎడారీకరణ కరువు తట్టుకోగలవు అనే థీమ్‌పై పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి విజయబాబు తెలియజేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించడం గురించి అవగాహన పెంచడానికి ప్రకృతిని తెలిసిగా తీసుకోవడాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవానికి కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా దేశం ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రతి సంవత్సరం జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు డా. టి సామ్యూల్ డేవిడ్ రాజ్, డా. జివి ప్రతాప్ డా. బి లక్ష్మి విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏసీ కో ఆర్డినేటర్ డా. కె రవిబాబు, బోటనీ బయోటెక్నాలజీ మైక్రోబయాలజీ, విభాగాధిపతులు డాక్టర్ చంద్రమౌళి, డా. రేఖ, డా. శాంతి పాల్గొని ప్రసంగించారు. పర్యావరణ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనందపురంలో భారీగా పుంజుకున్న టీడీపీ

### గంటాకు 11,305 ఓట్ల మెజారిటీ

ఆనందపురం, జూన్ 6, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో టీడీపీ భారీగా పుంజుకుంది గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ రెండేళ్ల క్రితం జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన సార్వత్రిక జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ రెండేళ్లక్రితం జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చతికిల పడింది. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశకు గురయ్యారు ఆనందపురం మండలంలో 26పంచాయతీలలో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు 11,305ఓట్ల మెజార్టీ లభించింది. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆనందపురం మండలం నుంచి అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టికు ఎనిమిదవేల ఓట్ల మెజార్టీ లభించింది. ఆ ఎన్నికలు అనంతరం జరిగిన లభించింది. ఆ ఎన్నికలు అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ స్థానంతో పాటు 17ఎంపీటీసీ స్థానాలు గాను 13స్థానాలు అలాగే 26పంచాయితీలకు గాను 22 పంచాయితీలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాగా ముందుగా జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలో ఓట్ల మెజార్టీ ఆరు వేలకు పడిపోగా జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చేసరికి మెజార్టీ 2800కు పడిపోయింది దీంతో పార్టీ ప్రాభవం రాను రాను తగ్గుతూ వచ్చింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని 57బూత్‌ల్లో బూత్‌లలో 45,325 ఓట్లు పోలవగా అందులో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు 26,608ఓటుల పోలవ్వగా వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు 15,415 ఓట్లు పోలయ్యాయి సుమారు 3వేలు ఓట్లు ఇతర అభ్యర్థులకు దక్కాయి మండలంలో వైఎస్ఆర్ పార్టీ పటిష్టంగా ఉన్న భారీగా ఓట్లు కోల్పోవడంతో పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక్కడ పొరపాట్లు జరిగాయి అని చర్చించుకుంటున్నారు.

# అవమానం పొందిన విశాఖలోనే ప్రమాణస్వీకారం చేయాలి

### చంద్రబాబునాయుడుకి తెలుగుశక్తి విజ్ఞప్తి - పల్లాశ్రీనివాసరావును అభినందించిన బి.వి.రామ్



విశాఖపట్నం,జూన్6, ప్రభాతవార్త

ఏ విశాఖలో అయితే నారా చంద్రబాబునాయుడుని పవన్‌కళ్యాణ్‌ను వైసీపీ నాయకులు అవమానించారో అక్కడే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయాల్సిన అవసరం ఉందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. గాజువాకలో మంత్రి గుడివాడ అమర్‌పై పల్లాని వాసరావు ఘనవిజయంసాధించిన నేపధ్యంలో బి.వి.రామ్ ఆయనను గురువారం మధ్యాహ్నం గాజువాక క్యాంప్ కార్యాలయంలో కలిసిశాలువాతో సత్కరించారు. పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని సాధించారని అన్నారు. అదేవిధంగా విశాఖ జిల్లాలోని ఉన్న భీమిలి నియోజకవర్గం నుంచి గంటా శ్రీనివాసరావు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించారని తెలిపారు.

### ముద్రగడ క్షమాపణ చెబితే చాలు..

కాపునేత ముద్రగడ పద్మనాభం తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని చెప్పిన విషయాన్ని బివిరామ్ ప్రస్తావించారు వ్యక్తి కన్నా సామాజిక వర్గం గొప్పదన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక వర్గం పేరుని మార్చుకోవడం తగదని హితవుపలికారు. ఈ పరిస్థితుల్లో ముద్రగడ పద్మనాభం రెడ్డి అనే పేరు తగ్గించుకోనక్కరలేదన్నారు. అయితే కాపు సామాజిక వర్గానికి పవన్‌కళ్యాణ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పల్లా శ్రీనివాసరావు, కలిసినవారిలో మండవజ్యోతి, మండ వరప్రసాద్, గుమ్మడి నరేంద్ర, ఎస్‌మురళి, ఎస్.నారాయణ ప్రసాద్, సిహెచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL**
**VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA / 741 / 2019**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**STATE BANK OF INDIA**
**VS**
**M/s. Girish Transport, Rep.by it's Proprietor: Sri Devadula Trinadha Rao.**
**To:**
**D1: M/s. Girish Transport, Represented by it's Proprietor : Sri Devadula Trinadha Rao,** S/o. Late Sri Satyanarayana Devadula, D.No.27-3-50, Srinagar, Opp. Raghavendra School, Gajuwaka, Visakhapatnam - 530020.
**D2: Sri Devadula Trinadha Rao,** S/o. Late Sri Satyanarayana Devadula, D.No.27-3-50, Srinagar, Opp. Raghavendra School, Gajuwaka, Visakhapatnam - 530020.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA /741/2019** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **27/08/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.21,18,414.75 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **27-08-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 04th June, 2024**


**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**


### స్మార్ట్ మోనిటర్ 2024 శ్రేణిని ఆవిష్కరించిన శామ్‌సంగ్ ఇండియా

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

శామ్‌సంగ్ భారతదేశపు అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ ఈరోజు తన 2024శ్రేణి ఒడిస్సీ ఓ ఎల్ ఈ డీ గేమింగ్ మానిటర్ స్మార్ట్ మానిటర్లు, యువ్యూ ఫినిటీని మానిటర్ లను వినియోగదారుల కోసం తదుపరి స్థాయి అనుభవాలు కొత్త ఏఐ సామర్థ్యాలను 1 ఆన్‌లాక్ చేసే ఫీచర్లతో ఆవిష్కరించింది. ఒడిస్సీ ఓ ఎల్ఈడీజి 6, స్మార్ట్ మానిటర్ శ్రేణి మెరుగైన వినోద ఫీచర్లతో మరింత సంతోషాన్ని అందిస్తాయి.

# ఘనంగా పల్లాను సన్మానించిన ఏదురు రాజేశ్



అగనంపూడి, జూన్ 6, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అగనంపూడి టీడీపీ నాయకులు ఎదురు రాజేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పల్లా ద్వారా అగనంపూడి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఎలక్ట్రిసిటి జోన్2 డివిజన్ నిర్వహణా పనుల నిమిత్తం 33/11కెవి విఇపిజెడ్, మరమ్మతుల 11కెవి కాపుజగ్గారావుపేట ఫీడర్ పనుల నిమిత్తం ఈనెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్‌కె నాయుడు ఆపరేషన్స్ జోన్2 విశాఖపట్నం తెలిపారు. దీనిలో భాగంగా కాపుజగ్గారావుపేట, ఎస్‌టిబిఎల్ గేటెడ్ కమ్యూనిటీ, డాక్‌యార్డ్ కాలనీప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.కె.నాయుడు తెలిపారు.

# బీసీజి వ్యాక్సిన్‌తో క్షయ వ్యాధికి చెక్

ఆనందపురం, జూన్ 6, ప్రభాతవార్త



బీసీజి వ్యాక్సిన్ వేసుకోవడం వలన క్షయ వ్యాధి రాకుండా రక్షణ పొందవచ్చునని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి ఎం గంగునాయుడు చెప్పారు. మండలంలోని గంభీరంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలో జరుగుతున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకితే నివారణ కష్టంగా ఉండేదన్నారు. ప్రస్తుతం వ్యాక్షిన్ అందుబాటులో ఉందని వినియోగించుకుంటే వ్యాధి బారిన పండకు ండా కాపాడుకోవచ్చుఅన్నారు. 60ఏళ్ల పూర్తయిన వారు గత మూడు ఏళ్లలో క్షయ వ్యాధి సోకిన రోగి కుటుంబ సభ్యులు పొగ అలవాటు ఉన్నావారు బిఐఎం 18లోపు ఉన్నవారు. షుగర్ వ్యాధిగ్రస్తులు గత ఐదేళ్లలో క్షయవ్యాధి బారినపడి, తగ్గిన వారు తప్పకుండా వ్యాక్షిన్ వేయించు కోవాలన్నారు ప్రతి గురువారం మండల పరిధిలో ఉన్న అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో సిబ్బంది వ్యాక్సిన్ వేయించుకో వాలన్నారు. ప్రతి గురువారం మండల పరిధిలో ఉన్న అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో సిబ్బంది వ్యాక్సిన్ వేస్తున్నారని ప్రజలు వినియోగించుకోవాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన '30 డిజె మ్యూజిక్ సాంగ్స్'



జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త

ఎంటిఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్, విశాఖపట్నం వ్యవస్థాపకుడు ఎం.త్రినాధరావు ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన '30 డిజె మ్యూజిక్ సాంగ్స్' విచ్చేసిన ప్రేక్షకుల హృదయాలను మయమరిపించింది. ఈ సందర్భంగా ప్రపంచస్థాయి500 భాషల్లో పాటలు పాడే ప్రపంచ గాయకుడు, స్మాల్ కమ్యూనిటీ 2019 ప్రపంచ పాటల పోటీల విజేత ఎం.త్రినాధరావు (ఎంటిఆర్) తన మధుర గానంతో '30 డిజె మ్యూజిక్ సాంగ్స్'ను సహచర గాయనీమణులతో కలిసి మధురంగా ఆలపించారు. పలువురు గాయనీ, గాయకులు, సంగీత ప్రియులు హాజరయ్యారు.

# కూటమి విజయం .. ఇది ప్రజా తీర్పు

### ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



ఎన్‌డిఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని విశాఖజిల్లా బిసి సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దువ్వారపురామారావు మాట్లాడుతూ ఇది ప్రజాతీ ర్పుఅని మా ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తామని చెప్పడం జరిగింది. పెబ్బిలి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఎలక్షన్లో బిసిలంతా ఒక తాటిపైఉండి కూటమిని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియచేసారు. విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవపైడిరాజు మాట్లడుతూ ఇంతటి ఘన విజయం చరిత్రలో ఏనాడు లేదని, ప్రభుత్వం తరుపున మరిన్ని కార్యక్రమాలు చేట్టి బిసిలందరికి అందుబాటులో ఉంటామని అన్నారు. విశాఖ బిసిసెల్ ప్రధానకార్యదర్శి అనసూర మధు పొన్నడ మోహనరావు, నక్కల కనకమహాలక్ష్మి, గండి విజయ,హనుమంతు ప్రమీల, రొట్ట లక్ష్మమ్మ,భారత కవిత చిన్న అప్పారావు జామి చిన్న మేరా అనసూయమ్మ ధఅధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబును కలిసిన టిఎన్‌ఎస్‌ఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం,జూన్6 ప్రభాతవార్త

కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆయన ఆశీసులు పొందారు. చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రావటానికి ప్రణవ్ అందించిన సేవలను గుర్తు చేసుకొని అభినందించారు.

# ఎస్పీ బాలు గీతాలు చిరస్మరణీయం

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



దివంగత సినీ నేపథ్యగాయకుడు డా.ఎస్పీబాలసుబ్రమ్మణ్యం 78వ జయంతిని పురస్కరించుకుని ఆధ్వర్యంలో గురువారం ఉదయం చంద్ర నగర్ సత్యసాయి విద్యామందిరంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి విశాఖ సకల కళాకారుల సం క్షేమ సంఘం ప్రధానకారయదర్శి చెన్నా తిరుమల రావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఎస్పీగీతాలు అన్ని తరాలకు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. సత్యసాయి విద్యామందిర్ ప్రిన్సిపల్ జి.శ్యామ్ గౌరినాయుడు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్వాహకుడు దొడ్డి శివకుమార్ మాట్లాడుతూ ఎస్పీబాలు వేల పాటలు పాడినా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చెప్పేవారని ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అనంతరం విజేతలకు బహుమతులు అందచేసారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధి చెన్నాతిరుమలరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యామందిర్ సంచాలకులు సిపిహెచ్ చిట్టిగౌరీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ లెవెల్ క్రాసింగ్‌వీక్ ప్రారంభమైంది

విశాఖపట్నం,జూన్6 ప్రభాతవార్త



లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రైల్వే ట్రాక్‌ను దాటుతున్నప్పుడు పాటిం చాల్సిన భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాల్తేరు డివిజన్ వారం రోజుల పాటు సివిల్ ఇంజనీరింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, సివిల్ డిఫెన్స్ సిబ్బంది పాల్గొని ర్యాలీ తోపాటు ప్రచా రాన్ని చేశారు. ఈ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న రైల్వే సంఘం మద్దతుతో ఇంటర్నేషనల్ యూనియన్ ఇఫ్ రైల్వేస్ నిర్వహించిన ఇంటర్నేషనల్ లెవెల్ క్రాసింగ్ అవేర్‌నెస్ డేలో భాగంగా ఉంది. ఐఎల్ సీఏడి 2024 యొక్క ఇతివృత్తం వ్యవసాయ పారిశ్రా మిక స్థాయి క్రాసింగ్ వినియోగదారులకు అవగాహన కల్పించ డం లక్ష్యంగా పెట్టుకున్న హాని దుర్బలమైన రహదారి వినియోగదారులు తెలుసు కోవాలని సూచించారు.వాల్తేరు డివిజన్‌లో గురువారం నుండి అవగాహన ప్రచార వారోత్సవాలను పాటిస్తోందని ఈ నెల 9న అంతర్జాతీ య స్థాయి క్రాసింగ్ దినోత్సవం నిర్వహించబడు తుంది.డీఆర్ఎం కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, ఏడీఆర్ఎం సుధీర్‌కు మార్‌గుప్త, సీనియర్ డివిజనల్ సేఫ్టీ అధికారి సిద్ధార్ధ్ ప్రధాన్ పాల్గొన్నారు.

# డ్రామా జూనియర్స్ సీజర్ 7

ఆరిలోవ, జూన్ 6, ప్రభాతవార్త

ఆదివారం రాత్రి 9:00 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలపారు. అంతేకాకుండా భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ముఘసందేశం, జూన్ 10 నుంచి ప్రారంభమై సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు ప్రసారం కానున్నదన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7ను ఈ ఆదివారం గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్‌తో ప్రారంభించినుందని కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోందన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులనను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందని ఇక ఈ సీజన్‌కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్ వ్యవహరిస్తున్నారన్నారు.

# స్టార్మ్ సిరీస్లో న్యూ గ్లోస్టర్ విడుదల

ఆరిలోవ, జూన్ 6, ప్రభాతవార్త

ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), డిజర్ట్ స్టార్మ్, స్నోస్టార్మ్ సీరిస్లో కొత్త ఎంజీ గ్లోస్టర్‌ను పరిచయం చేసిందని మీడి యా ప్రతినిధి తెలిపారు. కొత్త ఎంజి గ్లోస్టర్ స్టార్మ్ సీరిస్ సూక్ష్మంగా రూపొందించబడిందని, బ్లాక్ స్టార్మ్ ఎలిమెంట్స్ ప్రేరణ చెంది కొత్త ఎంజీ గ్లోస్టర్ డిజర్ట్ డీప్ గోల్డెన్ ఎక్స్‌టీరియర్‌తో, వెళ్ళిన ప్రతి చోట ఖచ్చితంగా ఆకట్టుకునే డ్యూయల్-టోన్ పెరల్ వైట్, బ్లాక్ ఎక్స్‌టీరియర్‌లో స్నోస్టార్మ్ లభిస్తోందన్నారు. కొత్త గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్‌టీరియర్ ఆకట్టుకునే కాంట్రాస్ట్స్‌కి ఆదేశించే బ్లాక్ గ్రిల్ నుండి రెడ్ కాలిపర్స్‌తో బ్లాక్ అల్లాయ్ వీల్స్‌కి బోల్డ్ బ్లాక్ హైలైట్స్ లభిస్తోందని తెలిపారు. ఎంజీ మోటార్ ఇండియా ఛీప్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వా మాట్లాడుతూ ప్రీమియం ఫీచర్స్ కోసం భారతదేశపు ఎస్ యు వి ఔత్సాహికులలో గ్లోస్టర్ సాటిలేని సౌకర్యం, సదుపాయాలతో ప్రసిద్ధి చెందిందన్నారు. గత ఏడాది విడుదలైన గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ కోసం ప్రీమియం ఎస్ యు వీ బయ్యర్స్ నుండి మేము సానుకూలమైన ప్రతిస్పందనను అందుకున్నామని తెలియజేశారు.


**ఇండియన్ బ్యాంక్** | **సీతమ్మధార బ్రాంచ్** డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్థు, ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎన్ఇ లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

**డిమాండ్ నోటీసు**

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)**

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): ఋణగ్రహీత యూనిట్ చిరునామా: 1. మెస్సర్స్ డి ఫోర్ ఓష్స్, 6-67-27/2, చినగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం. ఋణగ్రహీత నివాస చిరునామా: 2. శ్రీ సల్లా జయదేవ్ రాజర్షి, తండ్రి : ఎస్. హేమంత్ కుమార్, 40-5-19/18ఎ, ఎవిస్ రామారావు కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, కృష్ణాజిల్లా – 520010. హామీదారు చిరునామా: సల్లా శ్రీ కళ, భర్త : హేమంత్ కుమార్, 40-5-19/18ఎ, ఎవిస్ రామారావు కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, కృష్ణాజిల్లా – 520010.
డియర్ సర్ / మేడమ్
విషయం : సల్లా శ్రీకళ (ఋణగ్రహీత) లోన్ ఖాతా నెం.6737001254 (హోమ్‌లోన్), శ్రీ సల్లా జయదేవ్ రాజర్షి (ఋణగ్రహీత), సల్లా శ్రీ కళ (హామీదారు) లోన్ ఖాతా నెం.6739847807 (ఓసిసి) మరియు RBD-FITL-MCLR1Y లోన్ ఖాతా నెం.7004074127 ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేదీ:24-05-2024 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Home Loan | 6737001254 | రూ.27,15,500/- | రూ.24,47,599/- |
| 2 | MICRO-SMALL-ENT-SOD-REPO | 6739847807 | రూ.75,00,000/- | రూ.56,42,073/- |
| 3 | RBD-FITL-MCLR1Y | 7004074127 | రూ.13,44,000/- | రూ.9,31,931/- |
| | | | మొత్తం | రూ.90,21,603/- |

మీలో చెల్లించవలసిన బకాయి **తేదీ:24-05-2024** నాటికి **హోమ్ లోన్ ఖాతా నెం.6737001254** నకు **రూ.24,47,599/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే), **ఎస్ఓడి లోన్ ఖాతా నెం.6739847807** నకు **రూ.56,42,073/-** (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై రెండు వేల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) మరియు **ఎఫ్ఐటిఎల్ లోన్ ఖాతా నెం.7004074127** నకు **రూ.9,31,931/-** (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే), **మొత్తం కలిపి రూ.90,21,603/-** (అక్షరాల తొంభై లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై **తేదీ:25-05-2024** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేదీ:25-05-2024** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేదీ:24-05-2024** నాటికి **రూ.90,21,603/-** (అక్షరాల తొంభై లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేదీ.28.05.2024**న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. **తేదీ:25.05.2024** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేదీ.24.05.2024** నాటికి చెల్లించవలసిన **రూ.90,21,603/-** (అక్షరాల తొంభై లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**సల్లా శ్రీ కళ గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం జిల్లా, జీవిఎమ్‌సి పరిధిలో మరియు గాజువాక ఎస్ఆర్ఓ, గాజువాక మండలం, చినగంట్యాడ గ్రామం, విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఆమోదం పొందిన ప్లాట్ నెం.8, సర్వే నెం.76/12 పార్ట్, డి.నెం.6-67-27/2 లోని 309.44 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా నివాస స్థల మొత్తంలో మూడంతస్తులు ప్రతి ఫ్లోర్ 1565 చ॥అ॥లు విస్తీర్ణంతో (కామన్ ఏరియాలు, దారులు, వరండాలు మరియు మెట్లు మొ॥ మొత్తం GF+ FF+ SF+ TF+ 6260 చ॥అ॥లు), ఆస్తి ట్యాక్స్ పాత అసెస్మెంట్ నెం.520100/1088080009, అసెస్మెంట్ నెం.1086357382తో గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.7, **దక్షిణం :** ప్లాట్ నెం.9, **పడమర :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.5.

తేది : 25-05-2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6)తో చదువుకోవలసిన రూల్ 9 (1) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1) **మెస్సర్స్ యశ్వంత్ ఎంటర్‌ప్రైజస్ మేనేజింగ్ పార్టనర్ జి.శ్రీనివాస రెడ్డి,** డి.నెం.9-29-15/7, ప్లాట్ నెం.4ఎ, నాల్గవ అంతస్తు, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. 2) **శ్రీ గద్దె వెంకటరావు (పార్టనర్),** తండ్రి: శ్రీ రాములు (లేటు), డి.నెం.9-29-15/7, ప్లాట్ నెం.4ఎ, నాల్గవ అంతస్తు, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. 3) **శ్రీ గొలుగూరి శ్రీనివాస రెడ్డి,** తండ్రి: శ్రీ రాములు (లేటు), డి.నెం.9-29-15/7, ప్లాట్ నెం.4ఎ, నాల్గవ అంతస్తు, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. 4) **శ్రీ యు.రాంబాబు (పార్టనర్ మరియు హామీదారు),** తండ్రి: యు.సూర్యనారాయణ (లేటు), డి.నెం.3-24, ఎండాడ, గీతమ్ కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం-530045. 5) **శ్రీ యు.శ్రీనివాస రావు (హామీదారు),** తండ్రి: యు.సూర్యనారాయణ (లేటు), డి.నెం.3-24, ఎండాడ, గీతమ్ కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం-530045. 6) **శ్రీమతి యు.సావిత్రమ్మ (హామీదారు),** భర్త: యు.సూర్యనారాయణ (లేటు), డి.నెం.3-24, ఎండాడ, గీతమ్ కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం-530045. 7) **మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజస్, మేనేజింగ్ పార్టనర్: జి.శ్రీనివాస రెడ్డి,** డి.నెం.9-29-15/7, ప్లాట్ నెం.4ఎ, నాల్గవ అంతస్తు, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.
**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.22-09-2011**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.31-08-2011** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.5,11,71,055/-** (అక్షరాల ఐదు కోట్ల పదకొండు లక్షల డెబ్బై ఒక్క వేల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.01.09.2011** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.14.02.2012**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.16-02-2012**న **(ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు)** మరియు **ది హిందూ: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.22-09-2011**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం, ఎండాడ, డి.నెం.3-24, సర్వే నెం.78/3 & 78/6 వద్ద ఎ.1.24 ఎకరాలు లేదా 6001.60 చ॥గ॥లు (0.62 సెంట్లు + 0.62 సెంట్లు) విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి లేటు శ్రీ యు.సూర్యనారాయణ గారి పేరున కలదు. (ఇప్పుడు లీగల్ వారసులు శ్రీ ఉప్పులూరి రాంబాబు మరియు ఇతరులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు).

**సర్వే నెం.78/3 లోని 0.62 సెంట్లు లేదా 3000.80 చ॥గ॥లు తనఖా పెట్టిన సమయానికి హద్దులు: తూర్పు:** మధు అప్పలరాజు & ఇతరులకు చెందిన భూమి, **పడమర:** ఉప్పులూరి ఈశ్వర రావు & ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం:** గోర్జ, **దక్షిణం:** సిరిగుడి సింహాచలం గారికి చెందిన భూమి. **వాస్తవంగా హద్దులు: తూర్పు:** ఇతరుల ఖాళీ భూమి మరియు కొబ్బరి తోట, **పడమర:** ఇతరుల ఖాళీ భూమి, **ఉత్తరం:** ఇతరుల ఖాళీ భూమి మరియు కొబ్బరి తోట, **దక్షిణం:** ఇతరుల ఖాళీ భూమి మరియు కొబ్బరి తోట.

**సర్వే నెం.78/6 లోని నివాస ఇంటితో గల 0.62 సెంట్లు లేదా 3000.80 చ॥గ॥లు తనఖా పెట్టిన సమయానికి హద్దులు: తూర్పు:** శ్రీ ఉప్పులూరి అప్పలనరసయ్య గారికి చెందిన భూమి, **పడమర:** శ్రీ పట్టి అప్పారావు గారికి చెందిన భూమి, **ఉత్తరం:** శ్రీ ఉప్పులూరి సీతప్ప మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** సిరిగుడి సింహాచలం గారికి చెందిన భూమి. **వాస్తవంగా హద్దులు: తూర్పు:** ఖాళీ భూమి మరియు ఎమ్.వి.వి. గ్రీన్ గార్డెన్ అపార్ట్‌మెంట్, **పడమర:** ఇతరుల ఖాళీ భూమి, **ఉత్తరం:** బి.టి. రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ఖాళీ భూమి మరియు కొబ్బరి తోట.

తేది: 06-06-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సీతం కళాశాలలో జరుగుతున్న 2(ఎ) గర్ల్స్ బెటాలియన్ ట్రైనింగ్ క్యాంప్



మాధవధార, జూన్ 6, ప్రభాతవార్త

స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పదోవ రోజు జరుగు తున్న యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో నేటితో ముగిసింది. ఈ సందర్భంగా 2(ఆంధ్ర) గర్ల్స్ బెటాలియన్ సి.ఓ కల్నల్ గోపెంద్ర మాట్లాడుతూ యువతకు నేటి సమాజంలో ఎటువంటి సవాలు ఉన్నాయో, వాటిని ఎలా ఎదుర్కోవాలో పేర్కొన్నారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్, దాని ప్రాముఖ్యత ఎన్‌సిసి అనేది పాఠశాలలు, కళాశాల ల్లోని విద్యార్థుల కోసం ఒక స్వచ్ఛంద సంస్థ, దాని మూలాలు ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి భావాన్ని పెంపొందించడంలో లోతుగా పొందుపరిచాయి. యువతను దేశ సేవకు అంకితం చేసే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఎన్‌సిసి ప్రాముఖ్యతను వివరించారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ మీసాల సత్యవేని, సుబేదార్ మేజర్ బొద్దే, పరమేశ్వర్ సింగ్, అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్స్ లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, థర్డ్ ఆఫీసర్ వెంకట రత్నం, లెఫ్టినెంట్ సంతోషి, థర్డ్ ఆఫీసర్ ఎ.వరలక్ష్మి, తులసి, లక్ష్మి ప్రసన్న, గౌరి, వెంకట రమణమ్మ, ధనశ్రీ, మూడు జిల్లాల నుంచి విచ్చేసిన అనగా (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) 600మంది ఎన్.సి.సి కాడెట్స్ పాల్గొన్నారు.

## సిక్కోలు సింహం కూన రవితో సనపల వరప్రసాద్ భేటీ

### కూన రవి విజయం పట్ల సనపల నేతృత్వంలో ఘనంగా సన్మానం



మాధవధార, జూన్ 6, ప్రభాతవార్త

ఆమదాలవలస శాసన సభ్యులు, మాజీ విప్ కూన రవికుమార్‌ను శ్రీకాకుళంలో గల ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, 50వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ గురువారం శ్రీకాకుళం జిల్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో 35వేల మెజారిటీతో గెలుపొందిన కూన రవి కుమార్‌ను వరప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కళింగ సామాజిక వర్గంనకు చెందినటువంటి కూన రవికుమార్‌ను రానున్న రోజులలో మంత్రి వర్గంలో చూడాలని ఆకాంక్షిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సుమారు 30వేల మంది ఓటర్లు కళింగ సామాజిక వర్గం నకు చెందిన ప్రజలు ఉన్నారని వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి దాదాపుగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచారని వరప్రసాద్ అన్నారు. భవిష్యత్తులో సిక్కోలు సింహం కూన రవి అత్యున్నత పదవులు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా కూన రవి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, వైకాపా పాలనకు ప్రజలు స్వస్తి పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సనపల రామచంద్ర రావు, చక్రి, పప్పల గౌరి, సీనియర్ న్యాయవాది సనపల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 10న జాబ్ మేళా

అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన టీజే కంపెనీకి సంబంధించి జాబ్ మేళా ఈనెల 10న నిర్వహించనున్నట్లు భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) తెలిపింది. సోమవారం ఉదయం పది గంటలకు రాంబిల్లి మండలం, హరిపురం భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ ఐటీఐ క్యాంపస్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా ఇంటర్వ్యూకు 18 నుంచి 35 ఏళ్ల లోపు యువతీ యువకులు హాజరు కావాలని తెలిపారు. పదవ తరగతి పాస్,ఫెయిల్ అయిన వారు ఆధార్ కార్డుతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. నెలకు జీతం రూ.14 వేలు ఉంటుందని, మరిన్ని వివరాలకు నెం.9849734615 సంప్రదించాలని కోరారు.

## 101 చీరలతో అమ్మవారి అలంకరణ



అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన తాకాసి వీధి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో జ్యేష్ఠ అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు సమర్పించిన 101 చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తాకాశి వీధి పెద్దలు యూత్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ట్రైనీ డీఎస్పీ భవ్య రెడ్డికి అభినందన కార్యక్రమం



అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

జిల్లాలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వెళ్తున్న ట్రైనీ డీఎస్పీ భవ్య రెడ్డిని గురువారం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు. 2022లో ఏపీపీఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై డీఎస్పీగా భవ్య రెడ్డి ఎంపికై పిటిసి అనంతపూర్‌లో శిక్షణ పొంది, ఫీల్డ్ శిక్షణ పొందేందుకు అనకాపల్లి జిల్లాకు కేటాయించబడ్డారని తెలిపారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ నుండి ఎస్.హెచ్.ఓ, సీఐ, అనకాపల్లి డి.ఎస్.పి చేసే విధులలో శిక్షణ పొంది, విధినిర్వహణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు, అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బందోబస్తు విధులు అంకితభావం, నిబద్ధతతో సమర్థవంతంగా ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ పొందారని అన్నారు. అనకాపల్లి, పరవాడ సబ్ డివిజన్ అధికారుల మార్గనిర్దేశంలో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సూచనలు సలహాలతో కేసుల దర్యాప్తులో ప్రావీణ్యం సాధించారని తెలిపారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్‌లో శిక్షణ పూర్తి చేసుకొని గ్రే హౌండ్స్‌లో శిక్షణ పొందేందుకు వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఆమెను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఇతర అధికారులు ట్రైనీ డీఎస్పీని అభినందించారు.

## శాఖ గ్రంథాలయంలో పాటల పోటీలు




డుంబ్రిగుడ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు బుధవారం శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత ఆధ్వర్యంలో పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల పురస్కరించుకొని విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నానని ఆమె అన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు ఆపాలి : గిరిజన సంఘం డిమాండ్

డుంబ్రిగుడ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త



డుంబ్రిగుడ మండలం అరకు సంత బయలు ల్లో గిరిజనేతరులు విచ్చల విడిగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకొని 1/70చట్టాన్ని విరుద్దంగా అరకు మెయిన్ రోడ్డు ఆనుకొని శాస్వత భవనాలు నిర్మించుకొంటు న్నారు. పంచాయితీ రెవెన్యూ అధి కారులు చూసి చూడనట్లు వ్యవరిస్తు న్నారు. గిరిజన చట్టాలు కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు గిరిజన చట్టాలను నీరుగారుస్తూన్నారు. తుతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటు న్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ జిల్లా కమిటిసభ్యులు పి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. కె.రామచంద్రరావు, కె.రామకృష్ణ, పి.మత్తు, పి.మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులతో ఇబ్బందులు..

యలమంచిలి, జూన్6, ప్రభాతవార్త

పట్టణంలో రాత్రి 9గంటల తరువాత ప్రభుత్వ మద్యం షాపులు మూసివేస్తున్నారు. ఆ తర్వాత విచ్చల విడిగా ఎక్కడపడితే అక్కడ మద్యం దొరకడంతో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని పోలీస్ ఉన్నది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని పోలీస్ అధికారులు తెలుపుతున్న పట్టణములో మాత్రం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవడానికి ముందు రావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి 9గం. తర్వాత మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పట్టణంలో ప్రధానంగా గ్రామీణ బ్యాంక్ సమీపంలో గల మద్యం దుకాణం పరమేశ్వరి థియేటర్ సమీపంలో గల మద్యం దుకాణం పెట్రోల్ బంకు వద్ద పాత సినిమా హాల్ వద్ద రాత్రిపూట బహిరంగంగానే మద్యం సేవిస్తున్న కనీసం పోలీసులు అటుగా చూడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతి అధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు.

## అమాత్య పదవి ఎవరిని వరించేనో...?

### సీనియారిటీ, అనుభవం, పోరాటాలు అయ్యన్న సొంతం...

7వ పేజీ తరువాయి...

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో అయ్యన్నపాత్రుడు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒకే పార్టీ నుంచి పదిసార్లు ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఏడుసార్లు గెలుపొందడం అరుదైన రికార్డుగానే చెప్పాలి. రాష్ట్ర కేబినెట్లో కీలక పదవులు చేపట్టిన అనుభవం ఉంది. ముఖ్యంగా 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి తెలుగు దేశం పార్టీ నాయకులకు చుక్కలు చూపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపైనే కాకుండా సాక్షాత్తు పార్టీ అధినేత చంద్రబాబు పైనే అక్రమ కేసులు బనాయించడంతో దేశం కేడర్ ఆత్మరక్షణలో పడిపోయింది. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని విమర్శించే సాహసం టీడీపీలో ఏ నాయకుడు చేయలేదు. ఈ తరుణంలో ముఖ్యమంత్రి జగన్ పై అయ్యన్న చేసిన పోరాటం అద్భుతమైనదనే చెప్పాలి. అనకాపల్లి జిల్లాలో కూచుని విమర్శలు చేయడం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు వేదికలపై జగన్ పై అయ్యన్న చేసిన విమర్శలు తెలుగు దేశం పార్టీ శ్రేణులలో ఆత్మస్థైర్యం నింపాయనే చెప్పాలి. చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసి ఫలానా జిల్లాలో బహిరంగ సభకు వెళ్లి జగన్ ప్రభుత్వంలోని అరాచకాలపై ప్రసంగించాలని కోరడం అయ్యన్నపై పార్టీ ఎంతగా ఆధార పడిందో అర్థం చేసుకోవచ్చు. జగన్‌పై అయ్యన్న విమర్శల దాడి చేసిన సందర్భంలో అయ్యన్న కుటుంబం చాలా ఇబ్బందులకు గురి అయింది. ఇంటిని కూల్చివేయడానికి ప్రయత్నాలు, అయ్యన్న, ఆయన కుమారుడు విజయ్‌ను పోలీసులు వెంటాడారు. అనేక కేసులు నమోదు చేశారు. తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియాను అయ్యన్న కుమారుడు విజయ్ హైదరాబాద్ కేంద్రంగా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విజయ్‌పై పలు కేసులు నమోదు చేశారు. అయ్యన్న కుటుంబంపై ఎన్ని కేసులు పెట్టినా ఎక్కడా తగ్గకుండా అయ్యన్న చేసిన పోరాటం గురించి పార్టీ కార్యకర్తలు ఇప్పటికీ గర్వంగా చెప్పుకుంటుంటారు. పార్టీకి ఇన్ని రకాల సేవలు అందించిన అయ్యన్నకు కీలకమైన మంత్రి పదవి ఖాయమని పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

### ఝాన్సీ లక్ష్మీబాయి... అనిత

తెలుగు దేశం పార్టీలో మహిళా నాయకురాళ్లకు కొదవలేదు. కానీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇద్దరు, ముగ్గురు మినహా తెలుగు మహిళల జాడ లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలిగా అనిత సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకం. జగన్ ప్రభుత్వంలోని మహిళా మంత్రులు దేశం పార్టీపై ముప్పేట దాడి చేస్తుంటే ఒకే ఒక్క ఆశాకిరణం అనిత. అన్ని జిల్లాలు కలియ తిరుగుతూ తెలుగు మహిళల్లో ఆత్మస్థైర్యం నింపారు. పోలీసులు అనేక అక్రమ కేసులు బనాయించారు. ఆమెను బలహీన పరచాలని అనిత వ్యక్తిగత విషయాలపై కూడా వైసీపీ సోషల్ మీడియా విరుచుకుపడింది. ఏ దశలోనూ అనిత బెదరలేదు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసారు. అనిత చేసిన ఐదేళ్ల కాలం పోరాటంకు ఏమిచ్చినా తక్కువే. ఝాన్సీ లక్ష్మీబాయి లా అనిత చేసిన పోరాటం అనకాపల్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. ఈమెకు మంత్రి పదవి ఖాయంగా దక్కనుంది.

### ఉత్తరాంధ్ర ఆశాకిరణం కొణతాల ..

జనసేన పార్టీలో సీనియర్ పొలిటీషియన్ కొణతాల తప్ప ఇంకొకరు లేరు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మూడు శాఖల మంత్రిగా ఆయన పని చేశారు. అలాగే పార్లమెంటు సభ్యునిగా కొణతాల సేవలను నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వినియోగించుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమస్యల పై పరిపూర్ణమైన అవగాహన ఆయనకు ఉంది. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి పై పవన్ దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కొణతాల జనసేనలో చేరడంతో పవన్ కళ్యాణ్ చాలా ఆనందం వ్యక్తం చేశారు. విశేష రాజకీయ అనుభవం ఉండడమే కాకుండా ఉత్తరాంధ్ర సమస్యలపై అవగాహన ఉన్న కొణతాల సేవలను తాము వినియోగించుకుంటామని ఎన్నికల ముందే పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ నేపథ్యంలో జనసేన కోటాలో ఉత్తరాంధ్ర నుంచి కొణతాలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఏదేమైనప్పటికీ తెలుగు దేశం, జనసేన పార్టీలకు మూల స్తంభాలు వంటి నాయకులు మన జిల్లాలో ఉండడం గొప్ప విషయం. ఈ ముగ్గురికీ మంత్రి పదవులు దక్కాలని ఆశిద్దాం.

## ఆశ్రమ పాఠశాలల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

డుంబ్రిగుడ, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురు అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం అర్జున్ పత్రిక ప్రకటన ద్వారా బుధవారం తెలిపారు. మా పాఠశాలలో మంచి నైపుణ్యతమైన విద్య సౌకర్యాలతో పాటు డిజిటల్ విద్యా బోధన వహిస్తున్నామని ఆయన అన్నారు. ఖాళీల వివరాలు మూడవ తరగతి 40, నాలుగో తరగతి 40, ఐదవ తరగతి38, ఆరవ తరగతి 37, ఏడవ తరగతి 14, 8వ తరగతి 9, 9వ తరగతి 9, పదవ తరగతి16, ఖాళీలు ఉన్నాయని తల్లిదండ్రులు గమనించి పాఠశాలకు సంప్రదించాలని ఆయన అన్నారు. సంప్రదించవలసిన పూర్తి సెల్ నంబర్లు 9490364730, 942345242, 9494518710 సంప్రదించాలని ఆయన అన్నారు.

## గుర్రంపాలెం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 6, ప్రభాతవార్త

ఈనెల 7న శుక్రవారం ఉదయం 9గం.నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు 33/11కెవి సబ్‌స్టేషన్ గుర్రంపాలెంలో మరమ్మత్తులు నిర్వహించుట కొరకు 11 కెవి ఊడిఎ1, 11 కెవి ఐడివి 2, 11 గుర్రంపాలెం, 11కెవి అక్కిరెడ్డిపాళెంపై విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున కింది ప్రాంతాలైన గుర్రంపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, సారిపల్లి, జంగళపాలెం, చిక్కాలపేట, ముడపాక, గోవిందపురం, నీలకంతపురం, అక్కిరెడ్డిపాళెం, జుట్టాడా, వాలిమేరక తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

పీఎం పాలెం, జూన్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ (జిఐసిఈ), విశాఖపట్నం వారి క్యాంపస్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంది. జీఐసీఈ ప్రిన్సిపాల్ డా.కేవీ రమణ అధ్యక్షత వహించారు. పర్యావరణ దినోత్సవం-2024 థీమ్ గురించి ఆయన వివరించారు. పర్యావరణాన్ని మెరుగుపరచడానికి భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థితిస్థాపకత. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.చిన్నారావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్నం, ఫ్యాక్టరీల శాఖ, ఎ.పి. ముఖ్య అతిథి సంస్థలో, చుట్టుపక్కల సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించే పరిశ్రమలు, కంపెనీల పక్షాన స్థిరమైన అభివృద్ధి లక్ష్యం, పర్యావరణ సామాజిక అభివృద్ధి, కార్పొరేట్ సామాజిక బాధ్యత గురించి జిఐసిఈ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లోని ఎల్ అండ్ డి సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (శిక్షణ) సిహెచ్ వి.సోమయాజులు హాజరయ్యారు. గౌరవ అతిథి సభను ఉద్దేశించి మంచి పర్యావరణాన్ని కాపాడుకోవడం, ప్రాముఖ్యత గురించి వివరించారు. జిఐసిఈలో నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2024 వేడుకల గురించి పాఠ్యప్రణాళిక సమన్వయకర్త (సేఫ్టీ కోర్సులు) ఎ.వరహాలు వివరించారు. వేడుకలు జిఐసిఈ క్యాంపస్‌లోని ప్రముఖులచే "చెట్టు పెంపకం" ద్వారా జరుగుతాయి డా.బి.వి.లక్ష్మణరావు హెడ్, కెమ్. ఇంజనీర్ జిఐసిఈ బి-బ్లాక్ దగ్గర ఒక మొక్కను నాటింది. జెపి రెడ్డి, దామోదర్, డా.ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్ హెచ్‌ఓఎస్ ప్రశాంతి, సీహెచ్ఎస్ ప్రసాదరావు, డి.తులసీరావు, ఫ్యాకల్టీ (సేఫ్టీ కోర్సులు) జీఐసీఈ సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలకు పెద్దఎత్తున విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొత్తపేట తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, జూన్6, ప్రభాతవార్త

నేడు 33/11కె.వి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి యలమంచిలి పట్టణంలో నాలుగవ ఫీడర్ లైన్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు క్రింది గ్రామాలకు కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. యలమంచిలి పట్టణంలో కొత్తపేట, మిలిటరీ కాలనీ, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మధురానగర్ నాగేంద్ర కాలనీ కోర్టు పేట భవనం వీధి గాంధీనగర్ ద్వారకా నగర్ శేష గడ్డ శివాలయం వీధిలో, విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## సుందరపు విజయ్‌కుమార్ ఇంటి వద్ద కోలాహలం..

యలమంచిలి, జూన్6, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అచ్యుతాపురంలో నివాసం ఉంటున్న సుందరపు విజయ్ కుమార్ ఇంటికి అభిమానుల తాకిడితో కోలాహలంగా మారింది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా సుందరపు విజయ్ కుమార్ విజయం సాధించడంతో కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్‌కి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తున్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ కార్యకర్తలు అభిమానులతో ఉత్సాహంగా గడుపుతున్నారు. ప్రతి గ్రామంలో గల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతానని తెలుపుతున్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వైసీపీ పాలనలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నామని ఈసారి గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

## గ్రంథాలయాలు వేసవి విజ్ఞాన కేంద్రాలు

గొలుగొండ, జూన్ 6, ప్రభాతవార్త




వేసవిలో విద్యార్థులు ఆకతాయిగా గ్రామాల్లో తిరగకుండా స్థానిక గ్రంథాలయాల్లో లభించే విజ్ఞాన పుస్తకాలను చదువు కోవాలని గ్రంథాలయ అధికారి రాజ బాబు అన్నారు. గ్రంథాలయాలు ఈ వాసవిలో విజ్ఞాన కేంద్రాలుగా విద్యార్థు లకు అలవాటు చేస్తున్నట్లు తెలిపారు. గత నెల రోజులుగా చెవి శిక్షణ శిబిరం కొనసాగుతూ వస్తుందని అన్నారు. ప్రతినిత్యం విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి తోటి పిల్లలతో చదవటం, మాట్లాడటం ప్రముఖ విషయాలపై చర్చించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు

మాధవధార, జూన్ 6, ప్రభాతవార్త




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు సీతం, సత్య కళాశాలలు వివిధ రకాల మొక్కను నాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ భూషణ్ మాట్లాడుతూ పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు" అని మనం చెట్ల మీద చాలా ఆధారపడి ఉన్నాము, చెట్లు లేకపోతే మనం బ్రతకలేము, చెట్లు మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్‌ని ఇస్తాయి. చెట్ల వల్ల మనకు చాలా లాభాలు ఉన్నాయి. చెట్లు వర్షాలు పడడానికి సహాయం చేస్తాయని చెట్లనుండి చాలా మందులు తయారవుతాయి. ఎన్నో రోగాలకు ఔషాధాలు చెట్ల నుండే తయారవుతాయి. చెట్ల నుండి వచ్చే కట్టలతోనే మనకు మంట వస్తుంది. చెట్లు లేకపోతే మనుగడ లేదు. చెట్లు లేకపోతే అస్సలు జీవమే లేదు అంటూ పర్యావరణానికి సంబంధించిన చెట్లు కోసం ప్రసంగించారు. 2(ఎ) గర్ల్స్ బాట్టలియన్ సి.ఒ కాల్నోల్ గోపెంద్ర మాట్లాడుతూ 1973లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకు న్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జూన్ 5న వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుం టున్నారు అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మజ్జి శశి భూషణ, 2(ఎ) గర్ల్స్ బట్టాలియన్ సి.ఒ కాల్నొల్ గోపెంద్ర, క్యాప్టన్ ఏమ్ సత్యావెని, ఐటి, సీతం, సత్య ఎన్.ఎన్.సి కేడెట్స్ పాల్గొన్నారు. సత్యా గ్రూప్ ఆఫ్ ఎద్యుకేషన్ ఇన్స్టూషన్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు జరిగాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు సీతం, సత్య కళాశాలలు వివిధ రకాల మొక్కను నాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ భూషణ్ మాట్లాడుతూ పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు" అని మనం చెట్ల మీద చాలా ఆధారపడి ఉన్నాము, చెట్లు లేకపోతె మనం బ్రతకలేము, చెట్లు మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్ని ఇస్తాయి. చెట్ల వల్ల మనకు చాలా లాభాలు ఉన్నాయి. చెట్లు వర్షాలు పడడానికి సహాయం చేస్తాయని చెట్లనుండి చాలా మందులు తయారవుతాయి. ఎన్నో రోగాలకు ఔషాధాలు చెట్ల నుండే తయారవుతాయి. చెట్ల నుండి వచ్చే కట్టలతోనే మనకు మంట వస్తుంది. చెట్లు లేకపోతే మనుగడ లేదు. చెట్లు లేకపోతే అస్సలు జీవమే లేదు అంటూ పర్యావరణానికి సంబంధించిన చెట్లు కోసం ప్రసంగించారు. 2(ఎ) గర్ల్స్ బాట్టలియన్ సి.ఒ కలనేల్ గోపెంద్ర మాట్లాడుతూ 1973లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5న వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మజ్జి శశి భూషణ 2(ఎ) గర్ల్స్ బట్టాలియన్ సి.ఒ కలనేల్ గోపెంద్ర, క్యాప్టన్ ఏమ్ సత్యావెని ఎప్నెంట్ మజ్జి వరలక్ష్మి, సీతం, సత్య ఎన్.ఎన్.సి కేడెట్స్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు



పీఎం పాలెం, జూన్ 6, ప్రభాతవార్త

డా.టి.రమేష్, రాష్ట్ర ప్రభుత్వ టి.బి. సంయుక్త సంచాలకులు, విజయవాడ వారు, డా.పి. జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు అడల్ట్ బి.సి.జి వాక్సిన్ విశాఖపట్నం జిల్లాలో ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షించుటకు వివిధ పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దీనిలో భాగంగా విద్యానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలో శ్రామిక వీధి సచివాలయం, కాగితపు వారి వీధి సచివాలయం, విద్యానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ఐఎల్ఆర్ వాక్సిన్ కూలర్ పరీక్షించి పలు సూచనలు చేశారు. ఆయన సమక్షంలోనే కొంతమంది మధుమేహ వ్యాధిగ్రస్తులకు, టి.బి.వ్యాధిగ్రస్తులకు వాక్సినేషన్ వేయడం జరిగింది. తదుపరి లాసన్స్ బే కాలనీలో సందర్శించి అక్కడ ఆరోగ్య సిబ్బందికి వాక్సిన్ వేసే విధానం, వాక్సిన్ సిక్స్ ప్రియారిటిస్ లబ్ధిదారులకు ఎవరికి వాక్సిన్ వేయాలనేది ఆరోగ్య సిబ్బందికి అవగాహన కలుగ చేశారు. తదుపరి ఎంవిపి కాలనీ సందర్శించి అక్కడ వాక్సిన్ ఏ విధంగా జరుగుతుంది. అనేది తెలుసుకుని వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరదలు ఎదుర్కోటానికి సిద్ధంగా ఉండండి

### కంట్రోల్ రూములు ఏర్పాటు చేయండి -నిత్యావసరాలు ముందుగానే సరఫరా చేయండి : జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు,జూన్6,ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో ముంపు మండలాలైన చింతూరు, విఆర్ పురం, కూనవరం, ఏటపాక మండలాలకు వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనే విధంగా ముందస్తు కార్యక్రమాలు ఏర్పాటు కొరకు గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కంటే అధిక వర్షపాతం నమోదు కావడం, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ఎటువంటి విపత్కర పరిస్తితులనైనా ఎదుర్కోడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. గత రెండేళ్లుగా వరదలలో విధులు నిర్వహించిన రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరేను గతంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ప్రతి ముంపు మండల కేంద్రంలోని వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగిందని ముందస్తుగా మూడు నెలలకు సరిపడా పాటు రేషన్‌ను పంపిణీ చేయడం, జిసిసి గోడాన్ లలో భఫర్ స్టాక్ ఏర్పాటు చేయుట, పెట్రోల్ ఆయిల్ అందుబాటులో ఏర్పాటు చేయుట, లాంచీలు ట్రాక్టర్లు అందుబాటులో ఏర్పాటు చేయుట, వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు, వరదలకు దెబ్బతిన్న ఇళ్ళ సర్వే, వ్యవసాయం దెబ్బతిన్న రైతుల పొలాల సర్వే, జెసిబిలు, ప్రోక్లైన్లు, రంపపు బ్లేడులు అందుబాటులో ఏర్పాటు చేయుట, వరదలు వచ్చినప్పుడు కరెంటు నిలిపివేసి వరదలు తగ్గిన వెంటనే తిరిగి పునరుద్దించుట, మొదలగు చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ప్రతి మండలంలోని అందుబాటులో ఉంచడం జరిగిందని, ముఖ్యంగా సమాచార వ్యవస్థ దెబ్బ తింటుందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలను ఎదుర్కోవటానికి ఆయా శాఖలు వరదలకు ముందు, వరదల సమయంలో, వరదల తరువాత చేయవలసిన కార్యక్రమాల ప్రణాలికలను సిద్ధం చేసి నివేదికల సమర్పించాలని ఆదేశించారు. అతి తీవ్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని, ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సరిపడనంత రేషన్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అవసరమైన పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచాలని జేసి భావన వశిస్ట్‌కు సూచించారు. ఇప్పటికే భఫర్ స్టాక్ సిద్ధం చేశామని, వాటిని మారేడు మిల్లి, అరకులో ఉన్న స్టాక్ కేంద్రాలకు తరలించామని జేసి వివరించారు. నాలుగు మండలాలకు చెందిన సుమారు ఐదారువేల మంది గ్రామస్తులు రోడ్ల పక్కన నివాశాలు ఏర్పాటు చేసుకుంటారని వారికి అవసరమైన టెంట్లు, తార్పాలిన్లు అందజేయాలని ఆయా మండలాల తహశీల్దార్లను, చింతూరు పిఒ చైతన్యను ఆదేశించారు. నాలుగు మండలాలలో 62 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని, 16 బొట్లను సిద్ధం చేసామని సంబంధిత తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశామని పిఒ వివరించారు. అదేవిధంగా అవసరమైన బోర్ మెటీరియల్ సిద్ధం చేయాలని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను, ఎప్పటికప్పుడు వరద స్థాయిలను తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్, ఫినాయిల్, పారిశుధ్య కార్మికులను సిద్ధం చేయాలని, డిపిఓను, గజ ఈతగాల్లను సిద్ధం చేయాలని, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కటింగ్ బ్లేడ్లను, జేసిబి, ప్రోక్లైన్లను సిద్ధం చేసుకుని పడిపోయిన చెట్లను, కొమ్మలను వెంటనే తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులను, రోడ్లపై నిలచిన మట్టి బురదను తొలగించాలని అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరదల అనంతరం పంట నష్టాలను అంచనా వేయాలని, గృహ నష్టాలను అంచనా వేయాలని, విధ్యుత్, రహదారుల నష్టాలను అంచనా వేయాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, సమాచార వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసు, ఐటిడిఎ వద్ద ఉన్న సేటిలైట్ ఫోన్లను వినియోగించి సమాచారం చేరవేయడం జరుగుతు0దన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్., ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, వరద భాదితులను ముందుగానే బలవంతంగా అయినా పునరావాస కేంద్రాలకు తరలించడం ద్వారా ప్రమాద తీవ్రత తగ్గుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు, రంపచోడవరం, చింతూరులలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, నాలుగు ముంపు మండలాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, 24గం.లు పని చేసే విధంగా సిబ్బందిని నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.



## పట్టణంలో వరుస చోరీలు

### భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు

యలమంచిలి, జూన్6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఈ మధ్యకాలంలోనే వరుసగా చోరీలు జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాలమ్మ తల్లి గుడిలో ఉండిలను పట్టపగలు మధ్యాహ్నమే చోరీ గురయ్యాయి ఇది ఇలా ఉండగా బుధవారం రాత్రి పట్టణంలోని రంగవారి వీధిలో నివాసం ఉంటున్న హైమావతి ఇంటిలో చోరీ జరిగి 500 గ్రాములు వెండి అపరిచిపోయినట్లు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. క్లూస్ టీం సంఘటన సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాపినాయుడు తెలిపారు.

## ప్రజలందరికీ ధన్యవాదాలు : ప్రగడ నాగేశ్వరరావు

యలమంచిలి, జూన్6, ప్రభాతవార్త



రాష్ట్రం అభివృద్ధి కోరుకుంటూ ప్రజలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ, మీద నమ్మకంతో కూటమి అభ్యర్థులను ఘనవిజయం సాధించే విధంగా తమ ఓటు ద్వారా మద్దతు తెలిపినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం కూటమి ఘనవిజయం సాధించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ యలమంచిలి చరిత్రలోనే కనీవినీ ఎరుగని మెజారిటీ నిచ్చి కూటమి అభ్యర్థిని విజయానికి తోడ్పాటునిచ్చిన నాయకులు కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి నిర్మాణం పోలవరం నిర్మాణం రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమనే తిరిగి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మపరిరక్షణే మనందరి లక్ష్యం

ఎస్.రాయవరం, జూన్ 6, ప్రభాతవార్త



హిందూ ధర్మపరిరక్షణే మనందరి లక్ష్యమని సమరసత సేవా పౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత అన్నారు. గురువారం మధ్యాహ్నం తిమ్మాపురం శ్రీ సీతారామస్వామి ఆలయంలో సమరసత సేవా పౌండేషన్ మండల విస్తృత స్థాయి సమావేశంను ఆమె ప్రారంభించారు. జూన్ మాసంలో సభ్యులు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను ఆమె వివరించారు. ఈ నెల పదవ తేదీ నుండి ఇరవై ఐదవ తేదీ వరకు పదహారవ విడత ఇంటింట ధర్మప్రచారం కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఏకాదశి రోజున నగర సంకీర్తన, పౌర్ణమి రోజున సామూహిక హారతి కార్యక్రమం చేయాలని సూచించారు. మత మార్పిడి జరిగిన కుటుంబాలతో సత్సంబధాలు కొనసాగించి, వారిని స్వధర్మంలోకి వచ్చేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. హిందూ ధర్మపరిరక్షణలో మనమంతా భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం మండల కన్వీనర్ ముత్తా గోవిందరావు, పాయకరావుపేట ఖండ ధర్మప్రచారక్ కట్టా వీరబాబు, జిల్లా పరియోజన సహ కన్వీనర్ పిల్లి శ్రీరాములు, మండల మహిళా సహ కన్వీనర్ సుందరపు శ్రీదేవి, మండల సహ కన్వీనర్ బత్తుల వీరభూషణం, చిందాడ రామోజీ, నాగం వాసు, ఏ సాయి రామరాజు, అప్పల నర్సమ్మ, ప్రసాదుల పార్వతి పాల్గొన్నారు.

## పేదలకు హెచ్ ఆర్‌పిసిఏ నిత్యావసర సరుకులు పంపిణీ

### ఆర్థిక సహకారం అందించిన కాపుగంటి సమన్

అరకులోయ, జూన్ 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న మానవ హక్కుల నేరం నిరోధక సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి ఆధ్వర్యంలో గురువారం పేదలకు నిత్యాసర సరుకులను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా మండలంలోని పద్మాపురం పంచాయతీ కేంద్రంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి సుమారు వందమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులను స్థానిక జ్యువెలరీ వ్యాపారి కాపుగంటి సుమన్ ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు సహకారం అందించిన వ్యాపారి సుమన్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, సుక్ర, పి.బి.శ్రీనివాస మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, జూన్ 6, ప్రభాతవార్త



విజయవాడ తాడేపల్లిగూడెంలో రాష్ట్ర ఆపద్దర్మ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తన కుటుంబంతో మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతాభివందనములు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగం అఖండ విజయం సాధించిన సంగతి విధితమే. ఈ మేరకు ఆయన పార్టీ అధ్యక్షుడు, ఆపద్దర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. కాగా పార్టీ తరపున అరకు ఎమ్మెల్యేగా గెలుపొందిన రేగం మత్స్యలింగంకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించి తన శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న అరకు ఎంపి డా.గుమ్మ తనూజరాణి

అరకులోయ, జూన్ 6, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎస్టి రిజర్వు కాబడిన అరకు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యురాలిగా విజయం సాధించిన డా.గుమ్మ తనుజారాణి గురువారం తన భర్త వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్‌తో మొట్టమొదటిసారిగా వైసిపి పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతాభి వందనములు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా మహాకూటమి సవాళ్లను సమర్ధవంతముగా ఎదుర్కొని అరకు పార్లమెంట్ సభ్య రాలిగా విజయం సాధించినందుకు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి, ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా ఆదివాసి గిరిజన మన్య ప్రాంతపు సమస్యల కొరకు భారత పార్లమెంట్‌లో గిరిజన వాణిని వినిపించాలని ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షించారు.

## మలేరియా మాస ఉత్సవాలు

గొలుగొండ, జూన్6, ప్రభాతవార్త



గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చోద్యం విహెచ్‌సి పరిధిలో మలేరియా మాస ఉత్సవాలు నిర్వహించారు. పీహెచ్సీ వైద్యాధికారి డా.శ్యామ్ కుమార్ ఈ సంద ర్భంగా చోద్యం గ్రామంలో మలే రియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధు లకు కారణమైన దోమల లార్వా పై ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అవగాహనతో కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే ఆర్థిక ఇబ్బందులు దరిచేర వని డాక్టర్ అన్నారు. ప్రజల ఆరోగ్యమే ఆరోగ్య శాఖ లక్ష్యమని ఈ సీజన్లో దోమల వ్యాప్తి చెందకుండా లార్వాను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని సూచించారు. దోమల ఉత్పత్తి నుండే అధికంగా ప్రారం భమవుతుందని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాల పరిశుభ్రతతో పాటు వాడే పాత్రలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. నీళ్లనిలువ ఉండకుండా ప్రతీవారం డ్రై డేగా ఆచరించాల న్నారు. కార్యక్రమంలో పరిస్థితిని బట్టి వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా.శ్యామ్, ఎంపిహెచ్ఎ జై కృష్ణ, ఏఎన్ఎం నూక రత్నం, ఆశా వర్కర్లు హాజరయ్యారు.

## గ్రంథాలయంలో కొనసాగిన సమ్మర్ క్యాంపు

నర్సీపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్ పద్మ పద్యాలు చెప్పించి వాటి అర్థాలను వివరించారు. రోలుగుంట జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఎస్ఏ సీహెచ్.రాంకుమార్ మనం వాడుతున్న కాగితం ఏ విధంగా తయారు చేస్తారో వివరించారు. చెట్లను నరకడం తగ్గించాంటే మనం కాగితాలు వృధా చేయకూడదని చెప్పారు. బలిఘట్టం జెడ్పీహెచ్ఎస్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు శ్రీను బొమ్మలు వేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.

## ఎంపీ సీఎం రమేష్‌ను, ఎమ్మెల్యే అయ్యన్నను కలిసిన కర్రి సాయికృష్ణ

మునగపాక, జూన్ 6, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన సీఎం రమేష్,నర్సీపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన చింతకాయల అయ్యన్నపాత్రుడు భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల మునగపాక టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రమేష్‌ను ఆయన తనయుడు రిత్విక్‌ను అలాగే అయ్యన్నపాత్రుడును గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడే నూతన ప్రభుత్వంలో సీఎం రమేష్‌కు కేంద్రమంత్రిగా అవకాశం కల్పించే సూచనలు కనిపిస్తున్నా యని వారి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విల్లూరి నర్సింగరావు, ఆడారి కన్నారావు, వేగి దేవత నాయుడు, పెంట కోట శ్రీరామ్ మూర్తి, ఆడారి లక్ష్మణరావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పల్లాకు అభినందనల వెల్లువ

### జనసంద్రంగా గాజువాక తెదేపా కార్యాలయం -నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లా -గాజువాకను ప్రగతి పథంలో నడిపిస్తా -నెలరోజుల్లోనే అగనంపూడి టోల్ ప్లాజాను ఎత్తేసేందుకు చర్యలు -స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వం : ఎమ్మెల్యే పల్లా

గాజువాక, జూన్ 6, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన కూటమి నేతలు, కార్యకర్తలతో గాజువాక తెదేపా కార్యా లయం జనసంద్రాన్ని తలపించింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడనంతగా పల్లాకు మెజారిటీ రావడంతో ఇటు కూటమి శ్రేణుల్లోనూ, అటు వర్తక, వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధులు సైతం ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యాలయానికి తరలి వచ్చారు. కూటమి నేతలు, శ్రేణుల మధ్య భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పల్లా మీడియాతో మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని అన్నారు. ఇంతటి ఘన విజయాన్ని చేకూర్చిన నియోజకవర్గ ప్రజలకు,కూటమి శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నికల ప్రచారంలో తాను ఏవైతే హామీలిచ్చానో వాటన్నింటినీ అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని అయినప్పటికీ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఈ ఎన్నికలు రుజువు చేశాయన్నారు. మంత్రి పదవిని ఆశిస్తున్నారా అన్న మీడియా ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. పదవిని అధిరోహించే శక్తి తనకున్నప్పటికీ నిర్ణయాలన్నవి అధిష్టానం చూసుకుంటుంది అని చెప్పారు. తనకు వెన్నంటే ఉంటూ విజయానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి మెజారిటీ రావట%శీ%పై అధినేత చంద్రబాబు కూడా అభినందించారని చెప్పారు. గాజువాక ఖ్యాతి దేశానికి తెలిసేలా తనకు అఖండ మెజారిటీనిచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పిఏసీ సభ్యుడు కోన తాతారావు, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జీవీఎంసీ తెదేపా ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులు, మహిళలు, అభిమానులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలసలో గ్రామ దేవతను దర్శించుకున్న సదానంద యూత్

### వీధుల్లో భారీ సంబరాలు

భీమునిపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపువలస జీవీఎంసీ 1వవార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ గెలుపు సందర్భంగా, మా నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అత్యధిక మెజారిటీ వచ్చిన సందర్భంలో ఈరోజు అనగా గురువారం ఉదయం 1వ వార్డు నాయకులు కార్యకర్తలు సదానంద యూత్ అంతా కలిసి తమ గ్రామ దేవత అయినటువంటి శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ తల్లిని దర్శించుకుని అదే రోజు సాయంత్రం మా విజయానికి కారణమైనటువంటి 1వ వార్డు కొత్తపేట ప్రజలకు భారీ ర్యాలీతో వెల్లి వార్డు సభ్యులను ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట ప్రజలు కూడా శాలువా కప్పి, కేక్ కటింగ్ చేపించి నాయకులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో గరే సదానంద మాట్లాడుతూ ఈ విజయానికి కృషి చేసిన మీ అందరికీ ఎవరికీ ఏ అవసరం వచ్చినా మన పార్టీ అండగా ఉంటుంది అని ఎవరికి ఎటువంటి ఇబ్బంది రాకుండా మేము చూసుకుంటామని వార్డు నాయకులు తరుపున గరే సదానంద మాట్లాడుతూ కృతజ్ఞత లు తెలుపారు. ఈ కార్యక్రమంలో తమ్మిన సూరిబాబు, మద్దిల దేవుళ్ళు, చిలక నర్సింగరావు, ఈవిఆర్, పందిరి నాని బాబు, దొంతల పైడిరాజు, చోడి వినోద్ మొదలగు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓడిపోయినా ప్రజల పక్షాన ఉంటాం : నర్సీపట్నం బీఎస్పీ అభ్యర్థి నాగరాజు

నర్సీపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



ఈ ఎన్నికల్లో తాము ఓడిపోయినప్పటికీ ప్రజల పక్షాన ఉంటామని నర్సీపట్నం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొట్టా నాగ రాజు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం ప్రజలందరికీ, బీఎస్పీ పార్టీ నాయకులకు పార్టీ కార్యకర్తలకు తనకు ఓటేసినటువంటి ఓటరులందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మేము ఓడిన ప్రజల పక్షాన ఉండి, నిరంతరం ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే ఏదైతే తెలుగుదేశం పార్టీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిందో ఆ హామీలన్ని కూడా నెరవేర్చాలన్నారు. ప్రజలందరికీ ఏ కష్టం వచ్చినా, నష్టం వచ్చిన మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇస్తున్నాము. ఎందుకంటే మేము గెలిచినా, ఓడిపోయినా ప్రజల కోసమే మేము సేవకులుగా ఉంటామని, నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు మమ్మల్ని మూడవ స్థానంలో నిలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో గెలుపొందిన చింతకాయల అయ్యన్నపాత్రుడుకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మపరిరక్షణే మనందరి లక్ష్యం

ఎస్.రాయవరం, జూన్ 6, ప్రభాతవార్త

హిందూ ధర్మపరిరక్షణే మనందరి లక్ష్యమని సమరసత సేవా పౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత అన్నారు. గురువారం మధ్యాహ్నం తిమ్మాపురం శ్రీ సీతారామస్వామి ఆలయంలో సమరసత సేవా పౌండేషన్ మండల విస్తృత స్థాయి సమావేశంను ఆమె ప్రారంభించారు. జూన్ మాసంలో సభ్యులు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను ఆమె వివరించారు. ఈ నెల పదవ తేదీ నుండి ఇరవై ఐదవ తేదీ వరకు పదహారవ విడత ఇంటింట ధర్మప్రచారం కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఏకాదశి రోజున నగర సంకీర్తన, పౌర్ణమి రోజున సామూహిక హారతి కార్యక్రమం చేయాలని సూచించారు. మత మార్పిడి జరిగిన కుటుంబాలతో సత్సంబధాలు కొనసాగించి, వారిని స్వధర్మంలోకి వచ్చేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. హిందూ ధర్మపరిరక్షణలో మనమంతా భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం మండల కన్వీనర్ ముత్తా గోవిందరావు, పాయకరావుపేట ఖండ ధర్మప్రచారక్ కట్టా వీరబాబు, జిల్లా పరియోజన సహ కన్వీనర్ పిల్లి శ్రీరాములు, మండల మహిళా సహ కన్వీనర్ సుందరపు శ్రీదేవి, మండల సహ కన్వీనర్ బత్తుల వీరభూషణం, చిందాడ రామోజీ, నాగం వాసు, ఏ సాయి రామరాజు, అప్పల నర్సమ్మ, ప్రసాదుల పార్వతి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శిరీషను కలిసిన తెలుగుదేశం మండల నాయకులు

చింతూరు, జూన్ 6, ప్రభాతవార్త



మిరియాల శిరీషను ఆమె స్వగ్రామంలో చింతూరు మండలానికి చెందిన తెలుగుదేశం మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రామారావు, వెంకటేశ్వర రావు, సాల్మన్ రాజు, శ్రీరామ్, నరసింహారావు, అమ్మయ్య, రామారావు, ఆసిఫ్ తదితరులు ఆమెను మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి అభినందించారు.

## పచ్చదనానికి పాతరేస్తున్నా చర్యలేవి ..!

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఉన్నగ్రీన్ బెల్ట్ ఆక్రమణల పర్వం కొనసాగుతున్నా జీవీఎంసీ అధికారులకు చీమ కుట్టినట్టే లేదు. విలువైన గ్రీన్ బెల్టు ను దర్జాగా అక్రమార్కులు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులకు పట్టనట్టు ఉంది. పచ్చదనం ప్రాముఖ్యతను తెలిసేలా నగరాన్ని నందన వనంగా మార్చుతున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆశయాలపై నీళ్లు చల్లేలా గ్రీన్ బెల్టు ను కబ్జా చేసి పచ్చదనానికి పాతరేస్తున్న 'అక్రమార్కులు' వారికి అండగా నిలబడిన అవినీతి అధికారులపై చర్యలేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారిలో రాకపోకలు సాగించే వాహనాల కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీలుగా గతంలో గ్రీన్ బెల్టును రూపకల్పన చేశారు. ఎప్పటికప్పుడు అందులో చెట్లను నాటుతూ పచ్చదనం పరిరక్షణకు చర్యలు తీసుకోవల్సి ఉంది. గ్రీన్ బెల్టుకు ఆనుకొని నిర్మాణాలు, పలు షోరూములు, వివిధ సంస్థలు రావడంతో ఆక్రమణల పర్వం మొదలైంది. కొందరైతే ఏకంగా గ్రీన్ బెల్టులోకి వచ్చి భారీ నిర్మాణాలనే చేసేస్తున్నారు. పచ్చని చెట్లను తొలగించి వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. అదే రీతిలో జీవీఎంసీ, జోన్-2 పరిధిలో ఆరిలోవ, హెల్త్ సిటీలో గ్రీన్ బెల్టును కబ్జా చేసి అందులో ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నారు. అలాగే విశాలాక్షినగర్‌లో నాటు కోళ్ల అమ్మే ప్రాంతంలో కూడా గ్రీన్ బెల్టును కబ్జా చేశారు. నగరంలో యథేచ్ఛగా గ్రీన్ బెల్టు కబ్జా జరుగుతున్న సంబంధిత జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ ఉన్నతాధికారులు కానీ చర్యలు చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

### హెల్త్ సిటీలో గ్రీన్ బెల్టు ఆక్రమణ... ఆసుపత్రి నిర్మాణం కనపడదా..

విశాఖ నగరంలోని జోన్-2, ఆరిలోవ హెల్త్ సిటీలో భారీ అక్రమ నిర్మాణం జరుపుతున్నారు. గ్రీన్ బెల్టును సైతం కబ్జా చేసి ఆందులో ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నా అధికారులు కళ్ళు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్టును కబ్జా చేసి మరీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టుతున్నా సంభందిత జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వాళ్ళ ఉద్యోగ బాధ్యత అర్థం అవుతుంది. అక్రమార్కులు ఇంకొంచెం ముందుకు అడుగులేసి సెట్ బ్యాక్స్ వదలకుండా ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నా అధికారులు ఉలకరేమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రీన్ బెల్టు కబ్జా చేయడానికి అలాగే ఆసుపత్రి నిర్మాణంలో అవకతవకలను పట్టించుకోకుండా ఉండడానికి గాను సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కుల నుండి భారీ ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్పా చర్యలు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. పచ్చదనానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టులో అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

### విశాలాక్షినగర్‌లోనూ అదే తంతూ..

జాతీయ రహదారికి ఆనుకుని విశాలాక్షినగర్లోనూ గ్రీన్ బెల్టును కబ్జా చేశారు. విశాలాక్షినగర్‌లో నాటు కోళ్ళ అమ్మే ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని చదునుచేసి కబ్జా చేయడంతో పాటుగా నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి అది ప్రయివేటు స్థలంగా చెప్పుకోవడం విశేషం. దీనిపై అధికారులకు పలు ఫిర్యాధులు అందడంతో రెవెన్యూ అధికారులు స్పందించి ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఉన్న నిర్మాణాలను మాత్రం తొలగించలేదు. ఎప్పటికప్పుడు కబ్జాకు గురైన గ్రీన్ బెల్టు స్థలాన్ని స్వాధీనం చేసుకొంటామని అందులో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని అధికారులు చెప్పుకొస్తున్నారే తప్పా ఆచరణలో పెట్టకపోవడం విశేషమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.మూడు కోట్ల విలువైన స్థలం కబ్జాకు గురైనా అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తోంది. గ్రీన్ బెల్టు కబ్జా వ్యవహారంలో సంభందిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చదనానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టు ఆక్రమించడం ఆపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి యాక్షన్లోకి దిగితేనే తప్పా అక్రమార్కుల బెండు సరిచేయలేరని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కంబోడియా కేసులో లోతైన దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంబోడియా కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని విశాఖ నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ తెలిపారు. పోలీస్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంబోడియా నుండి విశాఖకు మరో ఇద్దరు బాధితులు తాటిచెట్లపాలానికి చెందిన హేమంత్ కుమార్, కంచరపాలెంకి చెందిన రూపేష్ కుమార్‌లను తీసుకొచ్చామని చెప్పారు. కాగా కాంబోడియా కేసులో మొత్తం 68 మంది బాధితులను రక్షించామని అన్నారు. ఇంకా 90 మంది కంబోడియాలో ఉన్నారని చెప్పారు. బాధితుల్లో 25 మంది విశాఖ నగరానికి చెందిన వారని సీపీ చెప్పారు. నిరుద్యోగ యువకులను నమ్మిస్తూ వారిని సైబర్ నేరాలను చేయడానికి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా కంపెనీ లకి తరలిస్తున్న ఏజెంట్లు మొత్తం 25 మంది ఉన్నారని చెప్పారు. వారిలో ఇప్పటి వరకు 12 మంది ఏజెంట్లను అరెస్ట్ చేశామన్నారు. ఆరుగురు ఏజెంట్లుపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశామని సీపీ తెలిపారు. అలాగే ఈ మొత్తం స్కామ్‌లో ముఠాలకి సిమ్ కార్డులు సప్లై చేస్తున్న ముగ్గురుని గుర్తించామన్నారు. ఒక సిమ్ కార్డు భారత్ నుంచి తీసుకొని వెళ్లి ఇస్తే 10 నుంచి 15 వేలు కమిషన్ ఇస్తారని సీపీ వివరించారు. నకిలీ బ్యాంక్ అకౌంట్స్ తయారు చేస్తున్న ముఠాపై కూడా నిఘా పెట్టాము. ఎమర్జెన్సీ పాస్ పోర్టు కూడా ఇండియా ఎంబసీ అధికారులు జారీ చేస్తున్నారని సీపీ తెలిపారు.

### లోతైన దర్యాప్తుకు 7 స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు..

సైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజుకో రూటులో నేరాలు చేస్తూ రెచ్చిపోతూనే ఉన్నారు. రూట్ చేంజ్ అంటూ.. ఇప్పుడు కొత్త పంథా ఎంచుకుని ఉద్యోగాల పేరుతో భారతీయులను వాళ్ల దేశాలకు తీసుకెళ్లి మన కంటిని మన వేళ్లతోనే పొడిచే ప్రయత్నం చేశారు. ఈ తరహా కేసు విశాఖలో వెలుగులోకి రావడం.. కాంబోడియాలో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు అవ్వడం చకచకా జారిపోయింది. ఓ వ్యక్తి ఫిర్యాదుతో పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాలతో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు కంబోడియా గ్యాంగ్ డొంకనే పెకిలించారు. ఈ కేసులో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్ బాగోతాన్ని గుర్తించడమే కాదు. మానవ అక్రమ రవాణా కోణాన్ని వెలికి తీసిన సంగతి తెలిసిందే. భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి.. కంబోడియా కేటుగాళ్ల చేతుల్లో చిక్కుకున్న బాధితులకు విముక్తి కల్పించిన సంగతి తెలిసిందే. అలాగే నిరుద్యోగ యువకులను నమ్మిస్తూ వారిని సైబర్ నేరాలను చేయడానికి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా కంపెనీలకి తరలిస్తున్న ఏజెంట్లను కూడా అరెస్ట్ చేశారు. ఇంకా చైనా కబంధహస్తాల్లో చిక్కుకున్న వారిని వెనక తెప్పించడానికి, ఈ రాకెట్ వెనుక ఉన్న ఏజెంట్లని వెతికి పట్టుకోడానికి 7 స్పెషల్ పోలీస్ టీమ్స్‌తో లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. ఈ వ్యహారంలో ఇప్పటివరకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు, గాజువాక పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు చేయగా, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నుంచి 11 మంది ఏజెంట్లను హ్యూమన్ ట్రాఫికింగ్, ఐటి చట్టాల ద్వారా అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.

## సీతారామస్వామి దేవాలయ ఛైర్మన్ పదవికి కన్నయ్యశెట్టి రాజీనామా

నర్సీపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



నర్సీపట్నం పురాతన శ్రీసీతారామస్వామి వారి దేవాలయ ఛైర్మన్ పదవికి పద్మనాభుని కన్నయ్యశెట్టి గురువారం రాజీనామా చేశారు. ప్రస్తుతం ఎన్నికల ఫలితాలు చూసి గత ప్రభుత్వం ద్వారా నియమితులైన దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కన్నయ్యశెట్టి తన రాజీనామా పత్రాన్ని సంబంధిత ఆలయ కార్యనిర్వహణ అధికారి వారికి, ఆలయ అర్చకులకు మెయిల్ ద్వారా పంపించడం జరిగింది. ఇందుకు సంబంధించి ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ నర్సీపట్నంలో 18వ శతాబ్దం నాటి ఏకశిలపై వెలసిన శ్రీ సీతారామస్వామి వారి ఆలయానికి గత ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించిందని, అందులో పద్మనాభుని కన్నయ్య శెట్టితో పాటు నలుగురు సభ్యులతో కూడిన ధర్మకర్తల మండలకి ఛైర్మన్గా పద్మనాభుని కన్నయ్యశెట్టిని ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుత ఆలయ అర్చకులు ఎక్స్ అఫీషియల్ మెంబర్ వ్యవహరిస్తూ ఆలయ నిర్వహణ చేశారన్నారు. నేడు ఎన్నికల ఫలితాలతో ఆలయ ఛైర్మన్ పద్మనాభుని కన్నయ్యశెట్టి స్వయంగా రాజీనామా పత్రాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారికి మెయిల్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఆలయానికి అభివఅద్ధి పథంలో నడిపించే ధర్మకర్తల మండలిని ప్రస్తుత రాబోయే కొత్త ప్రభుత్వం నిర్మించాలని ఆలయాన్ని ఆలయ విశిష్టతను రాబోయే తరాలకి అందించాలని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు కోరారు.

## పూర్తయిన పాలీసెట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్

నర్సీపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ 2024 సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ గురువారంతో పూర్తయినట్లు ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. ఈ రోజు జరిగిన వెరిఫికేషన్లో 108001 ర్యాంకు నుండి లాస్ట్ ర్యాంకు వరకు మొత్తం 85 మంది విద్యార్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ నెల 7 నుండి 10వ తేదీ వరకు ఆప్షన్ ఎంట్రీ, వెబ్ ఆప్షన్స్ జరుగుతాయని, 11న ఆప్షన్ ఏంట్రీ, వెబ్ ఆప్షన్స్ మార్పులు చేసుకోవచ్చునని చెప్పారు. విద్యార్థులు అందరూ దగ్గరలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో కానీ ఇంటర్నెట్ సెంటర్లో కానీ ఆప్షన్ ఎంట్రీ, వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చునన్నారు. మీ ఫాస్ట్ వర్డ్ను ఇతరులకు చెప్పవద్దని చెప్పారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## 1968-70 పూర్వవిద్యార్థుల నిర్వహించు సమావేశం రండి..

బొబ్బిలి, జూన్ 6, ప్రభాతవార్త

1968-70 స్థానిక సంస్థానం ఉన్నత పాఠశాలలో చదువు కొన్న పూర్వవిద్యార్దులు ఈనెల 9న నిర్వహించనున్న సమావేశంకు అందరు ఆహ్వానితులు అని ఆసంస్థప్రతినిధి ఆర్వి ఎస్రాఘవరావు ఒకప్రకటనలో తెలియజేసారు. ఈ విద్యార్దులు స్థానిక రాజా కళాశాలో డీగ్రీ పూర్తి చేసి వివిద హోదాలులో ఉద్యోగం చేస్తూ అందరు ఒక్కటై కలసి మన తోటి స్నేహితులల కష్టసుఖాలలో పాలుపంచుకోవాల అన్న ముఖ్యదృక్పదంతో గత ఆరు సంవత్సరాలు నుంచి వారు సమావేశం అయితగినల సేవలు చూస్తాన్నారు. అందరు ఒక్కటైతే సాధించేది వేరే అని అన్నారు. స్నేహితులు అంతా పాల్గొనాలి అన్నారు.

## బేబి నాయనకు అభినందనల వెల్లువ



బొబ్బిలి, జూన్ 6, ప్రభాతవార్త

బొబ్బిలి టీడిపి పార్టీనుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే ఆర్వీఎస్కెకె రంగారావు (బుబి నాయన)కు కర్షక, కార్మిక, వివిద సంఘాల వారు, తండోపతండాలుగా వచ్చి పుష్పగుచ్చా లను అందజేసి అభినందనలు తెలియజేస్తా న్నారు. ప్రతీ కార్యకర్త తన వెంటుంటూ ఎనలేని విజయం అందజేయడంలో అనేక కష్టాపడ్డారని వారి అందరకు నేను రుణపడి ఉంటానని బరోషా కల్పించారు. బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు బేబినాయనకు చంద్రబాబు నాయుడు సముచిత స్థాని కలి ్పంచాలని ఆస్తూన్నారు.

## నూతన ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవో నేతల అభినందనలు..!

జయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వానికి, త్వరలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు నాయుడికి విజయనగరం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం నేతలు అభినందనలు తెలియచేశారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారనే ఆకాంక్షను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, జిల్లా సంఘం జీవీఆర్ఎస్ కిషోర్, కార్యదర్శి సురేష వ్యక్తం చశారు. అలాగే, జిల్లా నుంచి గెలుపొందిన శాసనసభ్యులు, ఎంపీలకు కూడా సంఘం నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## బొత్స ఓడించలేనంత నాయకుడేం కాదు.. : కిమిడి నాగార్జున



విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి

బొత్స సత్యనారాయణ ఓడించలేనంత నాయ కుడేం కాదని టీడీపీ విజయనగరం పార్ల మెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగా ర్జున వ్యాఖ్యానించారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూటమి జిల్లాలో క్లీన్ స్వీప్ చేయడం ఆనందంగా ఉందని ఆయన న్నారు. గురువారం ఇక్కడి పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పు ఏంటనేది ఈ ఎన్నికల్లో చూశామన్నారు. దౌర్జన్యాలు చేసే నాయకులను ప్రజలు ఇంటికి పంపించారని ఆక్షేపించారు. కూటమి ఇంతటి ఘన విజయం సాధించడం వెనుక సమిష్టి కృషి ఉందని పేర్కొన్నారు. గడచిన ఐదేళ్ళలో టీడీపీ నాయకులను ఎన్నో ఇబ్బందులు పెట్టా రని విమర్శించారు. నారా లోకేష్ని అవహేళన చేసి అవమానించారని వ్యాఖ్యానించారు. ఆయన అవన్నీ ఓపికతో భరించి ఈ రోజు ఘన విజయంతో వాళ్ళందరికీ బుద్ధి చెప్పారని నాగార్జున అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత పవన్ కళ్యాణ టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అంతేకాకుండా నిస్వార్ధంగా పని చేసి క్యాడర్లో జోష్ నింపారన్నారు. కూటమి విజయంలో పవన్ పాత్ర అమోఘమని కొనియాడారు. జిల్లాలో కూటమి విజయానికి సహకరించిన వారందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్కి ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారు : అదితి గజపతిరాజు

విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు వెల్లువలా వచ్చి ఓటేశారని, జగన్కి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు తమ వ్యతిరేకతను చూపించారని అదితి గజపతి రాజు వ్యాఖ్యానించారు. గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి గెలవాలని, ఏపీని రక్షించుకోవాలనే సంకల్పంతో ప్రజలు తీర్పునిచ్చారన్నారు. కూటమి విజయం ద్వారా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరాలు మెరుగుపడేలా పనిచేస్తామన్నారు. అక్రమాలను, అరాచకాలను అరికడతామని స్పష్టం చేశారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెబుతూ నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. విజయనగరంలో నగర పాలక సంస్థ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ఎప్పుడో చచ్చిపోయాయని వ్యాఖ్యానించారు. ఆ యా కార్యాలయాల్లో ఎవరూ ప్రజలకు సేవలందించడం లేదని విమర్శించారు. ఇలాంటి వాటన్నింటినీ త్వరలోనే గాడిలో పెడతానని చెబుతూ తనకు ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లందరికీ ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు.

## బేబీ నాయనను మర్యాద పూర్వకంగా కలిసిన కొండపల్లి



విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి

గజపతినగరం నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచిన కొండపల్లి శ్రీనివాస్ బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన బేబీ నాయనను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఒకరికొకరు ఈ సందర్భంగా శుభాకాంక్షలు, అభినంద నలు తెలియచేసుకున్నారు. అనంతరం కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామా లపై ముచ ్చటించారు. కొండపల్లి కొండలరావుతో పాటు పలువురు మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పలువురు నాయకులు కూడా ఋ భేటీలో పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన కలిశెట్టి

విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడిని విజయనగరం పార్ల మెంటు సభ్యుడిగా ఎన్నికైన కలిశెట్టి అప్పల నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలిశెట్టి ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడిని దుశ్శాలువతో సత్కరించి కృతజ ్ఞతలు తెలిపారు. అనంతరం చంద్ర బాబు అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కలిశెట్టి పాల్గొన్నారు.

## విమర్శలకు భయపడలేదు : కోళ్ల

శృంగవరపుకోట, జూన్ 6, ప్రభాతవార్త



ఎస్.కోట కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన కోళ్ల లలితకుమారికు జరిగిన ఎన్నికల్లో ముందుగా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కదన్నారు. ఒకవేళ టిక్కెట్ ఇచ్చినా ఓటమి ఖాయమన్నారు. కానీ ఆమెపై కొందరు అప్పుడు చేసిన విమర్శలు అందరి అంచనాలు ఒక్కసారిగా తారుమారయ్యాయి. ఆమె భారీ మెజారిటీతో గెలిచి చూపించారు. ఆమె విజయానికి ఒకపక్క టీడీపీ హవా కొనసాగితే మరోపక్క కోళ్ళ కుటుంబానికి యాభై ఏళ్ల రాజకీయ చరిత్ర కలిసొచ్చిందనే చెప్పుకోవాలి. నియోకజవర్గ ప్రజలు ఆమెను మరోసారి విజయాన్ని అందించారు. అయితే ముందుగా ఆమెకు టిక్కెట్ ఎలా వచ్చింది చంద్రబాబు ఆమెపై ఉంచిన నమ్మకం ఎంటి అనే విషయానికొస్తే ముందుగా కోళ్ళ కుటుంబం చరిత్ర విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. లలితకుమారికు ఒక పక్క తాత మరోపక్క మావ అయిన స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు 1951లో రాజకీయాల్లోకి వచ్చారు. లక్కవరపుకోట మండలం ఖాసాపేటలో 1951లో కోళ్ళ అప్పలనాయుడు పిఎసిఎస్ డైరెక్టర్గా రాజకీయ జీవితం ప్రారంభించారు. తరువాత ఏడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో అప్పలనాయుడు ఎన్టీఆర్ ప్రభుత్వంలో దేవాదాయశాఖ మంత్రిగా పని చేశారు. ఆ తరువాత చంద్రబాబు ప్రభుత్వంలో ఆయన ప్రొటెం స్పీకర్గా పని చేశారు. అయితే అప్పలనాయుడు వయస్సు మీద పడటంతో ఆయన 2004లో రాజకీయాలకు దూరమయ్యారు. ఇక ఆయన మనవరాలు, కోడలైన లలితకుమారిని రాజకీయ రంగంలో దించారు. ముందుగా 2009లో టీడీపీ నుంచి లలితకుమారి ఎస్.కోట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 2014లో మరోసారి ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరుసగా రెండు పర్యాయాలు ఆమె ఎమ్మెల్యేగా విజయం సాధించి కోళ్ళ కుటుంబానికి లలితకుమారి ఇంకా పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారు. మరి 2019 లో ఆమె ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ చంద్రబాబు ఆమె ఓటమిపై నిరాశ చెందలేదు. ఇక 2024లో లలితకుమారికు ఎమ్మెల్యేగా టిక్కెట్ దక్కదనే ప్రచారం జరిగింది. అయితే చంద్రబాబుకు మాత్రం కోళ్ళ కుటుంబంపై అభిమానంతో ఆమెపై గటి ంట నమ్మకంతో మరోసారి ఎమ్మెల్యే టిక్కెట్ను కేటాయించారు. దీంతో మూడోసారి ఎమ్మెల్యేగా లలితకుమారి ఎవరు ఊహించని విధంగా బంపర్ మెజారిటీతో గెలుపొంది చంద్రబాబు నమ్మకాన్ని ఆమె నిలబెట్టారనడంలో ఎటువంటి సందేహం లేదు. మొత్తం లలితకుమారికు ఎమ్మెల్యే టిక్కెట్ దక్కదన్నారు. టిక్కెట్ ఇచ్చిన ఓటమి ఖాయమన్నారు. కానీ ఆమె టిక్కెట్ దిక్కించుకుని బారీ మెజారిటీతో గెలిచి చూపించారు. ఎస్.కోట నియోజకవరగ ప్రజలు ఆమెను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. ఇదే కోళ్ళలలితకుమారి టాలెంట్.

## ప్రజాతీర్పును గౌరవిస్తాం..




చీపురుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పునే తాము గౌరవిస్తామంటూ మాజీ పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహలనాయుడు గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ తరపున ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందజేసినప్పటికీ తమ పార్టీ ఓటమికి గురికావడం పట్ల తాము ఆవేదన చెందుతున్నప్పటికీ ప్రజాతీర్పును తాము అంగీకరిస్తున్నామన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. తమ పార్టీ ఓటమికి గురైనప్పటికీ ప్రతి ఒక్క కార్యకర్తకు తాము అండగా నిలుస్తామన్నారు. ప్రతి పేదవాని సమస్య కోసం తాము పోరాటానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్తో పాటు జడ్పీటీసీ శ్రీనివాసనాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడును కలిసిన సంధ్యారాణి

సాలూరు, జూన్ 6, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి గుమ్మిడి సంద్యారాణి సాలూరు నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు. అలాగే విజయవాడలో గురువారం టీడీపీ అధినేత కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధినేత చంద్రబాబు ఆమెకు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను కూడా కలిసి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 12వ తేదీన అమరావతిలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని, అదేరోజు ఎమ్మెల్యేగా గుమ్మిడి సంధ్యారాణి కూడా ప్రమాణస్వీకారం చేస్తారని సమాచారం.

## ఎమ్మెల్యే అతిథికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల



ఎస్.కోట, జూన్ 6, ప్రభాతవార్త

విజయనగరం టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన అదితి గజపతిరాజుకు ఎస్.కోట టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోళ్ళ లలితకుమారి గురువారం జిల్లా కేంద్రంలోని అశోక్బంగ్లాలో ఆమెను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి అశోక్గజపతిరాజును కలిసి పుష్పగుచ్చం అందజేసి కోళ్ళ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోళ్ళ మాట్లాడుతూ అయిదేళ్ళ జగన్ నియంత పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిందని టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ సంబరాలు

మక్కువ, జూన్ 6, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ ముగియడంతో మక్కువ మేజర్ పంచాయతీలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడును మండల కేంద్రంలోని ప్రతి వీధికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పిలుచుకుని సన్మాన కార్యక్రమం చేపడుతున్నారు. కూరాకుల వీధి, ఎస్సీ వీధి, రెల్లివీధిలలో కేకులను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు కాదు..! : మాజీ మంత్రి బొత్స

విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి



సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు, కారణం కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. జగన్ వల్లనే ఓడిపోయాం, జగన్ వల్లనే గెలిచామనే భావన కూడా సరైంది కాదని ఆయనన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పుని గౌరవిస్తామన్నారు. వైసీపీ అమలు చేసిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను కొత్త ప్రభుత్వం కంటిన్యూ చెయ్యాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించామని చెబుతూ పార్టీ ఓటమికి కోటరీయే కారణమని జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి రహిత పాలన అందించిందని చెబుతూ కొత్త ప్రభుత్వం కూడా అదే తరహాలో పరిపాలన అందిస్తుందని ఆకాంక్షించారు. గడచిన ఐదేళ్ళూ పార్టీకి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజా తీర్పుని గౌరవిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటాం...



గరివిడి, జూన్ 6, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకి గౌరవిస్తూనే కార్యకర్తలకి అండగా ఉంటామని జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో గురువారం సాయంత్రం స్థానిక మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్ష్యుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్తో కలిసి ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి కన్నా మరింత సంక్షేమాన్ని కోరుకున్న ప్రజాతీర్పుని గౌరవిద్దామన్నారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి, గతంలో మాదిరిగా అందరి కష్టసుఖాల్లో అండగా నిలుస్తామన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, మన గొంతును బలంగా వినిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి భర్త అరెస్టు

మక్కువ, జూన్ 6, ప్రభాతవార్త

మక్కువ ఎస్సీ కాలనీకి చెందిన తుట్ట మాధురి మృతికి భర్త కృష్ణ పెట్టిన ఇబ్బందులే కారణమని మృతురాలి సోదరుడు గొల్లపల్లి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్.ఐ పి.నరసింహమూర్తి తెలిపారు. గత నెల 22న మాధురి ఇంటిలోనే కిరోసిన్ ఒంటిపై పోసుకుని ఆత మ్మహత్యకు పాల్పడింది. అనంతరం కేజీహెచ్లో చికిత్స పొందుతూ జూన్ 1 తేదీన మృతి చెందిన మృతికి భర్త పెట్టిన ఇబ్బందులే కారణమని మృతురాలి సోదరుడు గొల్లపల్లి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు.

### ప్రజలు ఇచ్చిన తీర్పు ఎన్డిఏ కూటమిపై

## మరింత బాధ్యత పెంచింది

### జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకులు కోటేశ్వరరావు

కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పు ఎన్డిఏ కూటమిపై మరింత బాధ్యత పెంచిందని జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకులు పల్లి కోటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక విలేకర ్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎంతో విజ్ఞులని రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలు చూసి విసిగిపోయారని, ఏపీ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో నష్టపోయారని, ఓటు అనే ఆయుధంతో నియంతగా పాలన సాగించిన జగన్మోహన్రెడ్డికి, వైఎస్సార్సీపీ పార్టీకి సరైన గుణపాఠం చెప్పారని, కేంద్రం యొక్క సహాయ సహకారాలతో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్కళ్యాణ్లు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయానికి కృషి చేసిన ప్రజలకు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ నాయకులకు, కార్యకర్తలకు కోటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత మెజార్టీతో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు గెలుపొందిన కింజరాపు రామ్మోహన్నాయుడుకు, టెక్కలి ఎమ్మెల్యేగా గెలుపొందిన కింజరాపు అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామ్మోహన్నాయుడు కేంద్రంలో మంత్రి పదవి చేపట్టాలని, రాష్ట్రంలో అచ్చెన్నాయుడుకు ఉన్నతమైన మంత్రి పదవి దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస, జూన్ 6, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం అక్కివరం, తోటాడ పంచాయతీలకు చెందిన సీనియర్ కార్యకర్తలు హనుమంతు బాలకృష్ణ, బుడుమూరు సీతారాంతో పాటు గ్రామస్తులు రవికుమార్ నివాసానికి వెళ్లి పూలమాలతో సత్కరించారు. అనంతరం గ్రామస్తులు గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను రవికుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నన్ను ఆ రెండు పంచాయతీల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చారని, దీనికి సహకరించిన బాలకృష్ణను, సీతారాంలను రవికుమార్ అభినందించారు. అతి త్వరలో గ్రామాల్లో పర్యటించి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అక్కివరం, తోటాడ గ్రామస్తులు పాల్గొన్నారు.



నరసన్నపేట స్థానిక పైడితల్లి దేవాలయం నుంచి టీడీపీ పార్టీ కార్యాలయం వరకు విజయోత్సవ ప్రయాణం ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తికి అంగరంగ వైభవంగా ఊరేగింపుతో స్వాగతం పలికారు.
ప్రభాతవార్త-జలుమూరు

## నీట్‌లో ప్రతిభ సాధించిన చరణ్‌దీప్



కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త

కోటబొమ్మాళి మేజర్ పంచాయతీకి చెందిన చౌదరి రాము సునీతల రెండవ కుమారుడు చౌదరి చరణ్‌దీప్ తాజాగా విడుదలైన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయి నీట్‌లో 584 మార్కులు సాధించాడు. గతంలో కూడా వారి పెద్ద కుమారుడు చౌదరి సత్యనారాయణ కూడా రెండేళ్ల క్రితం నీట్‌లో 694 ర్యాంకు సాధించి ప్రస్తుతం గౌహతిలో గల ఎయిమ్స్‌లో విద్యను కొనసాగిస్తున్నాడు. వీరి తల్లి ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకురాలుగా పని చేస్తుండగా, తండ్రి రాము వ్యాపార వృత్తిలో కొనసాగుతున్నారు. వీరు ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల స్థానిక నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్‌తో పాటు పలువురు నేతలు అభినందించారు.

## సీడాప్ చైర్మన్ పదవికి శ్యాంప్రసాద్‌రెడ్డి రాజీనామా



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

సీడాప్ చైర్మన్ పదవికి సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సీడాప్ ప్రిన్సిపల్ కార్యదర్శికి రాజీనామా లేఖను అందించారు. సాధారణ వ్యక్తిగా ఉన్న తనను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన శక్తి మేరకు కృషి చేశానని పదవి సంతృప్తినిచ్చిందని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో ఎంతో మందికి ఆరోగ్యశ్రీ సేవలు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలు అందించానని చెప్పారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతుభరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

రైతుభరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ విత్తనాలు పంపిణీకి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి భార్గవి చెప్పారు. ఈ మేరకు భిర్లంగి రైతు భరోసా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఇంద్ర, అమర, స్వర్ణమసూరు, సాంబమసూరు, శ్రీకాకుళం సన్నాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందించామని తెలిపారు.

## కూటమి ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు



కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ భాగస్వామ్య కూటమి ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయం సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు గురువారం మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని నమ్మి కేంద్రంలో వరుసగా మూడవసారి మరియు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ప్రజలు ఓటు వేసి గెలిపించారన్నారు. వారు ఎన్డీఏ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకునేలా అనునిత్యం ప్రజల కోసం పని చేస్తామని తెలియజేశారు. గెలుపొందిన కూటమి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన ప్రజలకు, నాయకులకు కార్యకర్తలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అశోక్ గెలుపు పట్ల మొక్కుబడులు చెల్లింపు



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

నియోజకవర్గ ఎమ్మెల్యేగా వరుసగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించిన బెందాళం అశోక్ గెలుపు సందర్భంగా మొక్కుబడులు చెల్లించారు. 11వ వార్డు గౌడవీధి యువకులు గణేష్ గౌడో, అనిల్ గౌడో, తేజ గౌడో, దినేష్ గౌడో, మణి గౌడో, నరేష్ గౌడోలు, వార్డు కౌన్సిలర్, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి ఆధ్వర్యంలో లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం వద్ద వంద కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించారు.

## రాయితీపై విత్తనాలు పంపిణీ కోసం రైతుల పేర్లు నమోదు కార్యక్రమం

కొత్తూరు, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలో ఖరీఫ్ 2024 సీజన్ కోసం ఒక కిలో విత్తనానికి 10 రూపాయలు చొప్పున రాయితీపై రైతులకు విత్తనాలు అందించడానికి రైతుల పేర్లను నమోదు చేసే కార్యక్రమం మండలంలో మొదలైనట్లు గురువారం కొత్తూరు వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. మండలంలోని 27 రైతు భరోసా కేంద్రాల్లో ఈ ప్రక్రియ మొదలైందన్నారు. 'ఈ' నమోదు కోసం రైతులు ఆధార్ నెంబర్ తీసుకుని సంబంధిత రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఎకరానికి ఒక బస్తా (25 లేదా 30 కేజీలు) చొప్పున గరిష్టంగా ఒక రైతుకు 4 బస్తాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో 9రకాల వరి విత్తనాలు (1507 క్వింటాళ్లు) కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే గిరిజన గ్రామాల రైతుల కోసం 90 శాతం రాయితీపై మరో 420 క్వింటాళ్లు వరి విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులు రాయితీ పోను మిగిలిన ధర చెల్లిస్తే ఆంధ్రప్రదేశ్ విత్తన సంస్థ ద్వారా రానున్న 2 రోజుల్లో విత్తనాలు రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు తీసుకున్న తర్వాత రైతులు తప్పనిసరిగా మొలకశాతం పరీక్ష చేసుకుని పొలంలో చల్లుకోవాలని సూచించారు. మొలకశాతం 80 కంటే తక్కువ వస్తే వెంటనే సంబంధిత రైతుభరోసా కేంద్రంలో తెలియజేయాలని వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు రైతులకు కోరారు.



## పేటలో ఘనంగా బగ్గు రమణమూర్తి ఊరేగింపు



నరసన్నపేట, జూన్ 6, ప్రభాతవార్త

స్థానిక పైడితల్లి ఆలయం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు, నరసన్నపేట మెయిన్‌రోడ్డుపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా మబుగాం తన నివాసం నుంచి ప్రారంభమైన ఎమ్మెల్యే నరసన్నపేట పైడితల్లి ఆలయం చేరుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం విజయోత్సవ రథంపై ఎక్కి కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య ఊరేగింపుగా పార్టీ కార్యాలయానికి చేరారు. స్థానిక లక్ష్మీ థియేటర్ వద్ద కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ప్రజల శ్రేయస్సుకై పాటుపడతానని, ప్రజలు ఇచ్చే అపూర్వ విజయానికి తాను కార్మికుడిగా పని చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ వివిధ మండలాలు, గ్రామాలకు సంబంధించిన ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మాగ్నిఫ్లెక్స్ ఇండియా నుంచి మాగ్నిజియో ఆవిష్కారంతో...

గార, జూన్ 6, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విలాసవంతమైన పరుపుల బ్రాండ్ అయిన మాగ్నిఫ్లెక్స్ పర్యావరణ సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తూ అత్తుత్తమ సౌకర్యాన్ని అందించే మాగ్ని జియోను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా మాగ్నిఫ్లెక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ నిచాని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యావరణ క్షీణతతో భూగోళం నేడు క్లిష్ట సవాళ్లను ఎదుర్కొంటూ కీలక దశలో ఉందని, మాగ్నిజియో ఆవిష్కారంతో మాగ్నిఫ్లెక్స్ ఇండియా మరింత సుస్థిర భవిష్యత్తు వైపు ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుందన్నారు. మాగ్నిజియో ప్రతీ కొనుగోలుపై కొనుగోలుదారు తరపున మాగ్నిఫ్లెక్స్ ఒక మొక్కను నాటనుందని, అంతేకాకుండా కొనుగోలుదారు పేరు లేదా వారి నామినీ పేరు మీద సర్టిఫికేట్ జారీ చేస్తుందన్నారు. వృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు, వినూత్నతలను ప్రోత్సహించడానికి కస్టమర్ సంతృప్తిని నిర్ధారించడానికి మాగ్నిఫ్లెక్స్ కట్టుబడి ఉందన్నారు. ప్రతి కొనుగోలుదారు విభిన్న అవసరాలను తీర్చే ప్రీమియం స్లీప్ సొల్యూషన్‌ల విస్తృత శ్రేణిని అందిస్తున్నందుకు మేం గర్విస్తున్నాం. మాగ్నిజియోతో మేం స్లీప్ సొల్యూషన్స్ తీసుకు వచ్చామన్నారు. ఇది సౌకర్యాన్ని అందించడమే కాకుండా పర్యావరణ బాధ్యతను కూడా నెరవేరుస్తుందని అన్నారు.

## చంద్రబాబు, లోకేష్‌లను కలిసిన కోండ్రు



రాజాం, జూన్ 6, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భంలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళిమోహన్ గురువారం చంద్రబాబు నివాసంలో చంద్రబాబునాయుడుతో పాటు లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ రాజాం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని తెలిపారు. ఇక నుంచి రాజాంలో స్వర్ణ యుగం మొదలవుతుందని తెలిపారు.

## రైతులు వరి విత్తనాలు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మెళియాపుట్టు, జూన్ 6, ప్రభాతవార్త

ఖరీఫ్ 2024 సమీపిస్తున్న తరుణంలో రైతులు తమకు అవసరమైన వరి విత్తనాలను గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రైతులు తమకు అవసరమైన విత్తనాలు రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు గ్రామ వ్యవసాయ సహాయకులకు చెల్లించాలని తెలిపారు. అనంతరం రాయితీపై రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపైన వరి విత్తనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎంటియు 1061 (ఇంద్ర), ఎంటియు 1064 (అమర), ఎంటియు 1121 (శ్రీధృతి), ఎంటియు 7029 (స్వర్ణ), ఆర్‌జిఎల్ 2537 (శ్రీకాకుళం సన్నాలు), ఎంటియు 1224 (మరుటేరు సాంబ), ఎంటియు 1318 వంటి రకాలను రాయితీపైన ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.

## జయకృష్ణను అభినందనలతో ముంచెత్తిన అభిమానులు

### కార్యకర్తల తాకిడితో సొమ్మసిల్లిన జయకృష్ణ.. కిలోమీటర్ పొడవునా ట్రాఫిక్ జాం

వీరఘట్టం, జూన్ 6, ప్రభాతవార్త



కూటమిలో భాగంగా జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన నిమ్మక జయకృష్ణను అభినందించేందుకు అభిమానులు, కార్యకర్తలతో గురువారం ఆయన స్వగ్రామమైన ఎం.రాజపురం అంతా జనసంద్రంగా మారింది. ఆయన్ని అభినందించేందుకు క్యూ కట్టారు. అసలే ఇరుకు రోడ్డు, ఆపైన వాహనాలు తాకిడితో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోవడంతో కిలోమీటర్ పొడవునా ట్రాఫిక్ జాం అయ్యింది. పోలీసులు ఉన్నప్పటికీ అభిమానుల తాకిడిని వారు నిరోధించలేకపోయారు. దారి పొడవునా ప్రజలు తండోపతండాలుగా జయకృష్ణను అభినందించేందుకు ఒక్కసారిగా రావడంతో ఆ ప్రాంతమంతా



జనసంద్రంగా మారింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు జనాలతో ఇదే తరహాలో రావడంతో జయకృష్ణకు ఊపురాడనంత పనైంది. దీంతో ఆయన ఒక్కసారిగా సోఫాపై సొమ్మసిల్లి పోయారు. అప్పుడు పక్కనే ఉన్న అభిమానులు వాటర్ బాటిల్ అందించి నీరు తాగించారు. మళ్లీ వెను వెంటనే అభిమానులతో ఈఓ కరసాలనం ప్రారంభించి వారి సత్కారాన్ని స్వీకరించారు.

## ప్రాథమిక ఉపాధ్యాయుల పాత్ర కీలకం : డిఈఓ వెంకటేశ్వరరావు

ఆముదాలవలస, జూన్ 6, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి గుంట లక్ష్మీనారాయణ కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డీఈఓ కె.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శ్రీకాకుళం శివారులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, పెద్దపాడులో జరిగిన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు పునాదులని అన్నారు. సమాజ నిర్మాణంలో కీలకపాత్ర వారిదేనని అన్నారు. రెండు రోజుల శిక్షణలో మెలకువలు నేర్చుకుని 1, 2 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితశాస్త్ర మెలకువలపై తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అనంతరం సమగ్ర శిక్ష ఎఎంఓ మరియు కోర్సు డైరెక్టర్ గుంట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జ్ఞాన ప్రకాష్ 60 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 30మండలాల నుంచి మండలానికి ముగ్గురు చొప్పున ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి గణితం మరియు భాషకు సంబంధించిన వివిధ అంశాలలో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి తదనంతరం వారితో మండలస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జ్ఞానప్రకాష్ కార్యక్రమం దశల వారీగా 60 రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఎంఈఓ పి.దాలినాయుడు, పాతపట్నం ఎంఈఓ సిహెచ్ తిరుమలరావు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పి.ప్రభాకరరావు, కె.నళినికాంత్ పరిశీలకులుగా వ్యవహరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి వసతి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మురళీమోహన్, కెఆర్‌పిలు లీలా మోహన్, అరుణకుమారి, శివాజీ, వెంకటరమణ, వివిధ మండలాల డిఆర్‌పిలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా టీడీపీ విజయోత్సవాలు

### పెద్దపేటలో కోలాహలం.. ప్రజల్లో వెల్లివిరిసిన ఉత్సాహం



బూర్జ, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట గ్రామంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నెపు రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విందు వినోదాలతో ఆద్యంతం అలరించారు. అనంతరం రామకృష్ణనాయుడు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసీపీ రాక్షస పాలనలో ప్రజలు మగ్గిపోయారని, ఈ ఘన విజయంతో ప్రజల్లో ఆనందాలు వెల్లి విరిసాయని అన్నారు. రాక్షస పాలన నుంచి విముక్తి పొందిన ప్రజలు రాముడి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని స్పష్టం చేశారు. గత పాలకులు ప్రజలను



భ్రాంతులకు గురి చేయడంతో వైసీపీని అదఃపాతాళానికి తొక్కారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశంకు విజయం చేకూర్చారని ఈ విజయం ప్రజా విజయమని తెలిపారు. భయభ్రాంతులను తొలగి ప్రజలంతా ఈ విజయోత్సవంలో పాల్గొనడం సంతోషకరమని, ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రీకాకుళం వార్త

## ఎస్సీ రిజర్వుడ్ కోటాలో కోండ్రుకు మంత్రి పదవి దక్కేనా?



రాజాం, జూన్ 6, ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కోండ్రుకు ఎస్సీ రిజర్వుడ్ కోటాలో మంత్రి పదవి ఖచ్చితంగా తెదేపా నాయకుల్లో ఉత్సాహం నింపుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ విప్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కీలక పదవులు చేపట్టారు. అప్పటి నుంచే మంత్రి వర్గంలో ఒక కీలక మంత్రి పదవులు చేపట్టి రాజాం నియోజకవర్గం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా మంత్రి పదవి ఖచ్చితంగా వచ్చి తీరడంతో నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధిపథంలో నడిపించగలిగే సత్తా కలిగిన వ్యక్తిగా గుర్తింపు కలిగి ఉంటారని తెదేపా కార్యకర్తలు నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలను గుండెల్లో పెట్టుకుంటా

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

శ్రీకాకుళం, జూన్ 6, ప్రభాతవార్త



పలాస ప్రజలు అనూహ్యమైన తీర్పును ఇచ్చి పలాస భవిష్యత్తును మంచి పునాదులు వేశారని, కనీవిని ఎరుగని రీతిలో కూటమికి అనూహ్య విజయాన్ని అందించారని చరిత్రలో నిలిచిపోయే ఈ విజయాన్ని గుండెలో పెట్టుకుంటా. తాతయ్య గౌతు లచ్చన్న ఆశీస్సులతో, నాన్న గౌతు శివాజీ ఇచ్చిన స్ఫూర్తితో పలాస నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటు పడతానని జనసేన భాజపా, తెలుగుదేశం కూటమి పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష తెలిపారు. ఈ సందర్భంగా తొలిసారి శాసనసభ్యురాలిగా ఎన్నికైన గౌతు శిరీష అవధులు లేని ఆనందంతో మీడియాతో ముచ్చటించారు.

**జవాబుదారీగా పని చేస్తా!**

పలాస నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రతిపక్షం జవాబుదారీగా పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని గౌతు శిరీష అన్నారు. నియోజకవర్గంలోని మండలాల ప్రజలు ఎంతో ఘన విజయాన్ని అందించారని, కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా సమన్యాయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. నియోజకవర్గ చరిత్రలో ఏనాడూ ఏ అభ్యర్థికి రాని అత్యధిక మెజార్టీని తనకు ఇచ్చిన ఓటర్లందరికీ ఐదేళ్లు నిరంతరం ప్రజాసేవలో ఉండి ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానన్నారు.

**గౌతు శిరీషకు అభినందనల వెల్లువ...**

ఎమ్మెల్యే గౌతు శిరీషకు అభినందనలు తెలియజేయడానికి ఆమె ఇంటికి నాయకులు, కార్యకర్తలు క్యూ కట్టారు. రోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 12 వరకు పలాస నియోజకవర్గంలో ఉన్న టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి గౌతు శిరీష, పలాస టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరికు శుభాకాంక్షలు తెలుపుతూనే ఉన్నారు. గౌతు శిరీష గెలుపును పురస్కరించుకుని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి, మలిపెద్ది నాని, మన్యాల శ్రీనివాసరావు, సాసుమాన చంద్రమౌళి, జగదీష్ పండా, జనసేన నాయకులు డాక్టర్ వి.దుర్గారావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, జోగ మల్లి, సప్ప నవీన్ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రామా జూనియర్స్ సీజన్ 7

శ్రీకాకుళం, జూన్ 6, ప్రభాతవార్త

విజయవంతం 6 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ ఆదివారం జూన్ 9న సాయంత్రం 6 గంటలకు ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అంతే కాకుండా భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘ సందేశం, జూన్ 10 నుంచి ప్రారంభమై సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు ప్రసారం కానున్నదన్నారు. జీతెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7ను ఈ ఆదివారం గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్‌తో ప్రారంభించనుందని కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాల్టీ ఇస్తుందని డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, నటి పూర్ణ కూడా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి ప్రేక్షకులను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందని ఇక ఈ సీజన్‌కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.


इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD

**ఇండియన్ బ్యాంక్**
**శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్**
డి.నెం. 2-2-25, వన్ వే ట్రాఫిక్ రోడ్డు, శ్రీకాకుళం-532001

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేయబడిన నోటీసు.

టు: 1. శ్రీ యలకల రమేష్ (ఋణగ్రహీత), తండ్రి: చిన్నశ్రీరాములు లేటు, మెయిన్ కాలనీ, తంవాడ, రాయినింగారిపేట, శ్రీకాకుళం-532403. 2. శ్రీమతి యలకల సన్యాసమ్మ (సహ-ఋణగ్రహీత), భర్త: శ్రీ యలకల రమేష్, మెయిన్ కాలనీ, తంవాడ, రాయినింగారిపేట, శ్రీకాకుళం-532403. 3. శ్రీ కొమ్మినేని మురళీకృష్ణ (హామీదారు), తండ్రి: కొమ్మినేని అనంత రామయ్య, ఫ్లాట్ నెం-201, ఎస్‌వి ఆర్ ప్యారడైజ్, ఆర్‌సిఎమ్ లయోలా స్కూల్ ఎదురుగా, ఇల్లిసిపురం, శ్రీకాకుళం-532001.

విషయం: ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్ వారి యొద్దనున్న శ్రీ యలకల రమేష్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి యలకల సన్యాసమ్మ (సహ-ఋణగ్రహీత) యొక్క హోమ్ లోన్ అకౌంట్ నెం. 6660347630 :

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఆస్తుల వర్గీకరణ మార్గదర్శకాలు లేదా సూచనలు అనుసరించి సదరు లోన్ ఖాతా తేది 10.05.2024 తేదీన నిరర్థక ఆస్తి (NPA) గా వర్గీకరించబడినది. మీరు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 7,27,062/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఏడు వేల అరవై రెండు రూపాయలు) + తేది. 19.05.2024 నుండి పూర్తి చెల్లింపు తేది వరకు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా చెల్లించవలెను.

బ్యాంకు వారు సదరు చట్టం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ద్వారా జారీచేసిన నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 7,27,062/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఏడు వేల అరవై రెండు రూపాయలు) + తేది. 19.05.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా కలిపి చెల్లించమని కోరుతూ రిజిస్టర్డు పోస్టు ద్వారా మీకు పంపబడిన నోటీసు మీకు అందక తిరిగి వచ్చినది.

అందుచే మిమ్ములను కోరినదేమనగా సదరు బకాయి మొత్తం రూ. 7,27,062/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఏడు వేల అరవై రెండు రూపాయలు) + తేది. 19.05.2024 నుండి పూర్తి చెల్లింపు తేది వరకు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా కలిపి, ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఈ నోటీసు జారీచేయడమైనది. అట్లు చెల్లించుటలో విఫలమైనచో బ్యాంకు వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ద్వారా లభించిన హక్కులతో దిగువ షెడ్యూల్ ఆస్తులపై చర్యలు తీసుకొనబడును. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించిన ఇతర హక్కు/చెల్లింపులతో భంగం లేకుండా ఈ నోటీసు ఎటువంటి పక్షపాతం లేకుండా జారీ చేయడమైనది. ఈ నోటీసు ఎటువంటి పక్షపాతం లేకుండా DRT/RO of DRT/DRAT/కోర్టు యొక్క ప్రస్తుతం ఆగి ఉన్న ప్రొసీడింగ్‌తో ముందుకు సాగుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు గల హక్కుతో & ఆదేశాలు/డిక్రీ/పొందవలసిన వాటిని అమలు చేయుటకు హక్కుతో చర్యలు తీసుకొనబడును.

**షెడ్యూల్ ఆస్తి వివరములు:**

శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, రాయినింగారి పేట, తంవాడ గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్.నెం 205/21 & 205/24 లోని భూమి మరియు రెసిడెన్షియల్ బిల్డింగ్. ఐటమ్ నెం. 1 విస్తీర్ణం ఎ. 0-13 సెంట్లు మరియు ఐటమ్ నెం. 2 విస్తీర్ణం ఎ. 0-08 సెంట్లు. రెండు ఐటమ్‌లు కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 0.21 సెంట్లు లేదా 0.084 హెక్టార్లు యలకల రమేష్‌కు చెందిన ఆస్తి. ఐటమ్ నెం-1: తూర్పు: బండ్ల గోర్జా (బండి ట్రాక్), దక్షిణం: యలకల సూరప్పు నాయుడు మెట్ట భూమి, పడమర: బండ్ల గోర్జా (బండి ట్రాక్), ఉత్తరం: యలకల నారాయణరావు మెట్ట భూమి. స్థలానికి హద్దులు: తూర్పు: యలకల రామారావు వగైరా వారి మెట్ట భూమి, దక్షిణం: యలకల సూరప్పు నాయుడు మెట్ట భూమి, పడమర: యలకల పెద్ద శ్రీరాములు మెట్ట భూమి, ఉత్తరం: యలకల నారాయణ రావు మెట్ట భూమి.

తేది: 18.05.2024
ప్రదేశం: శ్రీకాకుళం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం బ్రాంచ్

# కార్టూన్‌తో అంతర్జాతీయ అవార్డు




సమాజంలో అసమానతలను ప్రశ్నించాలి. చాలా అంశాల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తించిందామె.దానికి పేజీల కొద్దీ వ్యాసాలు, గొంతు చించుకుని చెప్పే ఉపన్యాసాలు సరిపోవు. మెదళ్లలో ఆలోచనపుట్టించాలి అనుకుంది. అందుకు రుచిత తనేజా ఎంచుకున్న మార్గం. కార్టూన్! అదిఆమెకు గుర్తింపున్ కాదు.. తాజాగా అంతర్జాతీయ పురస్కారన్నీ తెచ్చిపెట్టింది. 2014 దేశరాజకీయాలపై తమ అసహనాన్ని కొందరు సోషల్‌మీడియాలో వ్యక్తం చేశారు. విద్యార్థులని కూడా చూడకుండా వాళ్లందరినీ అరెస్ట్ చేయడం మొదలు పెట్టారు. దానిపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాలి అనుకుంది. రుచిత. అప్పుడు తనకొచ్చిన ఆలోచన కార్టూన్. అలా ఫేస్‌బుక్‌లో 'శానిటరీ పానెల్స్' ప్రారంభమైంది. రుచితది బెంగళూరు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తిచేసింది. గ్రీన్ పీస్ ఇండియా, మొజిల్లా ఫౌండేషన్‌ల్లో సోషల్ మీడియాఆఫీసర్‌గా పనిచేసింది. డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్ అవ్వడం తన లక్ష్యం కానీ ఇలా అనుకోకుండా కార్టూనిస్ట్ అయ్యింది. తాజా అంశాలు, లింగవివక్ష, మానవహక్కులు మహిళల సమస్యలపైనే తన బొమ్మలుంటాయి. చిన్న బొమ్మలు.. సూటిగా తాకేలా ఉండే తక్కువ నిడివి కామెంట్ రుచిత ప్రత్యేకత. సరదాగా తన అభిప్రాయా లను పంచుకోవాలని ప్రారంభించినా కొద్దికాలంలోనే అభిమానులను సంపాదించుకుంది. చట్టాలు, పథకాలు, రాజకీయ నిర్ణయాలు, అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలేవైనా ధైర్యంగా తను చెప్పాలనుకున్నది చెప్పేస్తుంది. ఈ క్రమంలో రేప్, చంపేస్తామన్న బెదిరింపులనీ ఎదుర్కొంది రుచిత. అయినా భయపడకుండా కొనసాగుతూ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో అభిమానులను సంపాదించుకుంది. దేశంలోని ప్రముఖ రాజకీయ కార్టూనిస్టుల్లో ఒకరిగా నిలిచింది. ఆ ప్రతిభకు గుర్తింపుగానే తాజాగా కోఫీ అన్నన్ కరేజ్ ఇన్ కార్టూనింగ్ అవార్డ్ దక్కింది. హాంకాంగ్‌కి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ జుంజీతో కలిసి రుచిత దీన్ని అందుకుంది. సమస్యలైనా, అవగాహనైనా ప్రజల మనసుల్లోకి నేరుగా చేరాలి అనుకునేదాన్ని. అందుకు నేను ఎంచుకున్న మాధ్యమం కార్టూన్. ఎవరేమన్నా నా భావాలను ధైర్యంగా పంచుకుంటూ వచ్చా. కానీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నా అంటే నమ్మలేకపోయా.కానీ దీనికి నువ్వు అర్హురాలివి అని అంతా అంటోంటే చాలా ఆనందంగా ఉంది అంటోంది రుచిత.

# కాళ్లతో కారు నడిపిస్తూ..

చేతికి చిన్న గాయమైతేనే హమ్మో, హుష్షో అనుకుంటాం. పనులన్నీ వాయిదా వేస్తాం. కానీ రెండు చేతుల్లేకపోయినా, కాళ్లతోనే . జిలుమోల్ మారియట్ థామస్ కాళ్లతో చక్రాలు తిప్పుతూ కారు డ్రైవ్ చేస్తున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని సవాల్ చేసి, సాధ్యంకానిది లేదని నిరూపించారు. తమలాంటి వాళ్లకి మార్గదర్శకులయ్యారు.

**లైసెన్స్ కోసం ఆరేళ్ల పోరాటం...** జిలుమోల్ మారియట్ థామస్‌ది కేరళలోని ఇడుక్కి. రెండు చేతుల్లేకుండా పుట్టి కూతురి వైకల్యం చూసి ఆమె తల్లిదండ్రులు ఎంతో బాధపడ్డారు. దాన్నుంచి కోలుకుని ఆమెను ఎంతో ప్రేమగా పెంచుకుంటూ వచ్చారు. అయినా జిలుమోల్‌పై విధి చిన్నచూపు చూసింది. తనకు ఏడేళ్లప్పుడు తల్లిదండ్రులు ఓ ప్రమాదంలో చనిపోయారు. జిలుమోల్ ఒంటరిగా మిగిలింది. ఆడపిల్ల, అందులోనూ రెండు చేతుల్లేవు. దీంతో ఎవరూ దగ్గరకు తీయలేదు. అప్పుడే ఓ డాక్టరు ముందుకొచ్చి ఆమె సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. ఓవైపు చదువుకుంటూనే తన పనులన్నింటికీ కాళ్లనే ఉపయోగించడం నేర్చుకుంది. జిలుమోల్. ఎవరిపైనా ఆధారపడకుండా సాధనతో స్వతంత్రంగా జీవించడమెలాగో నేర్చుకుంది.

**కలతీరేలా...** చిన్నప్పటి నుంచి ఎవరైనా కారు నడుపుతుంటే నాకూ నడపాలనిపించేది. నా కలను చెబితే అందరూ నవ్వేవారు. నీవల్ల కాదనేవారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోకుండా నా ప్రయత్నాలు మొదలుపెట్టా. మాకు దగ్గరలోని డ్రైవింగ్ స్కూల్‌కెళ్లి, కారు నడపడం నేర్పమని అడిగా. నా మాటలెవరూ నమ్మలేదు. చివరకు నా పట్టుదల చూసి శిక్షకుడు జోపన్ ఒప్పుకొన్నారు. అలాగే నా గురించి తెలిసిన వీఐ ఇన్నోవేషన్స్ అనే సంస్థ నిర్వాహకులు మారుతి సెలెరియో కారుకు స్టీరింగ్, గేరు, బ్రేక్స్‌ని కాళ్లతో డ్రైవ్ చేయడానికివీలుగా మార్పులు చేసి అందించారు. అలా శిక్షణ మొదలుపెట్టానంటుంది జిలుమోల్.




**అభ్యంతరంతో...** మొదట కాళ్లతో స్టీరింగ్ తిప్పడం జిలుమోల్‌కు కష్టంగా ఉండేది. సాధనతో మూడు నెలలకు గేరు మార్చడం, వాయిస్ కమాండ్స్‌తో ఇండికేటర్లు, వైపర్లు, లైట్లు వంటివి ఆపరేట్ చేస్తూ వేగంగా కారు నడపడం నేర్చుకుంది. లైసెన్సు కోసం ఇడుక్కి జిల్లా ఆర్టీవో ఆఫీసుకెళ్లింది. అర్హతలేదని థామస్‌ను తిప్పి పంపించేశారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా అదే మాట. దాంతో లైసెన్స్ ఇప్పించమని కేరళ హైకోర్టులో ఈమె పిటిషన్ వేసింది. కోర్టు జోక్యం చేసుకొని ఆర్టీవో అధికారుల సమక్షంలో జిలుమోల్‌కు డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించింది. అప్పుడు కూడా అభ్యంతరం చెప్పారు. ఈసారి రాష్ట్ర వికలాంగుల కమిషన్ ఫిర్యాదు చేశా. ఈ విభాగం ఆర్టీవోను సంప్రదించింది. ఆరేళ్ల పాటు ఆర్టీవో ఆఫీసు చుట్టూ తిరుగుతూనే ఉన్నా. నా పోరాటానికి ఈ మధ్యే ఫలితం దక్కింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతులమీదుగా లైసెన్సు అందుకున్నా. కాళ్లతో కారు నడిపి లైసెన్సు తీసుకున్న తొలి ఆసియా మహిళగా నిలిచానంటున్న జిలుమోల్‌కు బాల్యం నుంచి చిత్రకళపై ఆసక్తి. కాళ్లతోనే పలు రకాల చిత్రలేఖనాలకు ప్రాణం పోస్తూ, ఎమ్ఎఫ్‌పిఎ అసోసియేషన్‌లో సభ్యురాలైంది. గ్రాఫిక్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది యానిమేషన్ కెరియర్‌లో అడుగుపెట్టిన 33 ఏళ్ల జిలుమోల్ ఎందరికో స్ఫూర్తిదాయకం.



# జీవ గడియారం ఎక్కువ




ఏ ఇంట్లోనైనా మహిళలే త్వరగా లేచి పనులు చక్కబెడుతుంటారు. ఎందుకంటే, స్త్రీలు మగవారి కంటే తొందరగా నిద్ర నుంచి మేల్కొంటారట. వాళ్ల జీవ గడియారం ఎక్కువగా తూర్పు టైమ్ జోన్ ప్రకారం ఉంటుంది. అందుకే వాళ్లు త్వరగా నిద్ర లేచి, త్వరగా నిద్రపోతారట. పైగా ఆడ వాళ్లకు మగవారి కంటే 20 నిమిషాల ఎక్కువ నిద్ర అవసరమవుతుందట.

## చెలి చిట్కా

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్దన చేసి స్నానం చేయండి.

# పోషకాల అవిసెలు..

చాక్లెట్లు నుంచి ఓట్‌మీల్ వరకు అన్ని రకాల ఆహారపదార్థాల్లో అవిసెలు కనిపిస్తున్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లూ, లిగ్నన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే వీటిని, మహిళలు రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల, హృదయ సంబంధిత, రుతుక్రమ, క్యాన్సర్‌లకు సంబంధించిన వ్యాధులనుతగ్గిస్తాయని టొరంటో విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.




సంవత్సర కాలంపాటు రోజూ నాలుగు చెంచాల అవిసెగింజలు ఇచ్చారు. వీటిలో ఉండే లిగ్నన్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడాయి. అంతేకాదు రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయని తేలింది. టైఫ్-2 డయాబెటిస్ మెరుగుపడింది.

- ప్రసవానంతరం లేదా నెలసరి ఆగిన మహిళల్లో అరికాళ్లూ, చేతులూ మంట పెడుతుంటాయి. పరిశోధనలో భాగంగా కొంతమంది మహిళలకు రోజూ రెండు చెంచాల అవిసెలు, తృణధాన్యాలను పెరుగు, సలాడ్లు, జ్యూస్‌ల్లో కలిపి ఇచ్చారట. వారం రోజుల్లోనే 57 శాతానికి అరికాళ్ల మంటలు తగ్గినట్లు వారు గమనించారు.
- అవిసెలు మహిళల్లో వచ్చే రొమ్ముక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయని కెనడా న్యూట్రిషన్ కౌన్సిల్ పేర్కొంది. వీటిల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు క్యాన్సర్ కణతుల్ని పెరగకుండా నియంత్రిస్తాయి. యుక్తవయసు వారిలో క్యాన్సర్ వచ్చిన వారుంటే రోజూ ఆహారంలో అవిసెలను తీసుకోవడంవల్ల వీటిలో ఉండే లిగ్నన్లు క్యాన్సర్ కణాలతో పోరాడి, వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- రుతుక్రమం ఆగిన మహిళలల్లోనే హృద్రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువున్నాయని తెలిసింది.ఇందుకోసం కొంతమంది మహిళలకు

# బరువు తగ్గించే మూంగ్‌దాల్ చీలా !

అధిక బరువును తగ్గించుకోవడం కోసం అమ్మాయలు పడేపాట్లు అన్నీ ఇన్నీ కావు కదా! అయితే, ఈసారి మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ మూంగ్‌దాల్ చీలానూ చేర్చుకుని చూడండి. బరువు ఇట్టే తగ్గుతారు. ఇదేంటో కొత్తరకం వంటకం అనుకుంటున్నారా? అదేనండీ సింపుల్‌గా



చెప్పాలంటే పెసరట్టు. అందు కోసం పెసర పప్పును నానబెట్టి అందులో మిరప కాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసుకుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచు తుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయులూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసుకోకుండానూ సాయపడుతుంది. తద్వారా బరువు వేగంగా తగ్గుతాం! మరి మీకూ కావాలా? ఈ మూంగ్‌దాల్ చీలా!

# మచ్చలు, ముడతలు పోవలంటే..


మహిళలు ముఖ సౌందర్యాన్ని తగ్గించే సమస్యల్లో ముడతలు, పిగ్మెంటేషన్ ప్రధానమైనవి. ముడతలతో వయసు పైబడిన వారిలా కనిపిస్తే.. పిగ్మెంటేషన్ మచ్చలతో ముఖమంతా అంద విహీనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బాదం పప్పును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఈ సమస్యలను అధిగమించవచ్చని చెబుతున్నారు నిపుణులు.



**చర్మ సమస్యలకు చెక్!....** క్యాలరీలు తక్కువగా ఉండే బాదం పప్పును చాలామంది బరువు తగ్గించుకోవడానికి స్నాక్స్‌గా వినియోగిస్తారు. ఇందులోని విటమిన్-ఇతో పాటు మోనో అన్‌శ్యాచురేటెడ్ కొవ్వుల కారణంగా వీటిని నిత్య తీసుకునే మహిళల్లో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని అధ్యయనాల్లో తేలింది. ఇలా ఎన్నో ప్రయోజనాలున్న బాదం పప్పుతో మహిళల్లో ముఖంపైన ముడతలు, పిగ్మెంటేషన్ మచ్చలు కూడా మాయమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

**ఈ.. అదే కారణం...** బాదంలో విటమిన్6ఇ, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులతో పాటు పలు పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి మెనోపాజ్ దశలో మహిళల ముఖంపైన ఏర్పడే ముడతలు, పిగెనమంటేషన్ సమస్యల తీవ్రతను తగ్గించేస్తాయి అంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**అందుకే ఇవి డైట్‌లో ఉండాల్సిందే !..** ప్రతిరోజూ బాదం పప్పులు తినడం వల్ల మహిళల ముఖంపై ముడతలు తగ్గడమే కాకుండా చర్మంపు రంగులో కూడా మార్పులొస్తాయి. బాదం పప్పుల్లో విటమిన్6ఇ అధికంగా ఉంటుంది. వీటితో పాటు అత్యవసర ఫ్యాటీ ఆమ్లాలు, పాలీఫినాల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. మహిలలు తమ చర్మం ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు ఈ పోషకాలు ఎంతగానో సహకరిస్తాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని మహిళలు, ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు తమ రోజువారీ డైట్‌లో బాదం పప్పులను చేర్చుకోవడం ఎంతో ముఖ్యం అని వారు సూచిస్తున్నారు.



# ఆషాఢమాసం ప్రాముఖ్యత



ఆషాడం దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుడు దక్షిణ దిశగా సంచరిస్తూ కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనిని కర్కాటక సంక్రాంతి అని పిలుస్తారు. ఇది ఉత్తరాయణం తర్వాత సరిగ్గా ఆరు నెలల తర్వాత జరుగుతుంది.

దక్షిణాయన సమయంలో భక్తులు సప్తమాతృక శక్తి దేవిని, భైరవ స్వామిని, నరసింహ స్వామిని మహిషాసురుడిని పూజిస్తారు. చాతుర్మాస్య నాలుగు నెలల పవిత్రకాలం, ఆషాడ మాసంలో శయన ఏకాదశినాడు ప్రారంభమవుతుంది. శయనీ ఏకాదశి, మొదటి ఏకాదశి అని పిలుస్తారు. ఆషాడ మాసంలోని శుక్ల పక్షంలోని పదకొండవ చంద్రరోజునాడు జరుపుకుంటారు వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రకృతికి కొత్త జీవం పోసి రైతులు వరి, ధాన్యం పండిస్తారు. ఇది ఆషాఢ మాసం యొక్క ప్రధాన విశిష్టత. నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు మట్టి పండుగలో పాల్గొని ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ రుతుపవనాలకు స్వాగతం పలికారు. ప్రజలు ఒకరికొకరు దహీ చియురా (పెరుగుతో కొట్టిన అన్నం) పంచుకోవడంతో పండుగ ముగుస్తుంది. ఇది అశుభకరమైన మాసం అని నమ్ముతారు. వివాహాలు, గృహప్రవేశం వంటి పవిన్రత్రమైన సందర్భాలు నిర్వహించ బడవు. కొత్తగా పెళ్లయిన జంటలు కలిసి ఉండేందుకు వీలులేదు. ఆషాఢమాసంలో గర్భందాల్చితే ఎండాకాంలోనే ఆడపిల్ల పుడుతుందని దీని వెనుక శాస్త్రీయ కారణం ఉంది. కాబట్టి వేడి కారణంగా బిడ్డ మరియు తల్లి ఆరోగ్య సమస్యలకు గురవుతారు. ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో దంపతులు మళ్లీ ఒక్కటవుతారు. బాలికలు మరియు మహిళలు తమ అరచేతులు మరియు పాదాలకు మెహందీని పూస్తారు. దీని వెనుక ఉన్న సిద్ధాంతం ఏమిటంటే, వాతావరణ మార్పు చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు చర్మ

ఆధ్యాత్మికం

# రుచికరమైన పండ్ల పిండ్లు



నెలవారీ పచారీ సరకులు రాసేటప్పుడు సాధారణంగా మన జాబితాలో బియ్యప్పిండి, గోధుమపిండి, సెనగపిండి.. ఇవి ఉంటాయి కదా! ఇక నుంచి వీటితోపాటు.. అనాసపిండి, స్ట్రాబెర్రీపిండి, పనసపిండి వంటి పండ్ల పిండ్లు కూడా తోడుకావొచ్చు. పండ్లతో పిండి ఏంటా అని ఆలోచిస్తున్నారా? ఇది నిజమే. బేకింగ్ చేయాలన్నా, కొన్ని రకాల పిండి వంటలు చేయాలన్నా.. మనకి మైదా ఠక్కున గుర్తొస్తుంది. కానీ ఈ మైదాలో పీచు ఉండదు. పైగా కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. దాంతో ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని తేలిపోయింది. దాని మోతాదుని తగ్గించుకొనేందుకు, ప్రత్యామ్నాయంగా మార్కెట్లో మనకి పండ్లతో తయారుచేసిన పనసపిండి, అరటిపిండి వంటి పండ్ల, పొడులు దొరుకుతున్నాయి. వీటిని గోధుమపిండివంటి వాటితో కలిపి వాడటం వల్ల అదనపు పోషకాలూ అందుతాయి. రుచీ పెరుగుతుంది.




**పనసపిండి: ..** దీనిని చపాతీ పిండిలోకి, కూరల్లోకి, సూపుల్లోకి వేసుకోవచ్చు. పీచుతో పాటు ప్రొటీన్‌ని సమృద్ధిగా అందిస్తుంది రుచి కూడా పెరుగుతుంది.

**నేరేడు పిండి :** సీజన్‌లో తప్ప మళ్లీ కనిపించని ఈ పండు పిండి రూపంలో రావడం మన అదృష్టమే. ఆంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పిండి స్మూథీల్లో వాడుకోవచ్చు. దీనికుండే చక్కని రంగు కావాలనుకుంటే స్వీట్లలో కూడా వాడుకోవచ్చు.



**ఖర్జూరం :** వంటల్లో పంచదార వాడకుండా ప్రత్యామ్నాయంగా ఈ పిండిని వాడుకోవచ్చు. స్వీట్ల తయారీలో, బేకింగ్‌లో వడతారు.



**అనాసపిండి :** కేకులు, పుడ్డింగులు, మిఠాయిల తయారీలో ఈ పిండిని వాడుకోవచ్చు. అద్భుతమైన రుచి.. మనసు దోచే పరిమళం రెండూ వంటకాలకి తోడవుతాయి.

**దానిమ్మ:** కూరలకి పుల్లటి రుచి కావాలనుకున్నప్పుడు, చాట్‌మసాలాకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. బేకింగ్, సూపులకు మంచి రుచి ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుంది. **ఆరెంజ్, స్టాబెర్రీ** **మామిడి** పొడులను కూడా బేకింగ్‌లో రుచి కోసం వాడుతుంటారు.





# కారులో చిన్నారులకు హాయిగా..



కారులో దూర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కొంతసేపు సరదాగా గడిపినా.. ఆ తర్వాత అలసిపోయి పిల్లలు నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటారు. కనుకు వేసేలోపే మెడనొప్పి అంటూ పెద్దవాళ్ల బడి వెతుక్కుంటారు. ఇలా ఎంతో దూరం ప్రయాణించలేరు. సరదాగా సాగాల్సిన టూర్ అనారోగ్యాలతో పూర్తవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ దిండ్లు ఉండాల్సిందే. సీట్‌బెల్ట్‌లా.. కారు సీటు బెల్ట్‌కు ఈ దిండును తొడిగే వీలుంటుంది. లేదా స్ట్రాప్‌తో అటాచ్ చేయుచ్చు. పిల్లలు కూర్చున్న వెంటనే దిండు తొడిగిన బెల్ట్ వేస్తే చాలు. కదలకుండా ఉంచడమే కాదు. మెత్తగానూ అనిపించే ఈ దిండు తల్లి వద్ద ఉన్న అనుభూతిని అందిస్తుంది. ఎటువంటి అసౌకర్యం లేకుండా చిన్నారులు హాయిగా నిద్రలోకి జారుకుంటారు. వీటిలో కొన్ని చిన్నారులకు భుజం నుంచి పొట్ట చుట్టూతా వచ్చేలా పొడవుగా ఉండే రకాలున్నాయి. రకరకాల జంతువుల బొమ్మల ఆకారాల్లోనూ, ఆకర్షణీయమైన రంగుల్లోనూ ఇవి లభ్యమవుతున్నాయి. అలాగే మరికొన్ని మెడ వరకు మాత్రమే వచ్చేలా అర్ధచంద్రాకారంలో తలకు మాత్రం సపోర్ట్ ఇస్తాయి.



తెర

# 'సత్యభామ' లాంటి మూవీ ఇప్పటి వరకు చేయలేదు




**రెండు** దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్, ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్‌ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో 'సత్యభామ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్‌తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్. సత్యభామ మూవీ నా పర్సనల్ లైఫ్‌తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తూంటా. నేను ఇప్పటి వరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశాను గానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్. సత్యభామ పవర్‌ఫుల్ నేమ్. శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్‌ప్లే ఇస్తూ ప్రెజెంటర్‌గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా. ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొందించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. గతంలో జిల్లా సినిమాలో పోలీస్ గెటప్‌లో కనిపించా. యూత్, బెట్టింగ్‌తో పాటు ఓ రిలీజియన్ గురించి సత్యభామలో కీ పాయింట్స్ ఉంటాయి. అయితే ఏ మతానికి పాజిటివ్‌గా నెగిటివ్‌గా ఏదీ చెప్పడం లేదు. జస్ట్ ఆ అంశం కథలో ఉంటుందిఅంతే. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్‌పాకాల తన బెస్ట్ ఎఫర్ట్స్ సత్యభామ కోసం పెట్టాడు. మాఇద్దరికీ రాక్ మ్యూజిక్ అంటే ఇష్టం. మేము ఆ పాటల గురించి, మ్యూజిక్ గురించి మాట్లాడుకునే వాళ్లం. నేను నా వ్యక్తిగతమైన లైఫ్‌ను కెరీర్‌ను బ్యాలెన్స్ చేసు కుంటున్నాను. ఇదికష్టమైన పనే, కానీ నటన అంటే ఫ్యాషన్ కాబట్టి కష్టమైనా ఇష్టంగా చేసుకుంటూ వస్తున్నా అన్నారు. పెళ్లయ్యాక ఒక హీరోయిన్ కెరీర్ ఎందుకు మారాలో అర్థం కాదు. అందరికీ పర్సనల్ లైఫ్ ఉంది. అలాగే హీరోయిన్స్‌కు కూడా. గతంలో పెళ్లయ్యాక హీరోయిన్స్‌కు అవకాశాలు తగ్గాయేమో కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. పెళ్లయ్యాక ఎంతో మంది హీరోయిన్స్ అంతకుముందు కంటే బిజీగా సినిమాలు చేస్తున్నారు. భారతీయుడు 2 సినిమా రిలీజ్‌కోసం ఎగ్జైటెడ్‌గా వెయిట్ చేస్తున్నాం. భారతీయుడు 3లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఈ సినిమా లో నేను చాలా కొత్త గా డిఫరెంట్ రోల్ లో కనిపిస్తా. వైవిధ్యమైన మూవీస్ చేస్తూ నటిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది. అన్నారు.

# 'మహారాజ' గ్రాండ్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ' రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్‌బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్, పళనిసామి ప్రతిష్మాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్‌రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్ హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఈ సినిమా జూన్14న థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమౌతున్న నేపథ్యంలో తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలయ్యాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీ తెలుగు రాష్ట్రాల రైట్స్‌ని దక్కించుకుంది. ఎన్‌విఆర్ సినిమా ఏపీ, తెలంగాణలలో 'మహారాజ'ని మ్యాసివ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. విజయ్ సేతుపతి తన 'లక్ష్మి'ని వెతికే ఒక ఆర్డినరీ బార్బన్‌గా చూపించిన ఈ మూవీ ట్రైలర్‌ను ఇటీవల మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చివర్లో, విజయ్‌ని ఎదుర్కొనేందుకు అనురాగ్ కశ్యప్ రివిల్ కావడం ఎక్స్ యిట్మెంట్ పెంచింది. ట్రైలర్‌కి గ్రాండ్ రిసెప్షన్ రావడంతో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. మహారాజాలో మమతా మోహన్ దాస్, భారతీరాజా, నటరాజన్ సుబ్రమణ్యం, సింగంపులి కల్కి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ బి అజనీస్‌లోకనాథ్, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. నటీనటులు: విజయ్‌సేతుపతి, అనురాగ్‌కశ్యప్, మమతామోహన్ దాస్, నట్టి (నటరాజ్), భారతీరాజా, అభిరామి, సింగంపులి. అరుల్దాస్, మునిష్కాంత్, వినోద్‌సాగర్, బాయ్స్ మణికందన్, కల్కి, సచన నమిదాస్. టెక్నికల్ సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: నితిలన్ స్వామినాథన్, నిర్మాతలు: సుధన్‌సుందరం, జగదీష్‌పళనిసామి, అసోసియేట్ ప్రొడ్యూసర్: కమల్ నయన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: దినేస్ పురుషోత్తమన్, తెలుగు రిలీజ్: ఎన్‌విఆర్ సినిమాస్, మ్యూజిక్: బి అజనీష్‌లోక్‌నాథ్, ఎడిటర్: ఫిలోమిన్‌రాజ్, ప్రొడక్షన్ డిజైనర్: వి.సెల్వకుమార్, స్టంట్ డైరెక్టర్: అన్లఅరసు, డైలాగ్స్: నితిలన్ సామినాథన్, రామ్ మురళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్, తెలుగు డబ్బింగ్: పోస్ట్‌ప్రో వసంత్, సౌండ్ డిజైన్: అరుణ్‌ఎస్ మణి(ఒలిసౌండ్ ల్యాబ్స్), సౌండ్ మిక్సింగ్: ఎమ్.ఆర్ రాజకృష్ణన్ (ఆర్.కె. స్టూడియోస్), కాస్ట్యూమ్ డిజైనర్: దినోష్ మనోహరన్, మేకప్ ఆర్టిస్ట్: ఎఆర్ అబ్దుల్ రజాక్, రజాక్, కాస్ట్యూమర్: ఎస్.పళని, కలరిస్ట్: సురేష్‌రవి, స్టిల్స్: ఆకాష్ బాలాజీ, సబ్‌టైటిల్స్: ప్రదీప్ కెవిజయన్, స్టోరీబోరింగ్: స్టోరీబోర్డ్ చంద్రన్, విఎఫ్‌ఎక్స్: పిక్సెల్ లైట్ స్టూడియో, డిఐ: మంగోపోస్ట్, పబ్లిసిటీ డిజైనర్:చంద్రు (తండోరా), పిఆర్వో (తమళం): సురేష్‌చంద్ర, రేఖడివన్, పీఆర్వో (తెలుగు): వంశీ-శేఖర్, మార్కెటింగ్ టీమ్ (తెలుగు): ఫస్ట్ షో, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కె.శక్తివేల్, సుసికామరాజ్ తదితరులు.



# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ' మూవీ

హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'రక్షణ. పాయల్ రాజ్‌పుత్ మెయిన్ లీడ్‌గా నటించిన ఈ చిత్రం జూన్ 7న విడుదల కాబోతోంది. ఇప్పటికే రక్షణ టీచర్, ట్రైలర్‌లు ఆడియెన్స్ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..



రక్షణ సినిమా మొత్తం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. బాధితుల కోసం పోరాడే పాత్ర, వారిని రక్షించే క్యారెక్టర్ కాబట్టే సినిమాకు రక్షణ అనే టైటిల్ పెట్టాం. దాని కంటే ముందు రక్షక్ అని తెలంగాణ పోలీసు వాహనాల పేర్లను కూడా అనుకున్నాం. చివరకు రక్షణ టైటిల్‌ను ఫిక్స్‌చేశాం. పూర్తిగా రియలిస్టిక్ అప్రోచ్‌లో సినిమా ఉంటుంది. కథ రాస్తున్నప్పుడు ఎవ్వరినీ దృష్టిలో పెట్టుకోలేదు. అలా క్యారెక్టర్ అనుకుని కథను రాసుకుంటూ వచ్చాను. పోలీస్ పాత్రకు తగ్గ ఫిజిక్ ఉండాలని అనుకున్నారు. ఆ టైంలో ఆర్‌ఎక్స్ 100 వచ్చింది. ఆమెకు ఈ పాత్ర బాగుంటుందని అనుకున్నాం. అప్రోచ్ అయ్యాం. అమెకు కథ బాగానచ్చింది. అలా సినిమా స్టార్టయింది. ఈ సినిమా షూటింగ్ మొత్తం 57 రోజులు జరిగింది. అందులో పాయల్‌గారిది 47రోజుల పాటు జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఆమె ప్రమోషన్స్‌కి రావాలి. ప్రమోషన్స్‌కి వచ్చాక బ్యాలెన్స్ అమౌంట్ ఆరు లక్షలు ఇస్తామని చెప్పారు. ఈ మూవీని ప్రమోట్ చేయాల్సింది కానీ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు.

# లవ్, మౌళి అందరికీ కొత్త అనుభూతి




-హీరో నవదీప్

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ 2.0గా కనిపించబోతున్న చిత్రం 'లవ్, మౌళి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా నైనా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ అడ్డాగా మారిన సిస్పెస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంత చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను హీరో నవదీప్ మీడియాతో పంచుకున్నాడు. ఆ విశేషాలివి.. నా కెరీర్ ప్రారంభమైనప్పుడు మంచి జెట్‌స్పీడ్‌కు వెళ్లింది. వరుసగా చేసుకుంటూ వెళ్లాను. ఆ తరువాత అన్ని తరహా పాత్రలు చేశాను. ఇప్పుడు జనాలు నా గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకున్నాను. ఈ సినిమా షూటింగ్ మొత్తం మేఘాలయాలోని చిరపుంజీలో చేయడం పెద్ద సాహసం అని చెప్పాలి. ఎన్నో వ్యయప్రయాసాలతో షూటింగ్ చేశాం.ఎప్పుడూ వర్షం పడే ఆ ప్లేస్‌లో సినిమా మీద ఫ్యాషన్‌తో చిత్రీకరణ చేశాం. సరదాగా హీరో రానాకు కథ చెప్పాను. కథ బాగుందని చెప్పి ఈ సినిమా రానా అఘోరాగా ఒక ముఖ్యపాత్రను చేశారు. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ కాదు. ఈ సినిమా అందరికి కొత్త అనుభూతినిస్తుంది. ఈ సినిమా ఏ విషయంలో కూడా రొటీన్‌గా వుండదు. ఈ సినిమా చూస్తున్న ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా కోసంనేను, దర్శకుడు సింక్ వుండి ప్రిపేర్ అయ్యాం. నేను ఏ సినిమా చేసినా ఆ పాత్రకు తగ్గట్టు ప్రిపేర్ అయ్యేవాడిని ఈ సినిమా విజయం నా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అవుతుందని అనుకుంటున్నాను.

ఈ సినిమాలో నేపథ్యం సంగీతం హైలెట్ అని చెప్పాలి. సన్నివేశానికి ఎలివెట్ చేసే విధంగా చాలా మంచి పాటలతోపాటు నేపథ్యం సంగీతం ఇచ్చాడు. సినిమాకు నేపథ్యసంగీతం ప్రాణం పోసింది. హీరోయిన్ పాత్ర కోసం చాలామందిని చూసి పంకూరిని సెలక్ట్ చేశాం. చిత్రం క్యారెక్టర్‌కు ఆ అమ్మాయి బాగా కుదిరంది.

నా రియల్ లైఫ్‌లో ఎన్నో ప్రేమ కథలున్నాయి. 23 ఏళ్లనుండి రకరకాల మనుషులను ప్రేమించాను. పర్సనల్‌గా కూడా ఈ సినిమా కథ నాకు ఎంతో కనెక్ట్ అయింది. న్యూసెన్స్ 2తో వెబ్‌సిరిస్‌తోపాటు తమిళంలో నిత్యమీనన్‌తో ఒక సినిమా చేస్తున్నాను. దోంతోపాటు మరికొన్ని వెబ్‌సిరిస్ రిలీజ్‌కు సిద్ధంగా వున్నాయి.

'లవ్, మౌళి విభిన్న మైన వైవిధ్య మైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈసినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్స్ కంటెంట్ సినిమాపై ఆసక్తి పెంచగా, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన సిస్పెస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్‌లేకుండా సెన్సార్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఎ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను దర్శ కుడు అవనీంద్ర మీడియాతో పంచుకున్నారు.

## లస్ట్‌కోసం కాదు.. లవ్‌కోసం చేసిన సినిమా

**వైజాగ్‌లో లవ్, మౌళి ప్రీమియర్స్‌కు ఎలాంటి స్పందన వచ్చింది?** ఇటీవల వైజాగ్‌లో 'లవ్, మౌళి' ప్రత్యేక షో వేయడం జరిగింది. ఈ సోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా వాళ్లకు షో వేస్తే.. అందరూ బాగుందనే అంటారు. బాగున్నదనే అంటారు బాలేదని ఎవరు చెప్పలేదు. కీరవాణి బ్రదర్ కాంచీగారు ఏమున్నా ఉన్నది ఉన్నట్లుగా చెబుతారు. అలాంటివారి ఓపెనియన్‌ని నేను బాగా నమ్ముతాను.

**విడుదలకు మూడురోజుల ముందే ప్రివ్యూ వేయడం రిస్క్ అనిపించిలేదా?** వైజాగ్‌లో ప్రివ్యూ వేయడానికి కూడా ముందు ఆలోచించాం. టాక్ బయటికి వెళ్లి పోతుందేమో అని అనుకుని కూడా టెస్ట్ చేద్దామని అనుకున్నాం. **ఈ కథలో నచ్చే ఎలిమెంట్స్ ఏమిటి?** ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. కొంతమంది లొకేషన్స్, కొంతమంది హీరోయిన్ క్యారెక్టరైజేషన్.. ఇలా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ముఖ్యంగా అమ్మాయిలు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయ్యారు. **ఇంతబోల్డ్ కథతోనే మీరు దర్శకుడికి పరిచయం కావడానికి కారణం ఏమిటి?**

ఈ కథ అనుకున్నప్పుడు నేను 'ఆర్ఆర్ఆర్' రైటింగ్‌లో ఉన్నాను. నేను ఆ సినిమాకు అసోసియేట్ రైటర్‌ని. **హీరో నవదీప్ కోసమే ఆ కథ తయా రు చేశారా?** కథ రాస్తున్నప్పుడు మనం ఎవరినో ఒకరిని ఊహించుకుంటూ రాయాలి. ఈ కథకి అలా ఊహించుకోవడం చాలా కష్టం. **మార్కెట్ ఈక్వేషన్స్ పట్టించుకోలేదా?** అయితే మార్కెట్ అవి ఇవీ ప్రాబ్లమ్స్ ఉంటాయని అంతా అన్నారు. కానీ ఫస్ట్ సినిమా, ఈ ఒక్క కథని నిజాయితీగా చేద్దాంఅని ఫిక్సయ్యా. రిజల్ట్‌తో సంబంధం లేదు. 10ఏళ్ల తర్వాత వెనకినతిరిగి చూసుకున్నా ఫస్ట్ సినిమా నిజాయితీ చేశానని






# 'హరోం హర' యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ ఎంటర్‌టైనర్

హీరో సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీసుబ్రహ్మణేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్స్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్‌క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోంహర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ విలేకరులసమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**ఇప్పటివరకు చాలా లవ్‌స్టోరీస్ చేశారు కదా. హరోం హరలాంటి యాక్షన్ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

ఇన్నిరోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి కైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్‌ఎక్స్ 100 లో కూడా రా రస్టిక్ కలర్ వుంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివైన్ వున్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. హరోంహరలో యాక్షన్‌తో పాటు కోర్ మోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చాలా సెక్యూలర్ జోనర్ ఇది. సౌండ్‌పంచ్ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**ఈ కథ మీ దగ్గరికి రావడానికి కారణం?**

డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక సేహరి టైం నుంచి పరిచయం. నా మీద కోర్ లెవెల్ ట్రస్ట్ పెట్టారు. మీ మధ్య మంచి వేవ్ లెంత్ కుదిరింది.

**ఈ సినిమాకి మీరు చేసిన రీసెర్స్. ఎక్స్పరిమెంట్ ఏమిటి?**

1989లో జరిగేకథ. ఇప్పుడున్న యూత్‌కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్ కార్పరేట్ చేస్తూ మూసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డిఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజ్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్‌ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్‌బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగావున్నారు. ఇందులో విజువల్ చాలా గ్రాండ్‌గా వుంటుంది. విజువల్‌కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేయడం జరిగింది. సౌండ్ డిజైన్ అద్భుతంగా వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి?**

కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టయిలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇందులో హెవీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ఎమోషన్స్ కూడా వున్నాయి. అది కూడా అగ్రెసివ్‌గా వుంటుంది. ఈ రెండిటి మధ్య ట్రానిషన్ చూపించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.

**ఇప్పటివరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కనులెందుకో లాంటి మరో మెలోడీ ఇందులో వుందా?**

నెక్స్ట్ రాబోతున్నసాంగ్స్ ఎమోషన్స్‌తో లింక్ అప్ అయ్యేసాంగ్స్. అందులో ఎమోషన్స్ ఎక్కువగా వుంటుంది. ఇందులో చాలా మంచి ఎమోషనల్ సాంగ్ వుంది. అందులో సబ్జెక్ట్ వుంటుంది. సినిమా రిలీజ్ తర్వాత ఆ పాట లాంచ్‌వుం టుంది. హరోంహర పాట కళ్యాణ్ చక్రవర్తి అద్భుతంగా రాశారు. అలాంటి నారిని విడిచే పాట రాబోతోంది.



**మ్యూజిక్ చేయడం ఎలా అనిపించింది?**

సుధీర్‌బాబు డైనమిక్‌యాక్టింగ్, ప్రజెన్స్, డైరెక్టర్ విజువల్‌గాఅద్భుతంగా హ్యాండిల్ చేసిన విధానం ఇన్ని ఫ్యాక్టర్స్ నాకు హెల్ప్ అవ్వడం వలనే నా నుంచి మ్యూజి కాలిటీ ఆర్గానిక్‌గా ట్రిగర్ అయ్యిందని నమ్ముతాను. ఈమూవీలో ప్రి క్యారెక్టరైజేష్‌కి ఒక స్పెషిఫిక్ థీమ్‌లాడెవలప్‌చేసుకున్నాం.

**హరోం హర నిర్మాతల సపోర్ట్ గురించి?**

ఈ మూవీ మొత్తంలో ప్రొడ్యూసర్స్ కోర్ ఫ్రీడమ్ ఇచ్చారు. డైరెక్టర్ ఎలా అయితే నామీద నమ్మకం పెట్టారో అలాంటి నమ్మ కం నిర్మాతల నుంచి వచ్చింది.

# 'ధూం ధాం' లిరికల్ సాంగ్ మస్త్ జోష్

చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెలకిషోర్, పృధ్వీరాజ్, గోపరాజురమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడ్ ఫ్రేమ్ వర్క్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్‌మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'ధూం ధాం' సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'మల్లెపూల టాక్సీ..' రిలీజ్ చేశారు.

మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించగా, గోపీసుందర్ క్యాచీ బీట్‌తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్‌వేసి ఆకట్టుకుంది. పెళ్లి నేపథ్యంగా ఈ పాటను కలర్‌ఫుల్‌గా పిక్సరైజ్ చేశారు. 'నూటొక్క జిల్లాల అందగాడే మా ఇంటి పిల్లకు నచ్చినాడే. ఎన్నెలో ముంచిన చందురుడు మా పిల్లకోసమే పుట్టినాడే .. బుగ్గచుక్క పెట్టుకున్న అందాల చందాల బంతిరెక్క ఎరికోరి సరైనోడినే ఎంచుకున్నాదే ఎంచక్కా .. పెండ్లిపిల్ల, పిల్లగాడి జోడి అదిరెనే .. ఈ ఇద్దరి జంట చూసినోళ్ల కళ్లు చెదిరెనే.. నువ్వుమల్లెపూల టాక్సీ తేరే మల్లేశా.. పిల్లదాన్ని అత్తింటికి తీసుకపోరా మల్లేశా..' అంటూ సాగుతుంది పాట. నటీనటులు - చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్, సాయికుమార్, వెన్నెలకిషోర్, పృథ్వీరాజ్, గోపరాజురమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయిశ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్ డైలాగ్స్- ప్రవీణ్‌వర్మ, కొరియోగ్రఫీ - విజయ్‌బిన్ని, భాను, లిరిక్స్ - సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి, ఫైట్స్ - రియల్‌సతీష్, పబ్లిసిటీ డిజైనర్స్ - అనిల్, భాను, ఆర్ట్‌డైరెక్టర్ - రఘు కులకర్ణి, ఎడిటింగ్ - అమర్‌రెడ్డి కుడుమల, మ్యూజిక్ - గోపీసుందర్, స్టోరీ స్క్రీన్‌ప్లే - గోపీమోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - శివకుమార్, పీఆర్ఓ - జీఎస్‌కే మీడియా, ప్రొడ్యూసర్ - ఎంఎస్ రామ్‌కుమార్, డైరెక్టర్ - సాయికిషోర్ మచ్చా తదితరులు.



07-6pg10exHMNWJQE.qxdo/p:07-6pg10exHMNWJQE.qxd 1/1/02 5:57 AM Page 1






## టి 20 వరల్డ్ కప్‌లో హిట్ మ్యాన్ రికార్డులు

### అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకైక ప్లేయర్‌గా రోహిత్

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. 600 సిక్సులు కొట్టిన మొనగాడిగా, టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం నుండి అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడిగా, కెప్టెన్‌గా జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకుడిగా పలు రికార్డులు కొల్లగొట్టాడు. ఐర్లాండ్‌పై రోహిత్ 140.54 స్ట్రైక్ రేట్‌తో 37 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అందులో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో 600 క్లబ్‌లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ 553 సిక్స్‌లు, షాహిద్ అఫ్రిది 553 సిక్స్‌లు, బ్రెండన్ మెకల్లమ్ 478 సిక్స్‌లు, మార్టిన్ గఫ్టిల్ 398 సిక్స్‌లతో తర్వాత స్థానాల్లో వరుసగా ఉన్నారు. ఇక 2007లో ప్రారంభమైన టీ 20 వరల్డ్ కప్ తొలి ఎడిషన్ మొదలు ఇప్పటి వరకూ జరిగిన, ప్రస్తుతం జరగుతున్న 9వ ఎడిషన్ వరకూ అన్నింటిలో ఆడిన ఏకైక ఆటగాడిగా రోహిత్ చరిత్రకెక్కాడు. ధోని సారథ్యంలో 2007లో ప్రపంచ కప్ నెగ్గిన భారత్ జట్టులో ఈ హిట్ మ్యాన్ సభ్యుడు. ఇక ఐర్లాండ్‌పై విజయంతో టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ మరో రికార్డు సాధించాడు. ధోనీని వెనక్కి నెట్టి టీ20ల్లో భారత్ జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకునిగా తన పేరు లిఖించుకున్నాడు. మొత్తం 55 మ్యాచ్‌ల్లో 43 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబార్ ఆజమ్ 81 మ్యాచ్‌లకు 46 మ్యాచ్‌లతో తొలి స్థానంలో, ఉగాండా కెప్టెన్ బ్రయన్ మాజాబా 57 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో రెండో స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మెర్గాన్ 71 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉండగా, రోహిత్ శర్మ నాల్గవ స్థానంలో నిలిచాడు.

# టి 20 ఫస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ హవా

### మొత్తం 9 ఎడిషన్లలో 7 సార్లూ విజేతే

### ఒక్కసారి మాత్రమే విశ్వ విజేతగా భారత్

### ఈ సారి ఛాంపియన్ పట్టుదలతో రోహిత్ టీమ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌కు 17 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకో లేకపోయింది. అయితే ప్రస్తుత టీ 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఇప్పటి వరకూ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీ 20 వరల్డ్ కప్ టోర్నీ 2007లో మొదటి ఎడిషన్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలో జరిగాయి. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఆడిన టీమిండియా తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌ను ఎదుర్కోనాల్సి ఉన్నా, వర్షం కారణంగా ఇది జరగ లేదు. ఇక టీ 20 ప్రపంచ కప్ 2వ ఎడిషన్ ఇంగ్లాండ్‌లో జరిగింది. ఇందులో భారత్ తన తొలి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడింది. ఈ మ్యాచ్‌లో భారత్ 25 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రస్తుత టీమిండియా జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రమే రెండో ఎడిషన్ పస్ట్ మ్యాచ్ లో ఆడాడు. దీన్ని ప్రారంభించిన రోహిత్ 23 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇక 2010లో జరిగిన 3వ ఎడిషన్‌కు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. అప్పుడు గ్రూప్ సిలో ఉన్న భారత్ ఆఫ్ఘనిస్థాన్‌తో ఫస్ట్ మ్యాచ్ ఆడింది. బ్యాటిగ్ చేసిన ఆఫ్గాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 115 పరుగులు చేసింది. 116 పరుగుల ఛేదన లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మరో 31 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. 2012లో శ్రీలంక వేదికగా జరిగిన 4వ వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆఫ్గనిస్థాన్‌తో తలపడింది. విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ పట్టిన ఆఫ్గాన్ 136 పరుగులు మాత్రమే చేయడంతో అప్పుడు కూడా భారత్ 23 పరుగుల తేడాతో గెలుపొందింది. 39 బంతుల్లో 50 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. 2014లో జరిగిన 5వ ఎడిషన్‌లో భారత్ మొదటి మ్యాచ్ పాకిస్థాన్‌తో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 130 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదనలో భారత్ 9 బంతులు మిగిలి ఉండగానే7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కోహ్లీ 32 బంతుల్లో 36 పరుగులు, ఓపెనర్ రోహిత్ శర్మ 21 బంతుల్లోన 24 పరుగులు చేశాడు. ఇక 2016లో 6వ ఎడిషన్‌లో నాగపూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 47 పరుగుల తేడాతో భారత్ ఘోరంగా ఓడింది. తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 126పరుగులు చేసిగా, భారత్ 79 పరుగులకు మించి స్కోర్ చేయలేక పోయింది. ఓపెనర్ రోహిత్ కేవలం5 పరుగులు, కోహ్లీ23 పరుగులతో ఔట్‌తో ఇద్దరూ విఫలమయ్యారు. 2021లో 7వ ఎడిషన్ తొలి మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ మళ్లీ తలపడ్డాయి. అయితే ఈ సారి పాకిస్థాన్ చేతిలో ఓటమిపా లైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ బాబర్ ఆజం. మహ్మద్ రిజ్వాన్‌ల 152 పరుగుల భాగస్వామ్యంతో పాక్ 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరిగిన 2022 వరల్డ్‌కప్ 8వ ఎడిషన్‌లో కూడా దాయాది పాకిస్థాన్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడింది. పాక్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యానికోహ్లీ 82 పరుగుల ఇన్నింగ్స్‌తో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుత 9వ ఎడిషన్‌లో న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఐర్లాండ్ నిర్దేశించిన స్వల్ప 97 పరుగుల లక్ష్యాన్ని భారత్ 2 వికెట్లు కోల్పోయి 12.2 ఓవర్లలో సునాయాసంగా ఛేదించింది. రోహిత్ 52 పరుగులు, రిషబ్ పంత్ 36 పరుగులు చేశారు.



## ఇండోనేసియా ఓపెన్‌లో పివి సింధు ఓటమి

**ఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్‌లో భారత్ స్టార్ షట్లర్ పీవీ సింధు నిరాశ పరిచింది. జకర్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌ఓనే సింధు 15–21; 21–15, 14–21తో చైనీస్ తైపీకి చెందిన సు వెన్ చి చేతిలో పరాజయం పాలైంది. సు వెన్ చేతిలో సింధు ఓటమి చెందడం ఇదే తొలిసారి. కాగా మరో మ్యాచ్‌లో ఆకర్షి కశ్యప్ 18–21, 6–21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఇంటనోన్ రచనోక్ చేతిలో పోటమి చెందింది. విమెన్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో–అశ్వని పొన్నప్ప 21–15. 21–15తో కెనడాకు చెందిన జాకీ డెంట్–క్రిస్టల్ లాయ్‌పై విజయం సాధించగా, రుతుపర్ణ–శ్వేతపర్ణ 12–21, 9–21తో కొరియాకు చెందిన కిమ్ సో యెంగ్–కాంగ్ హి చేతిలో ఓడారు.

## టి 20లో ఒమన్‌పై ఆసిస్ విక్టరీ

### 39 పరుగుల తేడాతో బోణీ



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్‌లో బోణీ కొట్టింది. గ్రూప్ బిలో పసికూన ఒమన్‌పై 39 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో (67 నాటౌట్, 3/19) విజృంభించి ఆసిస్‌ను గెలిపించాడు. స్టోయినిస్ దెబ్బకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుకుంటున్న ఒమన్ విలవిల్లాడిపోయింది. బార్బడోస్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. తొలుత 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, బ్యాటర్ మార్కస్ స్టోయినిస్ 36 బంతుల్లో 67 నాటౌట్‌గా 2 ఫోర్లు, 6 సిక్సర్లు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అతడితో పాటు, డేవిడ్ వార్నర్ 51 బంతుల్లో 56 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్ చేసి ఆదుకున్నారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో హెచ్ 12 పరుగులు, మిచెల్ మార్ష్ 14 పరుగులు, మ్యాక్స్‌వెల్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిరాశపరిచారు. ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్ భారీ స్కోర్ చేయ లేకపోయింది. మెహ్రాన్ ఖాన్ 2, బిలాల్ ఖాన్, కలీముల్లా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం ఒక మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్, ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 125 పరుగులకే పరిమితమైంది. మొదట బ్యాట్‌తో చెలరేగిన స్టోయినిస్ బంతోనూ (3-0-19-3) రాణించాడు. ఆడమ్ జంపా (4-0-24-2), ఇల్లిస్ (4-0-28-2), స్టార్క్ (3-0-20-2) కూడా సత్తా చాటారు. ఒమన్ ఇన్నింగ్స్‌లో 36 పరుగులు చేసిన అయాన్ ఖాన్ టాప్ స్కోరర్‌గా నిలువగా, మరో ముగ్గురు రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ విక్టరీతో గ్రూప్ బిలో ఆస్ట్రేలియా 2 పాయింట్లు, నెట్ రన్ రేట్‌తో టాప్‌లో ఉంది.

## పసికూన ఉగాండా తొలి విజయం

### 77 రన్స్‌కే కుప్పకూలిన పపువా న్యూ గినియా



**ఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన, దక్షిణాఫ్రికా దేశానికి చెందిన ఉగాండ ప్రపంచ కప్ టోర్నీ, 9వ ఎడిషన్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్–2024లో భాగంగా గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో పపువా న్యూ గినియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఉగాండ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఉగాండ 19.1 ఓవర్లలో పపువా న్యూ గినియాని 77 పరుగులకే కుప్పకూల్చింది. ఉగాండ బౌలర్లు మూకుమ్మడిగా దాడి చేసి పపువా న్యూ గినియా జట్టు ప్లేయర్ల బ్యాటింగ్ లైనప్‌ను మడత పెట్టారు. ఈ నేపథ్యంలో 43 ఏళ్ల స్పిన్నర్ ఫ్రాంక్‌న్సుబుగా పపువా న్యూ గినియా టీమ్ పాలిట సింహ స్వప్నమయ్యాడు. ఫ్రాంక్ 4 ఓవర్లలో కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఫ్రాంక్ స్పెల్‌లో 2 మెయిడిన్ ఓవర్లు ఉండటం విశేషం. ఫ్రాంక్‌తో పాటు, అల్పేశ్ (4-1-17-2), జుమా మియాగి (4-0-10-2), కోస్మాస్ క్యేవుటా (3.1-0-17-2), కెప్టెన్ మసాబా (4-0-17-1) కూడా అద్భుతంగా బౌలింగ్ చేశారు. పపువా న్యూ గినియా ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్ చేయగలిగారు. వీరిలో హిరి హిరి 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఉగాండ 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి దారుణ పరాజయాన్ని మూటగట్టుకునేలా కనిపించింది అయితే రియాజత్ అలీ షా 33 పరుగులు, జుమా మియాగి 13 పరుగులతో బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఉగాండను గెలిపించారు. వీరిద్దరూ ఓ మోస్తరుగా రాణించడంతో ఉగాండ 18.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రియాజత్, మియాగి మినహా ఉగాండ ఇన్నింగ్స్‌లో ఎవరూ రెండంకెల స్కోర్ చేయ లేదు. పపువా న్యూ గినియా బౌలర్లలో అలెయ్ నావ్ (4-0-16-2), నార్మన్ పనువా (4-0-19-2), చాడ్ సోపర్ (4-0-13-1), అస్సద్ వలా (2-0-10-1) పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి ఉగాండను ఇబ్బంది పెట్టారు. కాగా మ్యాచ్ అనంతరం ఉగాండ ఆటగాళ్ల సంబురాలు అంబరాన్ని అంటాయి. ఉగాండ ఆటగాళ్లు, అభిమానులు తమ తొలి విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానుల కేరింతలు, డ్యాన్స్‌లతో ప్రావిడెన్స్ స్టేడియం హోరెత్తిపోయింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుండడం ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారిన తెదెపా, జెడీయూ ఎన్డీయేకు భేషరతుగా మద్దతు తెలపడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు లాంఛనం కానుంది. ఈ నేపథ్యంలో పుంజుకున్న సూచీలు లాభాలతో కళకళలాడాయి. సెన్సెక్స్ ఉదయం 75,078.70 పాయింట్ల వద్ద ప్రారంభమై, రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,297.73 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 692.27 పాయింట్లు పెరిగి 75,074.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 201.05 పాయింట్లు పెరిగి 22,821.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్‌పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.70 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 2,379 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ షేర్లు రాణించాయి. బుధవారం 20శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కి చేరిన షేరు, గురువారం మరో 10శాతం మేర పెరిగి రూ.601.15 వద్ద ముగి సింది. అమరరాజాఎనర్జీ అండ్ మొబి లిటీ లిమిటెడ్ షేరు 5.39 శాతం 1,283 వద్ద ముగిసింది.

## ఆర్బీఐ రెపోరేట్లపైనే రేటింగ్ సంస్థల ఆసక్తి!



**ముంబై, జూన్ 6:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడి ప్రధానిమోడీ మూడోసారి పగ్గాలు చేపడుతున్న వేళ భారతీయ రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమీక్ష నిర్ణయాలు వెల్లడికానున్నాయి. ఆర్థికవృద్ధి మందగిస్తుందని, మోడీ పోటా పోటీ మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత జంకి పెట్టు బడుల్లో అప్రమత్తం అయ్యారు. ఫలితాలు వెలువడి ప్రధాని మోడీ హ్యాట్రిక్ సాధించగలిగారన్న వార్తల తో ఈక్విటీ,డెట్, కరెన్సీ మార్కెట్లు పుంజుకున్నాయి. విదేశీ స్టాక్ మార్కెట్లుసైతం భారత్ దోరణులను నిశితంగా గమనించాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వెల్లడవుతున్న ఆర్బీఐ ఎంపిసి సమీక్షలో రెపోరేట్లను స్థిరంగానే కొనసాగించవచ్చన్న అంచనాలున్నాయి. మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ ఆర్థికపునరేకీకరణ పరంగా పటి ష్టంగానే ఉన్నప్పటికీ రుణభారం తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉందని అంచనాలున్నాయి. మూడురోజుల సమావేశం శుక్ర వారంతో ముగుస్తోంది. అందువల్ల ఆర్బీఐ రెపోరేట్ల నిర్ణయం పైనే రేటింగ్ ఏజెన్సీలు ఆసక్తితో ఉన్నాయి. ఆర్బీఐ 2025 ఆర్థికసంవత్సరంలో మూడోత్రైమాసికంలో రెపోరేట్లు సవరిం చవచ్చని ఎస్‌బిఐ రీసెర్చి అనాలిసిస్ వింగ్ చెపుతోంది. అయితే ఇది స్వల్పమొత్తంగా మాత్రమే ఉంటుందని, నగదు లభ్యత ఆధారంగా ఈ రేట్ల సవరణ ఉండవచ్చని తెలిపింది. ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో ఆర్బీఐ అంచనా వేసినట్లు విని యోగ ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం మేనెల వరకూ ఐదుశాతంగా ఉంటుందని, ఆ తర్వాత మూడుశాతంగా జులైనాటికి తగ్గుతుందని అంచనా వేసింది. అక్టోబరునాటికి ఐదుశాతానికిస్థిరపడతుంని రేటింగ్ ఏజెన్సీ లు అంచనా వేస్తున్నాయి. 4.5 శాతం నుంచి 5.4శాతం మధ్యలోనే కొనసాగవచ్చని ఎస్బీఐ రీసెర్చి వెల్లడించింది. ఇక్రా సంస్థ మాత్రం రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని అంచనావేసింది. పూర్తికాలపు ఆర్థికవృద్ధిపరంగా చూస్తే ఎని మిది శాతంగా ఉందన్న ఇక్రా రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని చెపుతోంది. యూనియన్ మూచువల్‌ఫండ్ సంస్థ పాలసీ రేట్‌ను 6.5శాతంగా ఉంచుతుందని వెల్లడించింది. అలాగే అమెరికా ఫెడ్‌రిజర్వు కమిటీ నిర్ణయాలపై కూడా కొంత ఆధారపడు తుందని తెలుస్తోంది.ఎస్‌అండ్‌పి ఇండియా సావరిన్ రేటింగ్ చూస్తే సానుకూలంగానే ఉంది. సువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ అయితే తటస్థవైఖరితోనే ఆర్బీఐ ఉంటుందని విశ్లేషించింది. ఆర్థికలోటు జిడిపిలో 5.63శాతం గా ఉంది. రానురాను కేంద్ర బడ్జెట్‌లో చూపించినట్లు 5.8 శాతానికిచేరవచ్చని తెలుస్తోంది. ఆర్థికలోటు కరెన్సీలో చూస్తే 16.53 లక్షలకోట్లుగాఉంది. మార్చి నెలాఖరునాటికి ఆర్థిక వృద్ధి 7.8శాతంగా ఉంది. ప్రభుత్వ అంచనాలను చూస్తే 2024 ఆర్థికసంవత్సరంలో 8.2శాతంగా ఉంటుందని తెలు స్తోంది. ఇక ద్రవ్యోల్బణం 4.83శాతంగా ఉంది. గ్రామీణ, పట్టణాల్లో ద్రవ్యోల్బణం 5.43శాతం, 4.11 శాతంగా ఉన్నాయి. వీటిని పరిగణనలోనికి తీసుకునే ఆర్బీఐ ప్రస్తుతం రేట్లసవరణ జోలికి వెళ్లక పోవచ్చని అంచనా.

## ఆపిల్‌ను దాటేసిన ఎన్విడియా..

**వాషింగ్టన్, జూన్ 6:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎన్విడియా అవతరించింది. దాని మార్కెట్ విలువ బుధవారం ట్రేడింగ్‌లో 5శాతం పెరిగింది. దీంతో ఒక్కో షేరు ధర 1,224 డాలర్లకు చేరింది. దీంతో కంపెనీ విలువ 3 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకు ప్రపంచంలో రెండో అత్యంత విలువైన కంపెనీగా నిలిచిన ఆపిల్, ఇప్పుడు తృతీయ స్థానంలోకి చేరింది. ఎన్విడియా కంపెనీ జూన్ 7వ తేదీన షేర్లను విభజించేందుకు సిద్ధమైంది. దీంతో మార్కెట్లో కంపెనీ షేర్ల విలువ గణనీయంగా పెరిగింది. 2007లో ఐఫోన్ విక్రయాలు మొదలైన నాటి నుంచి అమెరికా మార్కెట్లలో ఆపిలన ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఎన్విడియా దాని స్థానాన్ని ఆక్రమించింది. 2024లో కంపెనీ షేరు విలువ 147 శాతం పెరిగింది. అత్యాధునిక ప్రాసెసర్లకు డిమాండ్ గణనీయంగా వృద్ధి చెందడమే దీనికి కారణం. మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్, ఆల్ఫాబెట్ వేగంగా ఏఐను విస్తరిస్తుండడమే దీనికి కారణం. మే 22 నుంచి దీని స్టాక్ విలువ దాదాపు 30శాతం పెరిగింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సరికి ఎన్విడియా విలువ 3.004 లక్షల కోట్ల డాలర్లుగా ఉండగా, ఆపిల్‌విలువ 3.000 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతి విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్ కొనసాగుతోంది. 1993లో ఎన్విడియాను ప్రారంభించారు. ఈ సంస్థ చిప్స్‌ను కంప్యూటర్లలో ఒక రకమైన గ్రాఫిక్స్‌ను ప్రాసెస్ చేసేందుకు వినియోగిస్తారు. వీటిని కంప్యూటర్ గేమ్స్ కోసం కూడా వినియోగిస్తారు. ఏఐ విప్లవానికి చాలా ముందుగానే ఈ కంపెనీ మెషిన్ లెర్నింగ్‌కు సహకరించేలా చిప్స్‌లో మార్పులు చేయడం మొదలు పెట్టింది. ఈ యేడాది ఏప్రిల్ త్రైమాసికంలో కంపెనీ 26 బిలియన్ డాలర్లు విక్రయాలు జరిపింది. గతేడాదితో పోలిస్తే ఇవి మూడు రెట్లు అయ్యాయి. గత మూడు నెలల్లోనే ఇవి 18శాతం పెరిగాయంటే వృద్ధి వేగాన్ని అర్థం చేసుకోవచ్చు.




## మెజెంటా లైఫ్‌కేర్ లిస్టింగ్ భేష్..

**ముంబై, జూన్ 6:** మెజెంటా లైఫ్‌కేర్ కంపెనీ ఐపిఒకి దేశీయ ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీంతో కంపెనీ ఐపిఒ ప్రారంభమైన తొలి రోజునే 100శాతానికిపైగా సబ్‌స్క్రైబ్ చేయ బడింది. గ్రే మార్కెట్లో కంపెనీకి ఎక్స్‌పోజర్ కూడా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ జూన్ 5న ప్రారంభించబడి జూన్ 7న ముగియనుంది. ఈ క్రమంలో ఐపిఒలో షేర్ల కోసం దర ఖాస్తు చేసిన ఇన్వెస్టర్లకు కేటాయింపు జూన్ 10న ఉంటుందని తెలుస్తోంది. అలాగే బిఎస్‌ఇ ఎస్‌ఎంఇలో కంపెనీ లిస్టింగ్ జూన్12, 2024న జరగనుంది. ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన పొందు తున్న ఐపిఒకి కంపెనీ ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.35గా నిర్ణయించింది. ఈ క్రమంలోనే లాట్ పరి మాణాన్ని 4వేల షేర్లుగా నిర్ణయించింది. దీని కారణంగా రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1,40,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుత ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.7కోట్లను సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 20 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఇక గ్రేమార్కెట్ ప్రీమియం విషయానికి వస్తే ఈ రోజు ఒక్కో షేరుకు రూ.28గా ఉంది. ఇదే ట్రెండ్ కొనసాగితే లిస్టింగ్ రోజున కంపెనీ పెట్టుబడి దారులకు 80శాతం రాబడిని ఇవ్వ గలదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.